# 77 చెరువులకు జలకళ..

లక్కసాగరం వద్ద పంప్ హౌస్ ప్రారంభోత్సవం

డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లోని 77 చెరువులకు హంద్రీనీవా నీటిని మళ్లించి కరువు సీమ దాహార్తి తీర్చడంతో పాటు కృష్ణా జలాలతో సస్యశ్యామలం చేసే సంకల్పంతో.. కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం

లక్కసాగరం వద్ద రూ. 224.31 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని రేపు ప్రారంభించి అనంతరం నంద్యాల జిల్లా, డోన్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్న

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



77 చెరువులకు జలకళ..

లక్కసాగరం వద్ద పంప్ హౌస్ ప్రారంభోత్సవం

గత ప్రభుత్వంలో ఐదేళ్లలో కేవలం జీవో ఇచ్చి, టెంకాయ కొట్టి వదిలేస్తే...

...మన ప్రభుత్వం ఏకంగా ప్రాజెక్ట్ పూర్తి చేసి నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రజలకు అంకితం చేస్తోంది..

గత ప్రభుత్వానికి, మన జగనన్న ప్రభుత్వానికి ఇదీ తేడా..!!



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

18-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 230, పేజీలు : 10+4 వెల : 6.50



రక్షిత మంచినీరు - సాగునీటి కల నిజం చేసి, చెరువులను పునరుద్ధరించి, జలకళను తీసుకు రావాలన్న లక్ష్యంతో..
వర్షం పడితేనే పంటలు పండే నేలలో కృష్ణా జలాలు పరుగులు పెట్టేలా..
కృష్ణమ్మ జల స్పర్శతో రాయలసీమ అన్నదాతల సాగు కష్టాలకు ఉపశమనం కలిగించేలా..

10, 394 ఎకరాలకు సాగునీరు, డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజక వర్గాల్లోని ప్రజలకు త్రాగునీరు అందిస్తూ..

# 77 చెరువులకు జలకళ..

## లక్కసాగరం వద్ద పంప్ హౌస్ ప్రారంభోత్సవం

డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లోని 77 చెరువులకు హంద్రీ-నీవా నీటిని మళ్లించి కరువు సీమ దాహార్తి తీర్చడంతో పాటు కృష్ణా జలాలతో సస్యశ్యామలం చేసే సంకల్పంతో.. కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం లక్క సాగరం వద్ద రూ. 224.31 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని రేపు (19 సెప్టెంబర్, 2023న) ప్రారంభించి అనంతరం నంద్యాల జిల్లా, డోన్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..




**గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం జీవో ఇచ్చి, టెంకాయ కొట్టి వదిలేస్తే...**

...మన ప్రభుత్వం ఏకంగా ప్రాజెక్ట్ పూర్తి చేసి నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రజలకు అంకితం చేస్తోంది..


**గత ప్రభుత్వానికి, మన జగనన్న ప్రభుత్వానికి ఇదీ తేడా..!!**

హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ నుండి మొదటి దశలో కర్నూలు జిల్లాలోని మెరక ప్రాంతాల్లో ఉన్న 77 చెరువులకు త్రాగు, సాగునీరు సరఫరా..




### లక్కసాగరం వద్ద ఎత్తిపోతల పథకంతో రైతులకు కలిగే ప్రయోజనాలు..

- డోన్ నియోజకవర్గంలో 36 చెరువుల క్రింద 4,260 ఎకరాలు..
- పత్తికొండ నియోజకవర్గంలో 36 చెరువుల క్రింద 5,784 ఎకరాలు..
- ఆలూరు నియోజకవర్గంలో 3 చెరువుల క్రింద 197 ఎకరాలు..
- పాణ్యం నియోజకవర్గంలోని 2 చెరువుల క్రింద 153 ఎకరాలు.. మొత్తం 77 చెరువుల క్రింద 10,394 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- పై 4 నియోజక వర్గాలలోని ప్రజలకు త్రాగు నీరు..
- భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు పుష్కలంగా పంటలు పండే అవకాశం..
- వర్షాధారం మీద ఆధారపడిన కర్నూలు జిల్లా పశ్చిమ కరవు ప్రాంతంలోని రైతులకు చెరువులు నింపే కార్యక్రమం ఓ వరం..



### గ్రావిటీ ద్వారా నీటి సరఫరా..

- హంద్రీ-నీవా ప్రధాన కాలువపై కృష్ణగిరి మండలం, లక్కసాగరం వద్ద పంప్ హౌస్ నిర్మాణం..
- 3X3,800 HP మోటార్ల ద్వారా 1.24 టి.ఎం.సి నీటిని 90 రోజులలో పంప్ చేసే 5.6 కి. మీ. ప్రెషర్ మెయిన్ ద్వారా కటారుకొండపై ఉన్న డెలివరి ఛాంబర్ కు నీటి మళ్లింపు..
- మూడు గ్రావిటీ పైప్ లైన్ల ద్వారా నీటి సరఫరా..
- గ్రావిటీ పైప్ లైన్-1 ద్వారా 22 చెరువుల క్రింద 4,217 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- గ్రావిటీ పైప్ లైన్-2 ద్వారా16 చెరువుల క్రింద 3,018 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- గ్రావిటీ పైప్‌లైన్-3 ద్వారా ప్యాపిలీ బ్రాంచ్ ద్వారా 23 చెరువుల క్రింద 2,065 ఎకరాల ఆయకట్టును, జొన్నగిరి బ్రాంచ్ ద్వారా 7 చెరువుల క్రింద 830 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- మొదట నిర్దేశించిన 68 చెరువులతో పాటు డోన్ నియోజకవర్గంలో 8, పత్తికొండ నియోజకవర్గంలో ఒకటి.. మొత్తం 9 చెరువులకు పైప్ లైన్ ద్వారా అదనంగా నీరు అందించే ఏర్పాటు..

శ్రీ. అంబటి రాంబాబు, జలవనరుల శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం లక్కసాగరం వద్ద 'పంప్ హౌస్' ను రేపు (19 సెప్టెంబర్ 2023న) ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారు, ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆదివారం న్యూఢిల్లీలో మెట్రో రైలు కొత్త మార్గాన్ని ప్రారంభించిన అనంతరం కొంతసేపు రైల్లో ప్రయాణించి ప్రయాణికులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

# సంఘీభావ యాత్రలు

>> లోని వింధమ్వేల్ ప్రెసిడెంట్ పార్కులో శనివారం జరిగిన నిరసన కార్యక్రమంలో చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. సుమారు 400 మంది అభిమానులు, కార్యకర్తలు కొన్ని గంటలసేపు ధర్నా చేశారు. సుమారు 400 కార్లతో టిడిపి, జనసేన జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కార్యకర్తలు బాబు అక్రమ అరెస్టుకు బాధ్యులైనవారందరినీ తీవ్రంగా హెచ్చరిస్తూ సైకోను ఇక సహించేది లేదన్నారు.. ధర్నాలోటిడిపి, జనసేన కార్యకర్తలు ఏకమై నినదించారు.. రాబోయే విజయానికి నాందిగా, ఈ రెండు పార్టీల కలయిక పునాది అన్పించిందని అన్నారు. ర్యాలీ అనంతరం జరిగిన టెలీకాన్ఫరెన్స్‌లో టిడిపి నాయకులు ఆలపాటిరాజా, జివి ఆంజనేయులు, నన్నపనేని రాజకుమారి, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ అసాంఘిక పరిస్థితులను ఎదుర్కొంటూ రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించటానికి దిశానిర్దశం చేశారు.. కార్యక్రమాన్ని తన సహచర బృందంతో ఘనంగా నిర్వహించిన లగడపాటి సుబ్బారావు కార్యకర్తలను అభినందించారు. అదేవిధంగాయుఎస్‌లోని కనెక్టికట్, ఫిలడెల్ఫియా ప్రాంతాల్లో పెద్దఎత్తున జరిగిన ప్రదర్శనల్లో టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

**మలేసియాలో..**

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ మలేసియాలో ప్రవాసాంధ్రులు శనివారం సాయంత్రం లేక్ గార్డెన్, కౌలాలంపూర్‌లో బాబుకు సంఘీభావం తెలిపారు.. తుంగా బాలసుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్ కనపర్తి, రావి రాందాస్, తన్నీరు శ్రీనివాసు, హరికృష్ణ నాదెండ్ల, ప్రదీప్, ఫణీంద్ర, నెమలిపురి శ్రీకాంత్, జొన్నలగడ్డ త్రినాధ్, పోతూరి శ్రీనివాసరావు, దుగ్గినేని రాజేష్, సుధాకర్ తేళ్ల, రావి కృష్ణ, అంబటి శ్రీనివాస్, సోమేపల్లి శ్రీనివాస్, మగయ్య, మాకినేని ఉమ, అశోక్, ఆలపాటి సాయికృష్ణ, కొసరాజు సుధీర్‌బాబు, దుద్దుకూరి రమణ, వెంకట్, పగిడి సుబ్బారావు, పరిటాల హర్ష, గడిపూడి మధు తదితరులు పాల్గొన్నారు. లండన్‌లో జరిగిన నిరసన ప్రదర్శనలో చంద్రబాబుకు మద్దతుగా 500 మంది తెలుగు ప్రజలు పాల్గొన్నారు. భారత సాంకేతిక విప్లవానికి మూలస్తంభాల్లో చంద్రబాబు ఒకరని అన్నారు.. ఈస్ట్ ఆఫ్రికాలోని టాంజానియాలో తెలుగు ప్రజలు శనివారం ప్రదర్శన చేపట్టారు. దేశ ఆర్థిక నగరంల దారుస్సలాంలో జింఖానా గ్రౌండ్స్ నుంచి ప్రారంభించి ఘన గ్రౌండ్స్ మీదుగా ఓషన్‌రోడ్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈయాత్రలో ఎపికి చెందిన ప్రవాసాంధ్రులతో పాటు తెలంగాణ, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రవాసులు సైతం యాత్రలో పాల్గొన్నారు. అమెరికాలోని బేఏరియాలో తెలుగు ప్రజలు పెద్దఎత్తున ప్రదర్శన చేపట్టారు. చంద్రబాబును జైలు నుంచి వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. సైకో పోవాలి..సైకిల్ రావాలంటూ నినాదాలతో బే ఏరియా వీధుల్లో హోరెత్తించారు..వియ్ వాంట్ జస్టిస్, వియ్ ఆర్ విత్ సిబిఎన్ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ చేశారు. చంద్రబాబును విడుదల చేసేదాకా ఉద్యమిస్తామని అన్నారు. ఎన్నారై టిడిపి, జనసేన స్థానిక నాయకులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 'నవరత్నాల'తో సమన్యాయం

>> త్యక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ.ఐదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు. రేషన్ బియ్యంతో సహ నిత్యావసర వస్తువులు డోర్‌డెలవరీ చేస్తున్నామన్నారు. ఈ పథకం అమలుకు తాత్కాలిక ప్రతిబంధకం వచ్చినా, ఈ నెలలోనే అమలు చేస్తామన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు. ప్రతి చివరి లబ్ధిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిటింగ్ ఏర్పాటు చేసామన్నారు. ఏ సంక్షేమ పథకంపైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. ప్రతి నెల ఒకటవ తారీఖున అన్నిరకాల పెన్షన్ కానుకలు ఇంటివద్దనే అందిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ఈ విద్యాసంవత్సరం నుండే ప్రవేశపెడతామన్నారు. బడుగు, బలహీన వర్గాల, సామాన్య కుటుంబాల విద్యార్థుల్లో నూతన విద్యాపరిజ్ఞాన వృద్ధికి, పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలల్లో బోధన జరుగుతుందన్నారు. ఇంగ్లీషుమాధ్యమం ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందే విధంగా బోధన సాగుతుందన్నారు. కచ్చితంగా తెలుగు పాఠ్యాంశం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఒక పాఠ్యాంగా ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ఏర్పాటు ఉంటుందన్నారు. మండలానికి ఒక తెలుగుమీడియం పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఎవ్వరైనా అక్కడ చదువుకునే వీలు ఉంటుందన్నారు. వారికి పాఠశాలకు వెళ్లేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో కచ్చితంగా తెలుగు పాఠ్యాంశం ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పాఠశాలల్లో ఉన్నపరిస్థితులను "మనబడి, నాడు, నేడు"తో పూర్తిగా మార్చేస్తున్నామన్నారు. అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు. విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీయింబర్సుమెంటుగా జమచేసామన్నారు. వాహనమిత్ర, రైతుభరోసా, పింఛనుకానుక, సున్నావడ్డీ, లానేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, వసతి దీవెన, విద్యాదీవెన, చేదోడు, చేయూత, కాపు నేస్తం, గోరుముద్ద, 32లక్షల ఇళ్ల పట్టాలు, కంటివెలుగు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోను "నాడు, నేడు", వైఎస్సార్ చేదోడు, జగనన్నతోడు, వైఎస్సార్ ఆసరా, బడుగు వికాసం. జగనన్న కాలనీల నిర్మాణం ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికంనుంచి, సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు. బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు.

# అభయ 'హస్తం'

>> ప్రకటించారు. తెలంగాణ సోదరసోదరీ మణులకు నమస్కారాలు అంటూ సోనియాగాంధీ ప్రసంగాన్ని మొదలు పెట్టారు. కాంగ్రెస్‌కు అండగా తెలంగాణ ప్రజలు ఉండాలని ఆమె కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణను దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలుపుతామని ఆమె తెలిపారు. రైతుభరోసా పథకం కింద రైతులకు, కౌలు రైతుకు 15వేల రూపాయలు పెట్టుబడి సహాయం అందిస్తామని వివరించారు. భూమిలేని నిరుపేదలైన వ్యవసాయకూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందిస్తామని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే తెలిపారు. వరిపంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దేశానికి అన్నంపెట్టే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, వారి సంక్షేమం కోసం రైతుభరోసాను ప్రకటిస్తున్నామని అన్నారు. సోనియాగాంధీ ఓట్ల కోసం తెలంగాణ ఇవ్వలేదని తెలంగాణ ప్రజల చిరకాలపు స్వప్నం నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని మల్లికార్జున ఖర్గే అన్నారు. రాహూల్ గాంధీ మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు చివరి రోజులు వచ్చాయని మాప్రభుత్వం రాగానే గృహజ్యోతి పథకం ఇందిరమ్మ ఇళ్ళు యువవికాసం చేయుత పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు. గృహజ్యోతి పథకం కింద గృహఅవసరాలకు 200 యూనిట్ల ఉచితవిద్యుత్ సరఫరా చేస్తామని తెలంగాణ కోసం పోరాడిన వారికి 200 గజాల ఇంటిస్థలం ఇస్తామని రాహూల్‌గాంధీ ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లపథకం కింద గృహనిర్మాణంకు ఐదు లక్షల రూపాయలు సాయం అందిస్తామని రాహూల్ తెలిపారు. యువవికాసం కింద కళాశాల విద్య పూర్తి చేసినవారికి ఐదులక్షల రూపాయలు చెల్లిస్తామని తెలిపారు. కోచింగ్‌ఫీజులు కూడా చెల్లిస్తాం అదేవిధంగా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని రాహూల్ హామి ఇచ్చారు. వితంతువులకు మహిళలకు చేనేత కార్మికులకు వికలాంగులకు వృద్ధులకు ఆసరా పథకం కింద నెలకు నాలుగువేల రూపాయల ఫించను అందజేస్తామని తెలిపారు. దళితబంధు గిరిజన బంధుకింద 12లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వనున్నామమని తెలిపారు. ఆరోగ్యభీమా కింద రూ.10లక్షలు అందజేస్తామని తెలిపారు. తెలంగాణ ఫలాలు కేవలం కెసిఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తున్నదని ఆవేదన చెందారు. తెలంగాణను రైతులు, మహిళలు, విద్యార్థుల కోసం సోనియా గాంధీ ఇచ్చారని తొమ్మిదేళపాలనలో పేదలకు ఏ మేలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని రాహూల్ నిందించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి ఆరు హామిలను ఇస్తోంది అదికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తాం వందరోజుల్లో బిఆర్ఎస్ సర్కార్ గద్దెదిగడం ఖాయం అని రాహూల్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ విజయభేరి సభకు ఆటంకం కల్పించేందుకు బిజెపి బిఆర్ఎస్ ఎంఐఎం ప్రయత్నించాయి.

# తిరుమలకు సిఎం జగన్

>> వతి అతిధి గృహం చేరుకొంటారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. పద్మావతి విశ్రాంతి భవనం నుంచి రాత్రి 7.05 గంటలకు బయలుదేరి పెద్దజీయ్యంగారు మఠంకు చేరుకుని బేడి ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి శ్రీవారి ఆలయం చేరుకుని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. రంగనాయకుల మండపంలో 2024కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారు. ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్న తరువాత రాత్రి 9గంటలకు తొలివాహనంగా పెద్దశేషవాహన సేవలో పాల్గొని అతిధిగృహం చేరుకుంటారు. నేటి రాత్రికి తిరుమలలోనే బసచేస్తున్న సిఎం జగన్ మంగళవారం ఉదయం తిరుమల పద్మావతి అతిధిగృహం వద్దనుంచి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకుని ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళతారు. ముఖ్యమంత్రి తిరుమల, తిరుపతి రాకసందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి గట్టి భద్రతా ఏర్పాట్లు, చేపట్టింది. తిరుమలలో స్వయంగా రాష్ట్ర డిజిపి కె.రాజేంద్రనాధరెడ్డి, పోలీసు హెడ్‌క్వార్టర్స్ డిఐజిలు ఎస్‌వి రాజశేఖరబాబు, డిఐజి రవిప్రకాష్, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుమల సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. తిరుమల పద్మావతి అతిధిగృహం వద్ద ప్రముఖులకు తప్ప మిగిలిన వారికి ఎవరికీ అనుమతివుండదు. భద్రతా పరంగా గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

# ఏం సంబంధం?

>> నానికి వివరిస్తామన్నారు. జనసేన పార్టీ ఎన్డీఏ కూటమిలో కొనసాగుతుందని పవన్ తెలిపిన మాటలను పురందేశ్వరి గుర్తు చేసారు. చంద్రబాబును ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడాన్ని తమ పార్టీ స్పష్టంగా ఖండించిందన్నారు. ఆధారాలు లేకుండా నేరాభియోగాలు చేయడం సరికాదన్నారు. ఆయన రిమాండ్ వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తుందన్నారు. ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వంపై పోరాడుతుందన్నారు.



బ్రహ్మోత్సవాల సందర్భంగా కలియుగవైకుంఠం తిరుమలలో శంఖుచక్రనామాలతో కాంతులీనుతున్న విద్యుద్దీపాలంకరణలు

# 'ప్రత్యేక పార్లమెంటు'

>> కావడంతో ఆరోజునుంచే కొత్తపార్లమెంటు భవనంలోకి మారేందుకు ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది అందువల్లనే ఈ ఐదురోజుల సమావేశాలను కొత్తపార్లమెంటుభవనంలో నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా పార్లమెంటు సిబ్బంది, అధికారులు వివిధ వివిధ కేడర్‌లలో ఉన్నవారికి డ్రెస్‌కోడ్‌ను కూడా తీసుకువచ్చారు. కేడర్‌ల వారీగా ఉన్న యూనిఫామ్‌ను ఇప్పటికే అందచేసారు. గడచిన 75 ఏళ్లలో ఎన్నో చట్టాలు, చర్చలు, కీలక నిర్ణయాలకు వేదికగా నిలిచిన పార్లమెంటరీ చరిత్రనను నెమరువేసుకునేంటుకు ఈ అమృత్‌కాల్ సమావేశాలు వేదిక అవుతున్నాయి. లోక్‌సభ సభాపతితోపాటు ఉప బాపతి ఉండటం సాంప్రదాయం. కానీ చరిత్రలో తొలిసారి ఈసభలో ఆపదవి ఇప్పటివరకూ ఖాళీగానే ఉంది. డిప్యూటి స్పీకర్‌గా ఎవ్వరినీ ఎన్నుకోలేదు. ఏటా వందరోజులకు తక్కువ కాకుండా సమావేశం అయ్యే పరాక్మలెంటు 1956లో అత్యధికంగా 151 రోజులుపనిచేసింది. అదే ఇప్పటికీ రికార్డు. 2020లో అత్యల్పంగా 33 రోజులేపనిచేసాయి. ప్రస్తుతం ఏటా సగటున 58 రోజులే సమావేశం అవుతోంది. తొలిలోక్‌సభ గడువు పూర్తయ్యేలోపు 677 సార్లుభేటీకాగా 16వ లోక్‌సభ అత్యల్పంగా 331రోజులే భేటీ అయింది. వచ్చే మేతో పూర్తవుతున్న 17వ లోక్‌సభ 331 మార్కును కూడా దాటేలాలేదు. ప్రస్తుతం కొనసాగే అమృత్‌కాల్ సమావేశాల్లో ముఖ్యంగా పార్లమెంటరీప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టిపైనే చర్చిస్తారని తెలుస్తోంది.

# ప్రధాని మోడీ లక్ష్యం

>> కంగా ఎదుగుతుందన్నారు. భారతదేశాన్ని విశ్వగురు అవ్వకుండా ఎవరు ఆపలేరన్నారు. విశ్వకర్మ సమాజం చేసే వస్తువుల డిమాండ్ తగ్గిపోయి బలహీనం కావడంతో వారికి చేయూత నివ్వాలని మోడీ ఆలోచించారన్నారు. ఈ కార్యక్రమ ద్వారా వృత్తినిపుణలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రజలకు మంచి చేయాలన్నదే ప్రధాని ఆలోచన అన్నారు. ఆ క్రమంలోనే ప్రతి అడుగు వేస్తారన్నారు. వృతి నైపుణ్యతను పెంచడం ద్వారా దేశీయ పొరశక్తిని వృద్ధి చేయాలన్నది ఆలోచనా విధానం అన్నారు. 2047 విజన్ లక్ష్యం కూడా జాతీయ జనభా ప్రపంచం ఆశ్చర్యపోయే రీతిలో ఆర్థిక, సామాజిక, వృత్తి నిపుణతరంగంలో అభ్యున్నతిని సాధించేందుకు ప్రధాని ఒక స్థిరచిత్తంతో ముందడుగులు వేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. తాను ముందే చెప్పినట్లు భారతదేశం ప్రపంచానికే తలమానికంగా కానున్నదన్నారు. అన్ని దిశలో దేశం సమాభివృద్ధిని సాధించి, శక్తివంతంగా ఎదుగుతుందన్నారు. దేశంలోని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, విజయవాడ రైల్వే డివిజన్ మేనేజర నరేంద్ర పాటిల్, ఎపి ప్రభుత్వకార్యదర్శి ఎన్, యువరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**19-9-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
చవితి మ.1.14; స్వాతి మ.1.48
వర్జ్యం: రా.7.40-9.21
దుర్ముహూర్తం: ఉ.8.22-9.11
మరల రా.10.50-11.37
శుభ సమయం: ఉ.7.30-8.15
రాహుకాలం: మ.3.00-4.30 వరకు

## వారం - వర్జ్యం

**18-9-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
తదియ మ.12.39; చిత్త మ.12.07
వర్జ్యం: సా.6.07-7.49
దుర్ముహూర్తం: మ.12.26-1.14
మరల మ.2.51-3.40
శుభ సమయం: ఉ.6.30-7.10
రాహుకాలం: ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** మాటల నైపుణ్యంతో పలువురి ప్రశంసలు అందుకుంటారు. చెల్లింపులకు వత్తిడి అధికమవుతుంది.

**వృషభం:** చిన్నపాటి అవరోధాలను అవలీలగా అధిరోహిస్తారు. తనఖాలో వున్న వస్తువులను విడిపిస్తారు.

**మిథునం:** ప్రయోజనాలను పరిరక్షించుకోవడం కష్టసాధ్యమవుతుంది. కొనుగోలు, అమ్మకాలు లాభిస్తాయి.

**కర్కాటకం:** సహోద్యోగులతో సఖ్యత పెంచుకుంటారు. విహార యాత్రలు చేయాలని భావిస్తారు.

**సింహం:** సాధారణమైన విషయాల గురించి కూడా దీర్ఘంగా ఆలోచిస్తారు. రహస్య రుణాలు చేస్తారు.

**కన్య:** ఆరోగ్యం నలతగా ఉంటుంది. నిష్ణాతుల సలహాలు తీసుకోండి. బంధువులకు సహాయం చేస్తారు.

**తుల:** డాక్యుమెంట్స్‌లో అవసరమైన మార్పులు చేస్తారు. ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి.

**వృశ్చికం:** ఆంతరంగిక చర్చలు జరిగే చోట కొత్తవారికి ప్రవేశం కల్పించకండి. పార్ట్ టైం జాబ్ వర్కులు కలిసివస్తాయి.

**ధనుస్సు:** ఇతరుల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటారు. ముక్కుసూటితనంగా వ్యవహరిస్తారు.

**మకరం:** ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కుటుంబ అవసరాల పైన ఎక్కువగా దృష్టి సారిస్తారు.

**కుంభం:** వ్యక్తిగత సమస్యల గురించి శ్రేయోభిలాషులతో చర్చలు సాగిస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు.

**మీనం:** స్థిరాస్తులను పెంపొందించుకుంటారు. ప్రతి విషయాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వార్తాఫలం

**మేషం:** పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. సంతానానికి సంగీత, సాహిత్యాలలో ప్రవేశం కల్పించాలని నిశ్చయం.

**వృషభం:** భవిష్యత్తు గురించి ఆలోచనలు చేస్తారు. సమిష్టి నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. పాత రుణాలు వసూలవుతాయి.

**కర్కాటకం:** ధన వ్యయం అధికం. వ్యాపారులకు అనుకూలం. జీవితాన్ని కొత్త కోణంలో చూస్తారు.

**సింహం:** స్థిరాస్తులకు సంబంధించిన అంశాలు సానుకూలం. రాజకీయాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. కార్యక్రమాలు పూర్తి.

**కన్య:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. సాంకేతిక కారణాల వల్ల అపార్థాలు చోటు చేసుకుంటాయి.

**తుల:** సమాజంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కొనుగోలు-అమ్మకాల వల్ల లాభపడతారు.

**వృశ్చికం:** ఆర్థికంగా ఇబ్బందులేమీ ఉండవు. ఆహార, ఆరోగ్య నియమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

**ధనుస్సు:** పెరుగుతున్న నిత్యావసర ధరలు ఆలోచింపచేస్తాయి. సుదీర్ఘమైన ఫోన్ సంభాషణలు సాగిస్తారు.

**మకరం:** గతంలో దూరమైన ఒక వర్గంతో తిరిగి సఖ్యత ఏర్పడుతుంది. ఆర్థిక క్రమశిక్షణ ప్రాధాన్యతనిస్తారు.

**కుంభం:** దురభ్యాసాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. విదేశీ వ్యవహారాలు లాభిస్తాయి.

**మీనం:** మానసిక వత్తిడి నుండి బయటపడతారు. క్రీడా రంగంలోని వారికి అనుకూలం. ప్రణాళికలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:17/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 235271
2nd Prize Rs.7000/- 54142
3rd Prize Rs.3500/-
01437 16941 17014 19854 36090
52664 67702 71389 73076 85324
4th Prize Rs.200/-
0468 0908 3612 4065 4718 5554 6301
7778 8225 8774
5th Prize Rs.100/-
1468 1806 2786 3918 5791 6334 8279
8566 8691 9815
6th Prize Rs.50/-
0116 0878 2088 3672 4810 6998 8686
0143 0896 2155 3695 4964 7011 8826
0220 0983 2239 3782 5013 7184 8873
0225 1097 2408 3839 5094 7286 9011
0463 1108 2456 3909 5146 7414 9293
0557 1114 2565 4044 5300 7533 9592
0602 1125 2602 4125 5418 7686 9664
0634 1280 2695 4158 5666 7864 9799
0650 1331 2700 4311 5699 7910 9841
0687 1449 2847 4364 5902 7919 9986
0739 1477 2882 4396 5939 8127
0801 1635 3012 4439 6262 8196
0820 1724 3160 4625 6302 8302
0838 1893 3196 4630 6775 8313
0841 1929 3327 4659 6821 8407

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 528438
2nd Prize Rs.7000/- 17629
3rd Prize Rs.3500/-
01386 07834 33884 34750 36038
52902 56644 88343 90336 99168
4th Prize Rs.200/-
0962 1727 1883 2649 4637 5081 5672
5694 9611 9943
5th Prize Rs.100/-
3486 4025 4383 5045 6024 8567 8702
8792 8943 9256
6th Prize Rs.50/-
0131 1116 2352 3637 4994 6505 8516
0170 1121 2378 4231 5047 6726 8538
0219 1182 2406 4330 5151 7191 9026
0239 1302 2520 4354 5423 7280 9122
0287 1340 2539 4371 5503 7436 9187
0293 1498 2563 4444 5533 7506 9486
0435 1564 2652 4465 5652 7669 9562
0509 1591 2710 4511 5809 7757 9732
0511 1814 2944 4617 6042 7797 9736
0567 1817 2994 4666 6097 7855 9941
0598 1881 3253 4705 6209 7866
0603 1917 3268 4790 6273 8177
0701 1972 3282 4885 6306 8212
0874 2250 3326 4913 6352 8441
0920 2340 3606 4955 6395 8465

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:17/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 946619
2nd Prize Rs.7000/- 69958
3rd Prize Rs.3500/-
00199 04381 06411 19001 38473
57761 63601 78054 80297 98508
4th Prize Rs.200/-
1489 2134 2502 2846 3316 4504 6721
6839 8695 8710
5th Prize Rs.100/-
0883 1405 4090 4337 5041 6279 6556
8433 8563 8829
6th Prize Rs.50/-
0121 1842 3242 4570 6434 8230 9332
0124 1920 3340 4627 6537 8292 9446
0140 1994 3377 4788 6592 8351 9475
0148 2000 3391 4818 6604 8474 9639
0259 2159 3549 4824 6614 8479 9709
0306 2166 3554 4931 6651 8619 9787
0832 2312 3607 5444 6739 8712 9861
0979 2313 3779 5469 6815 8752 9868
1132 2476 3861 5704 6908 8790 9886
1179 2504 3957 5795 7127 8869 9918
1195 2556 3999 5863 7179 8986
1288 2654 4135 6117 7437 9073
1637 2702 4292 6188 7526 9113
1663 2985 4300 6263 7764 9121
1772 3170 4518 6346 8041 9253

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 792980
2nd Prize Rs.7000/- 28396
3rd Prize Rs.3500/-
02901 17741 20277 40443 47908
48596 54392 55155 63498 69772
4th Prize Rs.200/-
2366 2938 4198 4856 4875 4993 5896
7391 7432 8349
5th Prize Rs.100/-
1306 1321 3441 3940 4642 6495 7245
7843 7917 9049
6th Prize Rs.50/-
0209 2063 3521 4731 6468 7919 9144
0650 2076 3656 4771 6527 7925 9323
0967 2217 3673 4777 6631 7973 9324
1035 2225 3679 5080 6661 8128 9347
1345 2321 3834 5083 6945 8288 9455
1355 2391 3839 5312 7052 8436 9465
1372 2462 3840 5341 7315 8447 9752
1401 2508 3879 5422 7595 8658 9796
1448 2605 4075 5520 7633 8800 9840
1603 2684 4088 5587 7686 8894 9845
1619 2750 4121 5621 7762 8915
1628 2774 4224 5739 7809 8929
1766 3120 4274 5808 7829 8957
1981 3162 4497 6024 7833 8997
2045 3395 4507 6328 7871 9140

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:17/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 461407
2nd Prize Rs.7000/- 99632
3rd Prize Rs.3500/-
09007 27217 27238 38495 43453
56736 75348 78126 85024 96686
4th Prize Rs.200/-
1700 1736 3564 3570 4860 6130 6174
7733 9046 9678
5th Prize Rs.100/-
0062 0534 1246 1890 3412 4420 6965
8035 9085 9179
6th Prize Rs.50/-
0130 1880 3367 5048 5994 7455 8923
0152 2080 3373 5088 6107 7508 8932
0181 2198 3546 5118 6123 7540 9087
0191 2289 3588 5139 6164 7768 9119
0204 2336 3680 5161 6575 7816 9207
0408 2396 3811 5246 6607 7843 9269
0546 2548 3842 5251 6619 7884 9547
0825 2635 3933 5401 6628 7973 9594
0935 2803 4241 5424 6721 8309 9597
1058 2918 4351 5492 6790 8375 9857
1191 2943 4365 5524 6831 8567
1273 2993 4377 5793 6912 8783
1430 3054 4526 5825 7046 8811
1681 3283 4693 5891 7214 8817
1830 3332 4857 5955 7314 8916

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 153314
2nd Prize Rs.7000/- 79771
3rd Prize Rs.3500/-
02233 02462 04942 09780 40108
40571 52955 59058 65668 94710
4th Prize Rs.200/-
0081 0912 0981 1759 3611 4695 5225
6023 6664 7518
5th Prize Rs.100/-
1024 1292 1321 1919 2901 4554 6343
6986 7350 8089
6th Prize Rs.50/-
0307 1362 2794 4505 6164 7429 9346
0398 1381 2837 4623 6172 7450 9484
0403 1398 2964 4716 6190 7583 9485
0415 1657 3018 4896 6256 7586 9555
0464 1711 3078 4936 6403 7664 9623
0546 1834 3129 4976 6416 7689 9636
0679 2190 3152 5012 6635 7785 9677
0683 2250 3315 5061 6684 8007 9776
0762 2407 3358 5227 6806 8115 9810
0778 2417 3447 5248 6847 8638 9976
0780 2508 3563 5295 7000 8743
0842 2541 3789 5753 7109 8764
1075 2670 3803 5931 7171 8920
1200 2745 3980 6064 7229 9082
1342 2752 4171 6163 7239 9242

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:17/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 472441
2nd Prize Rs.7000/- 53342
3rd Prize Rs.3500/-
09260 34105 51875 52165 58861
64696 67894 72224 88536 98722
4th Prize Rs.200/-
0636 0688 0858 1043 1202 3404 3790
3992 5557 6061
5th Prize Rs.100/-
0925 1078 1862 2600 2627 2822 3649
4810 7723 8807
6th Prize Rs.50/-
0072 1726 3409 4935 6555 7430 8512
0403 1819 3475 4999 6564 7446 8586
0446 1932 3529 5070 6573 7473 8673
0462 1947 3568 5150 6751 7550 8922
0575 1986 3578 5538 6771 7572 8965
0584 2329 3689 5631 6909 7640 9048
0667 2581 3702 5672 6953 7684 9300
0728 2759 3912 5931 7056 7690 9303
0867 3051 4252 5974 7112 7838 9416
0935 3088 4347 6045 7155 7922 9898
1114 3089 4416 6101 7157 7927
1239 3162 4420 6121 7225 8211
1382 3201 4485 6231 7292 8316
1437 3316 4919 6348 7368 8365
1499 3373 4921 6387 7427 8402

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 386452
2nd Prize Rs.7000/- 11514
3rd Prize Rs.3500/-
03394 19762 47624 47676 49756
65190 79831 89828 93083 97234
4th Prize Rs.200/-
1769 1789 2078 2628 3120 4475 5088
6396 8962 8990
5th Prize Rs.100/-
1368 1673 2851 3769 5702 6563 7344
9140 9150 9681
6th Prize Rs.50/-
0007 1062 2391 4672 5754 7346 9143
0048 1322 2558 4780 5773 7714 9248
0109 1445 2619 4787 5823 7835 9350
0278 1489 2818 4946 5985 7851 9356
0373 1576 2885 4992 6131 7901 9409
0406 1618 2932 5056 6152 7965 9477
0476 1649 2984 5061 6205 8005 9528
0529 1705 3284 5076 6361 8162 9557
0591 1730 3561 5142 6483 8302 9822
0630 1980 3692 5334 6554 8339 9948
0707 2012 3763 5417 6568 8414
0766 2021 3818 5470 6995 8427
0771 2110 4022 5480 7118 8640
0774 2269 4362 5577 7281 8757
0964 2322 4548 5671 7335 8873

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:17/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 227111
2nd Prize Rs.7000/- 38912
3rd Prize Rs.3500/-
07821 27674 33815 37493 43519
58099 73622 77189 80198 99785
4th Prize Rs.200/-
0536 2739 3107 3277 5661 7098 7268
7712 8527 8614
5th Prize Rs.100/-
2709 3142 5136 5858 7240 8202 8211
8218 8232 8762
6th Prize Rs.50/-
0129 1712 3385 4421 5659 6919 8822
0572 1871 3463 4587 5710 6932 8825
0844 1993 3649 4603 5811 6998 8861
0894 2005 3726 4615 5857 7109 8933
0907 2043 3735 4702 6039 7172 9181
0979 2189 3751 4713 6101 7290 9244
1106 2309 3833 4769 6133 7345 9354
1160 2565 3953 4841 6488 7377 9654
1191 2592 4053 4896 6537 7478 9868
1223 2758 4072 5189 6652 8158 9876
1288 2759 4090 5254 6687 8179
1291 2790 4125 5322 6711 8369
1507 3093 4149 5512 6775 8416
1625 3208 4326 5516 6810 8573
1705 3254 4417 5636 6893 8751

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 837703
2nd Prize Rs.7000/- 57129
3rd Prize Rs.3500/-
13237 14402 23690 69301 70389
76042 78300 79006 83579 92668
4th Prize Rs.200/-
1152 3580 3657 5656 7278 7293 7968
8469 8529 9651
5th Prize Rs.100/-
0764 0951 2339 2750 3204 5050 6496
6737 6932 7767
6th Prize Rs.50/-
0037 1437 2440 4784 6185 7212 8874
0169 1444 2454 4937 6188 7440 8882
0193 1474 3262 4994 6377 7522 9197
0194 1501 3341 5028 6402 7610 9547
0470 1505 3432 5092 6468 7802 9720
0550 1616 3462 5393 6603 7836 9741
0555 1636 3532 5416 6656 7962 9749
0573 1873 3802 5733 6697 8003 9788
0649 1898 3846 5769 6821 8093 9811
0860 1913 4002 5780 6868 8124 9855
0997 1971 4120 5856 6884 8293
1074 1972 4240 5914 6896 8388
1187 2190 4542 5935 7056 8659
1277 2394 4608 5997 7079 8810
1380 2397 4610 6096 7193 8867

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:17/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 965925
2nd Prize Rs.7000/- 98481
3rd Prize Rs.3500/-
19535 21312 32280 32617 43227
54749 54997 65609 76431 87420
4th Prize Rs.200/-
4003 4952 6447 6618 7519 7710 8865
9037 9099 9465
5th Prize Rs.100/-
0674 2400 5202 5447 5662 5778 5983
7687 7734 7804
6th Prize Rs.50/-
0040 1270 2512 4055 5980 7212 8638
0069 1280 2569 4113 6035 7230 8640
0095 1297 2574 4174 6084 7345 8851
0134 1408 2675 4293 6144 7348 8892
0359 1541 2713 4407 6161 7450 8902
0414 1723 2729 4504 6243 7463 9125
0459 1755 3094 4969 6278 7498 9409
0564 1811 3387 5033 6328 7543 9429
0660 2037 3476 5420 6771 7575 9741
0759 2041 3540 5433 6827 7898 9974
0792 2089 3607 5505 6844 8105
0899 2099 3694 5536 6944 8253
1073 2296 3711 5865 6946 8279
1087 2334 3788 5939 6960 8585
1187 2339 4024 5947 6965 8618

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 564326
2nd Prize Rs.7000/- 64566
3rd Prize Rs.3500/-
18703 29633 31642 42312 42826
53472 75370 75670 86170 97228
4th Prize Rs.200/-
0840 1788 1989 2465 6635 7877 8734
8985 9193 9877
5th Prize Rs.100/-
1061 2008 2161 3675 5958 6016 6328
7551 7876 8684
6th Prize Rs.50/-
0040 1372 2747 4204 5832 7520 9156
0078 1376 2865 4227 5845 7544 9198
0092 1472 3095 4278 5917 7728 9285
0228 1543 3281 4348 6003 7758 9351
0359 1701 3284 4691 6399 7784 9446
0400 1758 3380 4775 6417 7821 9472
0487 1791 3445 4789 6700 7851 9615
0744 1947 3473 4839 6968 7863 9832
0771 1982 3492 5109 7018 8519 9883
0785 2006 3867 5201 7090 8595 9964
0800 2097 3883 5281 7098 8653
1123 2158 3935 5384 7244 8705
1126 2463 4010 5424 7247 8996
1266 2509 4075 5628 7319 9047
1277 2559 4090 5637 7360 9106

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
18-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 230, పేజీలు : 10+4 వెల : 6.50



శ్రీలంకపై భారత్ ఘన విజయం ఆటలో

## శుభాకాంక్షలు



వినాయక చవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

**- డా. గిరీష్ కుమార్ సంఘి**
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**

పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 20వ తేదీ బుధవారం.

# 'నవరత్నాల'తో సమన్యాయం

## ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని అనుసరించి వ్యవస్థలు నడవాలి

## ప్రభుత్వానికి ఆదాయం తేవడంలో జిల్లా కలెక్టర్లు కీలకం: సిఎం జగన్



**విజయవాడ.సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నవరత్నాల కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలులో అందరికి న్యాయం జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.జగన్నకు చెబుదాం,గడప గడపకు, జగనన్న సురక్ష కార్యక్రమాలతో అర్హత ఉండి పథకాలను అందని వారిని గుర్తించి, లబ్ధిచేకూర్చామన్నారు.ప్రత్యేక క్యాంపులద్వారా పలు దృవీకరణ పథకాలను జగనన్న సురక్షలో ఒక ప్రణాళిక ప్రకారం అందజేసామన్నారు. ఇంకా లబ్ధి లబించని వారుంటే వారు నిరంతర ప్రక్రియ ద్వారా పథకాలకు అర్జీపెట్టుకోవచ్చునన్నారు.నిర్దిష్ట వ్యవధిలో అవి పరిష్కారమవుతాయన్నారు.జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతంగా అమలు చేయాలన్నారు.సంక్షేమ పథకాలన్ని విజయవంతంగా లబ్దిదారులకు అందాలన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి నవరత్నాలు,సంక్షేమ పథకాలు అమలుపై సీఎం జగన్ పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని అధికారులను ఆదేశిస్తున్నారు.ఈ క్రమంలో ఆయన అధికారులకు పలు కీలకాదేశాలును జారీ చేస్తూ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులందరికి అందించాలన్నారు.

ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని అనుసరించి వ్యవస్థలు నడుచుకోవాలన్నారు. రాజ్యాంగం, చట్ట ప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సామాజిక ఆర్థిక భరోసాను రాజ్యాంగం కల్పించింది.ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్నలక్ష్యంతో తమపార్టీ అధికారంలోకి వచ్చిందన్న విషయం గుర్తుంచుకోవాలి.ప్రజలు నమ్మకంతో అప్పగించిన బాధ్యతను మనం అంకిత భావంతో నిర్వహిస్తున్నాం,అవినీతిలేని పారదర్శక విధానాలు అవలంభిస్తున్నామన్నారు.పేదరికంలేని వ్యవస్థ రావాలన్నారు.రైతు భరోసా, చేయూత, అమ్మఒడి, ఆసరా పథకాలు తీసుకొచ్చామన్నారు. పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసామన్నారు.ఇందులో ఛైర్మన్లు.డైరెక్టర్లు వరకు స్త్రీలకు 50శాతం అవకాశం కల్పించామన్నారు.

మ్యానిపెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం, నవరత్నాలు,సంక్షేమ పథకాలు అమలుకు సంబంధించి ప్రతి హామీని నేరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.అవినీతి రహిత పారదర్శక పాలనను అందించే దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణను చేపట్టిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఎక్కడ అవినీతి జరిగినట్లు సమాచారం అందినా ఆ దిశలో స్పందించి ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అవినీతికి తావులేకుండా పారదర్శకతతో అమలు చేస్తున్నామన్నారు,అవినీతి తలెత్తకుండా ప్రత్యేక కాల్ సెంటరును ఏర్పాటు చేసి. బాధితులు నేరుగా ఫిర్యాదు చేసేఅవకాశం కల్పించామన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు చేస్తున్నామన్నారు. వైద్య రంగంలోకి విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు, వైద్య రంగంలో విప్లవా ≫2



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ విజయభేరిలో సోనియాగాంధీ, రాహుల్, ఠాక్రే తదితరులు

# ఆరు గ్యారెంటీల అభయ 'హస్తం'

**● మహిళలకు మహాలక్ష్మీపథకం కింద రూ.2500లబ్ధి ● రూ. 500కే గ్యాస్ సిలిండర్ ● విజయభేరి బహిరంగసభలో 6 గ్యారెంటీలు ప్రకటించిన సోనియాగాంధీ ● దేశంలో మోడీని ప్రశ్నించేవారిపై కేసులు, కెసిఆర్ ఒవైసిపై ఎలాంటి కేసులు లేవు : రాహుల్**

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమంటూ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీలను 'అభయహస్తం' పేరుతో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించారు. ఆదివారం తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి బహిరంగసభలో సోనియాగాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడితేనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేశామని అభివృద్ధి పరచడం మా భాద్యత అని సోనియా గాంధీ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు 'మహాలక్ష్మీపథకం'తో ప్రతినెల 2500 రూపాయలు ఆర్థిక సహాయం అదిస్తామని ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయడానికి వీలు కలిపిస్తామని తెలిపారు. రూ.500కు గ్యాస్ సిలెండర్ ఇస్తామని ≫2



కొత్త పార్లమెంటువద్ద పతాకావిష్కరణ చేస్తున్న సిఆర్‌పిఎఫ్ సిబ్బంది

# నేటి నుంచి 'ప్రత్యేక పార్లమెంటు'

## ఐదు రోజులు జరుగనున్న సమావేశాలు

## మహిళాబిల్లు, వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** పార్లమెంట్ అమృత్‌కాల్ సమావేశాలుగా చెపుతున్న ఐదురోజుల ప్రత్యేక సమావేశాలు సోమవారంనుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇప్పటికే ఉభయసభల అధినేతలు అఖిలపక్ష సమావేశం నిర్వహించి అన్నిపార్టీల నేతలను ఈ సమావేశాలను విజయవంతంచేయాలనికోరారు. ఇదిలా ఉంటే ఈ సమావేశాలు కేవలం వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుకోసమేనని కొంత, మహిళా బిల్లు రిజర్వేషన్, ఉమ్మడిపౌరస్మృతి బిల్లుకు ఆమోదింపచేసుకునేందుకేనని మరికొంత ప్రచారం జరిగింది.అయితే వన్‌ఎలక్షన్‌కోసం నియమించిన ప్రత్యేక కమిటీ సమావేశం ఈనెల 23న జరుగుతుండటంతో వన్‌ఎలక్షన్ బిల్లు రాకపోవచ్చన్న భావన నెలకొంది. వీటితోపాటు ఇపుడు మణిపూర్ హింసతోపాటు రిజర్వేషన్ బిల్లులు, గతసమావేశాల్లో ఆమోదానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదింపచేసుకునేందుకే ఈ ప్రత్యేక సమావేశాలని తెలుస్తోంది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ 75 ఏళ్లప్రయాణానికి గుర్తుగానే ఈసమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే ఉభయసభల సెక్రటరీజనరల్స్ ఆధ్వర్యంలో బుక్‌లెట్లు అందరికీ పంపిణీచేసారు. పార్లమెంటు కొత్తభవనంలో జరిగే ఈ సమావేశాలకు ముందుగా ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ జాతీయ పతాకావిష్కరణచేస్తారు. అనంతరం సభలు ప్రారంభం అవుతాయి అంతకుముందే పార్లమెంటు ఉభయసభల సభ్యులందరూ రావాలని గ్రూప్‌ఫోటో సెషన్‌కు హాజరుకావాలని కూడా ఎంపిలకు ఆహ్వానాలు వెళ్లాయి. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటం ఈలోపే రిఫరెండమ్‌గా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నందున ప్రత్యేకసమావేశాల అజెండాపై ఇపుడు అన్నిపార్టీల్లోను ఉత్కంఠ నెలకొంది.

ముందు మొత్తం గోప్యంగా ఉంచినా విపక్షాలు ధను మాడటంతో పార్లమెంటరీ అమృత్‌కాల్ ప్రజాస్వామ్య వ్యవస్థను పునఃస్మరించుకోడానికే ఈ సమావేశం అన్నట్లు ఎన్డీయే ప్రకటించింది. బిజెపి, కాంగ్రెస్ ఇతర పార్టీలన్నీకూడా తమతమ ఎంపిలకు విప్ జారీచేసి ఐదురోజులపాటు క్రమం తప్పకుండా హాజరుకావాలని ఆదేశాలిచ్చాయి. వినాయక చతుర్థిరోజు అత్యంత పవిత్ర దినం ≫2

### పట్టువస్త్రాల సమర్పణకోసం

# నేడు తిరుమలకు సిఎం జగన్

## శ్రీనివాససేతు వారధి ప్రారంభం

**తిరుమల, సెప్టెంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రారంభమయ్యే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గరుడసేవరోజు మలయప్పకు అలంకరించే పట్టువస్త్రాలు సమర్పించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం (నేటి) సాయంత్రం తిరుమలకు చేరుకొంటున్నారు. ముఖ్యమంత్రి హోదాలో దేవదేవునికి ఐదవసారి జగన్‌మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని సందర్శించుకుని అమ్మవారిని దర్శించుకోనున్నారు. అలాగే నిర్మాణం పూర్తయిన శ్రీనివాససేతు వారధిని ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి తిరుమల,తిరుపతి పర్యటనలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంది.

2019వ సంవత్సరంనుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలకు భక్తిపూర్వకంగా వైఎస్ జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తున్నారు. తిరుపతి జిల్లాపర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం 4గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకోనున్న సిఎం జగన్ రోడ్డుమార్గంలో తిరుపతి నగరంలో పూర్తయిన ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. అక్కడ నుండి తాతయ్యగుంట గంగమ్మదర్శనానికి విచ్చేస్తారు. అనంతరం రోడ్డుమార్గంలో సాయంత్రం 5.30గంటలకు తిరుమల ఘాట్‌లో అత్యంత భద్రత నడుమ తిరుమల పద్మా ≫2



# చంద్రబాబు అరెస్టుతో బిజెపికి ఏం సంబంధం?

### పొత్తులపై నిర్ణయం అధిష్ఠానానిదే

### పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అరెస్ట్ వెనుక భారతీయ జనతా పార్టీ అధిష్టానం,కేంద్రం ఉన్నాయనడం నిజం కాదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేసారు.ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇవన్ని ఉహాజనిత ప్రచారాలన్నారు. టిడిపితో పొత్తు పెట్టుకుంటానని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తీసుకోమన్నారు.ఆయన ఈ విషయంలో తన వైఖరిని తెలిపారన్నారు. జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో టిడిపి,జనసేన పొత్తుపై తీర్మానం చేసిన అంశం తమ దృష్టికి వచ్చిందన్నారు.రాష్ట్రంలో పార్టీల పొత్తుల అంశం అనేది తమ అధిష్టానం తీసుకుంటుందన్నారు. తమ పార్టీకి కొన్ని విధాన నిర్ణయాలున్నాయన్నారు. వాటిని అనుసరించి సార్వత్రిక ఎన్నికల్లో ఎవ్వరితో పొత్తులుపెట్టుకోవాలి,ఎన్నికలను ఎదుర్కొవాలనే విషయంలో అదిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. టిడిపితో పొత్తుఅంశంపై పవన్ కల్యాణ్ ప్రతిపాదనను తాము అధిష్టా ≫2

### పేదరికం లేని భారత్

# ప్రధాని మోడీ లక్ష్యం

### - కేంద్ర మంత్రి భగవంత్ కుబా

పిఎం విశ్వకర్మ యోజనపథకం ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి భగవంత్ కుబా



ఆదివారం విజయవాడ రైల్వే ఆడిటోరియంలో పిఎం విశ్వకర్మ యోజనపథకం ప్రారంభం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి భగవంత్‌కుబా

**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని భారతదేశం ఏర్పాడాలన్నదే ప్రధాని మోడీ లక్ష్యమని కేంద్రమంత్రి భగవంత్ కుబా అన్నారు.అన్ని వర్గాలు సమాంతరంగా అభివృద్ధి చేందేందుకు ఆయన నిరంతరం తపిస్తున్నారన్నారు. దారిద్ర్యరేఖకు ఎగువకు దేశంలోని పేద ప్రజలను తీసుకుని వచ్చిన ఘనత ప్రధానిదేనన్నారు. విజయవాడ రైల్వే ఆడిటోరియంలో పిఎం విశ్వకర్మ యోజనపథకం ప్రారంభం కార్యక్రమంలో కేంద్రమంత్రి భగవంత్ కుబా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రధాని మోడీ తీసుకుని వచ్చినపథకాలతోనే భారత ప్రజలందరు లబ్ధిపొందుతున్నారన్నారు.గతంలో దేశంలో ప్రజల తలసరి ఆదాయం 1,5లక్షలకు పెంచేదిశలో ప్రధాని మోడీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గతంలో భారత ఆర్ధిక వ్యవస్థ ప్రపంచంలో 10వ స్థానంలో ఉందన్నారు.గత తొమ్మిది సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలనలో దేశ ఆర్ధిక వ్యవస్థను గమనిస్తే 5వ స్థానానికి వచ్చిందన్నారు. ప్రపంచంలో మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రతిష్టాత్మ ≫2



చంద్రబాబుకు న్యాయం జరగాలని కోరుతూ వాషింగ్టన్ డిసిలో ప్రదర్శన నిర్వహించిన ఎన్నారైలు

### చంద్రబాబుకు మద్దతుగా

# సంఘీభావ యాత్రలు

## వెంటనే విడుదల చేయాలని నినదించిన ఎన్నారై టిడిపి, జనసేన శ్రేణులు

**అమరావతి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ ఎన్నారై తెలుగుదేశం ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో నిరసన ప్రదర్శనలను శనివారంనిర్వహించారు.. సౌత్ ఆఫ్రికా మిడ్రాండ్‌ని హాఫ్‌వే హౌస్78 లారెన్స్ స్ట్రీట్‌లో జరిగిన కార్యక్రమలో ఎన్నారై తెలుగుదేశం సౌత్‌ఆఫ్రికా సభ్యులతోపాటు పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు. సైకో ప్రభుత్వం పోయి ప్రజా ప్రభుత్వం వచ్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆకాంక్ష వ్యక్తంచేశారు. అదేవిధంగా దుబాయ్‌లోని జెబెల్ ఆలీ హిందూ టెంపుల్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఎన్నారై తెలుగుదేశం దుబాయ్ సభ్యులు, సానుభూతిపరులు పాల్గొన్నారు. అంతేకాకుండా మెల్‌బోర్న్‌లో కూడ చంద్రబాబుకు మద్దతుగా కార్ల ర్యాలీ జరిపారు. మలేసియాలో తెదేపా అభిమానులు పెద్దఎత్తున నిరసన ర్యాలీలు నిర్వహించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఎన్నారై టిడిపి బెల్గామ్ ఆధ్వర్యంలో 'మేము సైతం బాబుగారికి తోడుగా' కార్యక్రమం నిర్వహించారు.. శనివారం సాయంత్రం అక్కడ జరిగిన కార్యరకమంలో జనసేన నాయకులు కూడ పాల్గొని సంఘీభావం తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు కలిసి చేద్దామని అన్నారు. టాంజానియాలో శనివారం తెలుగు ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి చంద్రబాబు అరెస్టును ఖండించారు. అమెరికాలోని ఫిలడల్ఫియాలో తెలుగు అసోసియేషన్ సభ్యులు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారంటూ ధ్వజమెత్తారు.. సాఫ్ట్‌వేర్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చి, ప్రపంచ దిగ్గజ ఐటికంపెనీలను ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చి హైదరాబాద్‌ను సాఫ్ట్‌వేర్ హబ్‌గా మార్చిన విజనరీ లీడర్ చంద్రబాబు అని అన్నారు.

**చంద్రబాబు అరెస్టును ఖండించిన ఎన్నారై బ్రిస్టేన్ టిడిపి**

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయటాన్ని తాము ఖండిస్తున్నామంటూ ఎన్నారై బ్రిస్బేన్ టిడిపి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.. ప్రజా సమస్యలన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజల్లోకి వెళ్తున్న చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేయించి సిఎం జగన్ ప్రజాస్వామ్యాన్నిఖూనీ చేశారన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న చంద్రబాబును అరెస్టు చేస్తారా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ నిరసన కార్యక్రమంలో రవిచలసాని, రాజీవ్ పుచ్చకాయల, విశ్వ దాసరి, మాధవ్, నాగార్జున, యడ్ల హారిక కోనేరు, కార్తీక జనగామ, మణికంఠ, రామకృష్ణ గూడూరు, హరి వైట్ల, మురళి చావా, నరేష్, అశోక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. మెల్బోర్న్ ≫2

## బ్రహ్మోత్సవాలకు 'అంకురార్పణ' 6లో

వార్త


రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

-రూసో

# వాణిజ్యబంధానికి 'వేర్పాటు' నిరసనలే అడ్డంకి!

ఉత్తర అమెరికా కూటమిలో ప్రధాన దేశంగా భాసిల్లుతున్న కెనడాకు భారత్‌తో సంబంధాలు సన్నగిల్లుతున్నాయి. ప్రత్యేకించి సిక్కుజనాభా పరంగా భారత్ తర్వాతఅత్యంత ఎక్కువ సంఖ్యలో ఉన్న ఈ జనాభాలో ఖలిస్తానీవాదం బలపడుతుండటమే ఇందుకు కారణమని తెలుస్తోంది. పశ్చిమ, దక్షిణ దిక్కుల్లో అమెరికాకు చేరువగా ఉన్న ఈ దేశం ఉత్తరఅమెరికా కూటమిలో భాగంగానే ఉంటున్నది. అభివృద్ధిచెందిన దేశంగా కొనసాగుతున్న కెనడా ఎన్నికల వ్యవస్థలో కూడా బలంగా కొనసాగుతోంది. ఆదేశంలో పెరుగుతున్న వేర్పాటువాద కార్యకలాపాలకు తోడు నిషేధిత ఖలిస్తానీవాదులు అక్కడ బలమైన ప్రచారానికి పునాదులు వేయడం, ఇటీవలికాలంలో నిర్వహిస్తున్న దాడులు భారత్‌కు సుతరాము నచ్చడంలేదు. అంతేకాకుండా వాణిజ్య, దౌత్యబంధాలకు సైతం బ్రేకులు వేసేదిశగా ఈ సంబంధాలు సడలిపోతున్నాయి. జి20 కూటమి సమావేశాలకు వచ్చిన జస్టిన్‌ట్రుడావుకు అందిన సాంప్రదాయబద్ధ ఆతిథ్యంకూడా చెప్పుకోదగిన స్థాయిలో లేదన్నది కెనడావాసుల వాదనగా తెరపైకి వచ్చింది. దీనికితోడు ట్రుడావు ప్రయాణించనున్న విమానం మరమ్మతుల పాలవడంతో రెండురోజులపాటు భారత్‌లోనే నిలిచిపోయారు. ఇక ఆ సంగతి పక్కనపెడితే ఈ ఏడాదిలోనే జరగాల్సిన ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంసైతం వాయిదాపడింది. కెనడా వాణిజ్యమిషన్ అనేది కెనడా వ్యవస్థీకృత విధానాల్లో ఇండోపసిఫిక్ వ్యూహంతో ముడిపడి ఉంది. టీమ్ కెనడా ట్రేడ్‌మిషన్‌కుభారత్ గమ్యస్థానం అని కూడా నిర్ణయించుకుంది. అందువల్లనే జి20 కూటమి సమావేశాల సందర్భంగానే ఈ స్వేచ్ఛావాణిజ్య ఒప్పందానికి దారులు వేసారు. అగ్రరాజ్యాల కూటమి సమావేశాల రోజుల్లోనే కెనడాలో ఖలిస్తానీవాదుల నినాదలు నిరసనలు, కెనడా రాయబార కార్యాలయంపై దాడులువంటివి ఎంతమాత్రం భారత్ సహించలేనిపరిస్థితిని తెచ్చిపెట్టాయి. జి20లో కెనడా ప్రధానితో భేటీ తర్వాత కెనడాలో ఉధృతం అవుతున్న ఖలిస్తానీ ఆందోళనలు ఇపుడు భారత్‌కు మింగుడుపడటంలేదు. ఈ ఖలిస్తానీవాదంపట్ల మెతక వైఖరివల్లనే భారత దౌత్యవేత్తలపై తీవ్రవాద ఒత్తిళ్లు, దౌర్జన్యాలుపెరుగుతున్నాయని, ఈ వ్యవస్థలు దౌత్యపరమైన సంబంధాలను దెబ్బతీస్తున్నట్లు భారత్ వాదిస్తోంది. ఇక వ్యవస్థీకృత నేరాలు, మాదకద్రవ్యాల సిండికేట్ల నిర్మూలన, మానవ అక్రమరవాణా వంటి వాటితో ఈ సమాజవ్యతిరేక శక్తులు అనుబంధం కెనడాకు సైతం సుతరాము నచ్చడంలేదు. ఇలాంటి బెదిరింపులు ఎదుర్కొనడంలో కెనడా కొన్ని సమస్యలనే ఎదుర్కొంటున్నదని నిస్సందేహంగా చెప్పాలి. కెనడా చట్టసభల్లో కూడా సిక్కులప్రాతినిధ్యం ఎక్కువగా ఉంది. అయితేకెనడా ప్రధాని జస్టిన్‌ట్రుడావు ఇదే అంశంపై స్పందిస్తూ భావ వ్యక్తీకరణస్వేచ్ఛ, మనస్సాక్షి స్వేచ్ఛ, శాంతియుత నిరసన తెలిపే స్వేచ్ఛను కెనడా ఎప్పుడూ గౌరవిస్తుందని బదులిచ్చారు. అదేసమయంలో హింసను నిరోధించడానికి మతవిద్వేషానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కెనడా ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని సమర్థించుకున్నారు. ఈ ఖలిస్తానీ నినాదాలకారణంగానే రెండుదేశాలమధ్య జరగాల్సిన వ్యూహాత్మక స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం వాయిదాపడుతూ వస్తోంది. ఇప్పటివరకూ అరడజను సార్లకుపైగా చర్చలు జరిగినా ఇప్పటికీ ఒక కొలిక్కిరాలేదు. వాణిజ్యంలో సత్వర ప్రగతిఒప్పందం 2022మార్చిలో జరగాల్సి ఉంది. రెండు దేశాలు తిరిగిచర్చలనుకూడా ప్రారంభించాయి. ఈ ఒప్పందం అంటూ జరిగితే రెండుదేశాలమధ్య వాణిజ్యరంగంలో అత్యంత ఎక్కువసంఖ్యలో ఉత్పత్తులపై సుంకాలు తగ్గుతాయి లేదా మినహాయింపులు లభిస్తాయి. పెట్టుబడులను ఆకర్షించేందుకు సేవల్లో వాణిజ్యం ప్రోత్సహించడానికి కూడా ఈ వాణిజ్య ఒప్పందం నిబంధనలు సడలింపులు దోహదంచేస్తాయి. రెండుదేశాలమధ్య ఇపుడు వాణిజ్య దౌత్యబంధం బలపడేందుకు ఈ ఖలిస్తానీ సానుకూల వైఖరే అడ్డంకిగా మారుతున్నదన్న భావనఉంది. ఖలిస్తానీ నినాదాలపై భారత్ ఇప్పటికే తన ఆందోళనను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కెనడాలోని భారత రాయబార కార్యాలయంపైనా దౌర్జన్యాలకు దిగినసంఘటనను భారత్ తీవ్రంగాపరిగణించింది. ఈపరిస్థితులు పునరావృతం కాకుండా చూడనిపక్షంలో రెండుదేశాలమధ్య వాణిజ్య,దౌత్య బంధాలకు సైతం విఘాతం కలిగిస్తుందని విదేశాంగశ్శాఖ ఇప్పటికే స్పష్టంచేసింది. ఈ ఏడాదిప్రారం భంనుంచికూడా కెనడాలో సిక్కుజనాభా అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో ఖలిస్తానీ వేర్పాటువాదుల ప్రాబల్యం పెరుగుతూ వస్తున్న దనడానికి ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలే బలం చేకూరుస్తున్నాయి. ఖలిస్తాన్ జెండాలు ఎగరవేయడంతో పాటు, నినాదాలుచేయడం, ప్రత్యేకఖలిస్తాన్ ఆవిర్భావం వైపు కదిలిరండి అంటూ ఆసంస్థ చేస్తున్న కార్యకలాపాలు భారత్ ఓ కంటకనిపెడుతూనే ఉంది. గతంలో కూడా ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రుడావు భారత పర్యటనకువచ్చారు. ప్రత్యేకించి పంజాబ్‌లో పర్యటించారు. ఆసందర్భంగానే ఖలిస్తాన్ సిక్కునేతకు కెనడా రాయబారకార్యాలయంలో విందుకు ఆహ్వానించడంపై అప్పట్లో భారత్‌తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాకుండా వేర్పాటువాదానికి మద్దతు ఇవ్వవద్దని విజ్ఞప్తులు కూడాచేసింది. గడచిన రెండేళ్లుగా కెనడాలో ఈవాదం ప్రభలుతుండటంతోభారత్ తనదైన శైలిలో స్పందిస్తూనేఉంది. రెండుదేశాల మధ్యవ్యవస్థీకృత వాణిజ్య,దౌత్యబంధం మరింత బలపడాలంటే ఇపుడు ఖలిస్తానీ సానుకూల వాదానికి జస్టిన్‌ట్రుడావు ప్రభుత్వం స్వస్తిచెప్పాల్సిందే. అయితే భావప్రకటనా స్వేచ్ఛ, నిరసన తెలిపే వాక్కులను గౌరవిస్తుందనిచేసిన ట్రుడావు వ్యాఖ్యలను పరిశీలిస్తే చట్టవ్యతిరేకశక్తులను అణిచివేస్తామని, 'స్వేచ్ఛ'ను మాత్రం గౌరవిస్తామనిచెప్పడం సందిగ్ధధోరణులను స్పష్టంచేస్తున్నదని నిస్సందేహంగా చెప్పగలం.

> రాజకీయంగా రూపొందించే పథకాలు చాలావరకు హాస్యాస్పదమైనవే.
>
> 
>
> శామ్యూల్ జాన్సన్

> అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.
>
> 
>
> జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### వైద్య విద్యలో కొత్త చరిత్ర

రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యవిద్యకు పెద్దపీట వేస్తున్నాయి. ఒకే రోజున తెలంగాణలో తొమ్మిది, ఎపిలో ఐదు ప్రభుత్వ వైద్యకళాశాలలు ప్రారంభమయ్యాయి. కొత్త కాలేజీలు అందుబాటులోకి రావడంతో తెలంగాణలో మెడికల్ సీట్లు 8,515కు చేరుకున్నాయి. ఎపిలో మెడికల్ సీట్లు 4,735 పెరుగుతాయి. నేటి యువతలో డాక్టర్ చదవాలని కోరిక ఎక్కువగా కనిపిస్తుంది. తగినన్ని కళాశాలలు లేకపోవడంతో తెలుగు విద్యార్థులు వైద్యవిద్యను అభ్యసించడానికి బెంగళూరు, చెన్నై, కోల్‌కోతా వంటి దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఖరీదైన వైద్యవిద్యను చదవాలనే కోరిక కలిగిన పిల్లల ఆకాంక్షను చేర్చడానికి తల్లిదండ్రులు తమ ఆస్తులను అమ్ముకొని కూడా విదేశాలకు పంపేవారు. ప్రభుత్వాలు వైద్యవిద్యకు ప్రాధాన్యత కల్పించడంతో నేడు పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలు కూడా వైద్యవిద్యను చదివేందుకు అవకాశాలు మెరుగుపడ్డాయి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సహ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

సమాచర హక్కుచట్టాన్ని రాష్ట్రంలోపక్కాగా అమలు చేయాలి. అందుకు అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర కార్యాలయాల్లో పిఐఒలు దరఖాస్తుదారునకు సకాలంలో సమాచారం ఇవ్వనందున సెక్షన్ 19(1) సెక్షన్ 19(') ప్రకారం ప్రథమ, ద్వితీయ అప్పీలు చేసుకోవలసి వస్తోంది. ఫలితంగా దరఖాస్తుదారునకు అవస్థలు తప్పడంలేదు. సమాచార హక్కు చట్టం 2005, అమలు తీరు తెన్నులపై ప్రతినెలలో ఒక రోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష, సమావేశాలు నిర్వహించి సమాచారహక్కు చట్టాన్ని అమలు పరచని వారిపై తగు చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర, రాష్ట్రప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 అమలవుతున్నది లేనిది అన్న అంశంపై ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు జరపాలి.

-శ్రీరాపు శ్రీనివాసరావు, విజయనగరం

### దళారుల చేతుల్లో నిరుద్యోగులు

వివిధ ప్రభుత్వశాఖల్లో విద్యాలయాల్లోఖాళీలున్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్దమొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే.

-పి.నాగేంద్ర, కర్నూలు జిల్లా

### డ్రగ్స్ కలకలం!

ఇటీవల తెలంగాణ స్టేట్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులకు గత నెల 31న అక్కడి సర్వీస్ ప్లాట్‌లో డ్రగ్స్‌ను వినియోగిస్తూ చిక్కిన వారిలో ఫిల్మ్ ఫైనాన్షియర్ కె. వెంకటరమణారెడ్డి చిత్ర దర్శకుడు అనుగు సుశాంత్‌రెడ్డి ఉండటం యావత్ టాలీవుడ్ ఇండస్ట్రీనే ఒక కుదుపు కుదిపింది. అంతకాదు ఈ డ్రగ్స్‌వాడిన వారిలో హీరో నవదీప్ 'షాడో' చిత్ర నిర్మాతరవి ఉప్పలపాటి తదితరులు ఉండటం. అయితే వీరిరువురు పరారీలో ఉన్నట్లు హైదరాబాద్ పోలీసు కమిషనర్ చెప్పడాన్నిబట్టి వీరు డ్రగ్స్‌కు అలవాటుపడి ఎంతగా తమ జీవితాలను అధోగతిపాలు, సర్వనాశనం చేసుకున్నారో మనకు స్పష్టంగా బోధపడుతున్నది. ఏదిఏమైన మానవాళి జీవితాలతో ఆటలాడుకునే, వారి అమూల్యమైన జీవి తాలను అటు ఆర్థికంగా, ఇటు ఆరోగ్యకరంగాఅధోగతిపాలు చేసే ఈడ్రగ్స్‌దందా వ్యవహారాన్ని ఏమాత్రం ఉపేక్షించకుండా, ఎంతటిపెద్దవారున్నా వారి భరతం పట్టాలి. వారిపై చట్టరీత్యా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటేనే మరోమారు ఇలాంటి చట్టవిరుద్ధమైన వ్యవహారాలు జరగకుండా పూర్తిస్థాయిలో నియంత్రించగలరు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలంలో అపరిశుభ్రతకుఏమాత్రం తావుఇచ్చినా మనంమలేరియా, టైఫాయిడ్, జ్వరం, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడటం జరుగుతోంది. వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చినా ఇంటి ఆవరణలోని గుంతలలోను, తీసి పారేసిన వస్తువులలోను మురికి నీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశంఇచ్చినా అవిదోమలకు ఆనవాలుగా మారడంతో పాటు ఇంట్లో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, డయేరియా వంటి వ్యాధులు మనపై దాడిచేసి మన రోగనిరోధక వ్యవస్థను అత్యంత దారుణంగా తీసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### బిసిలు మేల్కొనాలి

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరకు వస్తున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు బిసిల పట్ల ఎప్పుడు లేని ప్రేమను కనబరుస్తున్నాయి. దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50-60 సీట్లు కేటాయించాలి.

-రంగు శవిగౌడ్, సిద్ధిపేటజిల్లా

# ఖైదీలకు 'ఉచిత న్యాయ' సేవలు అందాలి

**ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఎంతోమంది ఖైదీలు జైలునుంచి బెయిల్ మీద విడుదల కావడానికి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. వీటన్నింటికి పరిష్కారం లభించాలంటేనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 'ఉచిత న్యాయసేవల సౌకర్యాలను' విస్తృతపరచాలి. అలాగే పెండింగ్‌లోఉన్న కేసుల విచారణ ప్రక్రియను సంవత్సరాల తరబడి సాగదీయకుండా కాలయాపన జరగకుండా ఉండాలంటేకింది స్థాయి న్యాయస్థానాల్లో మౌలిక వసతులు, సాంకేతిక వనరులను పెంచాలి. పెరుగుతున్న నేరాలు, నేరస్తుల సంఖ్యలకు అనుగుణంగా న్యాయమూర్తుల నియామక సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది.**

కూరపాటి శ్రవణ్

వందమంది దోషులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక నిర్దోషికి మాత్రం శిక్షపడకూడదు అని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన మాట. కానీ ప్రభుత్వం మనదేశంలో నేరం చేసినవాళ్లు, వారికున్న ధనబలం, రాజకీయ అండదండలతో సాక్ష్యాలను తారుమారు చేసి తప్పించుకుని సమాజంలో స్వేచ్ఛగా తిరుగుతున్నారు. అసలు నేరం చేశారో లేదో తేలకుండానే విచారణ పేరుతో కొన్ని దశాబ్దాల నుంచి కారాగారాల్లో జైలు జీవితం అనుభవిస్తూ కృంగిపోతున్నవారు కొన్నివేల మంది ఉన్నారు. అలాగే సామర్థ్యానికి మించి ఖైదీలతో జైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. అనవసర అరెస్టులు, సకాలంలో జరగని దర్యాప్తులు, విచారణలు వంటి వాటితో అవాంఛనీయ పరిస్థితులు నెలకొంటున్నాయని ఇటీవలే జస్టిస్ అమితవరాయ్ సంఘం తాజాగా తమ పరిశీలనలో ఈ విషయాలను వెల్లడించింది. ప్రస్తుతం మన భారత దేశంలో ధనవంతుల దగ్గరి నుంచి మొదలు రాజకీయనాయకుల దాకా ఎంతో మంది నేరాలు, అక్రమాలు చేసి అవినీతికి పాల్పడినా, వారి మీద కేసులున్నా వాటికి సంబంధించి బలమైన ఆధారాలు లేక బయట తిరుగుతూ రాజ్యాలను ఏలుతున్నారు. అసలు తప్పు చేశారో లేదో రుజువు కాకుండానే విచారణ ఖైదీలుగా జైలు గోడల మధ్య నిత్యనరకం అనుభవిస్తున్నారు. దేశంలోని కొన్ని కారాగారాల్లో నలుగురు మాత్రమే ఉండడానికి సౌకర్యమున్న జైళ్లలో పదిమందిని అందులోనే పెడితే వారందరి పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పదమూడు వందలకు పైబడిన స్థానిక జైళ్లలో 4,25,609 మంది ఉండాల్సిన దగ్గర 2021వ సంవత్సరానికి 5,54,034 మందిని నిర్బంధించినట్లు జాతీయ నేర గణాంక సంస్థ నివేదికలో తేలిన విషయాలివి. దీన్ని బట్టి సమాజంలో నేరాలు చేసేవారి సంఖ్య పెరుగుతున్న కొద్దీ అదనపు జైళ్లను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలపై ఉంది. అలాగే విచారణ పేరుతో ఖైదీలు కొన్నేళ్లపాటు కారాగారాల్లో మగ్గిపోయాక ఎప్పటికో ఆ వ్యక్తులు నిర్దోషులుగా తేలి వారు విడుదలై బయటికి వస్తే ఇన్ని రోజులు వారు కోల్పోయిన జీవితక్షణాలు ఎవరు తిరిగివస్తారు? అసలు ఇది జరిగే పనికాదు. కొన్ని ఏళ్లపాటు జైలులో ఉండి మళ్లీ సమాజంలోకి వచ్చాక వారిని చూసి ప్రస్తుతం సొసైటీలో జీవిస్తున్న మనుషులందరూ వారిని నేరం చేసిన వాడిలాగే చూస్తారు. కానీ మంచి వ్యక్తిగా మాత్రం అంగీకరించరు. అలాగే వారికి ఏదైనా అవసరం వచ్చినాలేదా ఎక్కడైనా పనికోసం వెళ్లినా వారికి అవకాశం ఇవ్వరు. ఒక దొంగలాగా, నేరస్థుడిగా వారిపై చెరగని ముద్ర పడిపోతుంది. కావున నేర విచారణలో జాప్యం చేయకుండా విచారణ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా 'ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను' ఏర్పాటు చేయాలి. అలాగే ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఎంతోమంది వారు జైలు నుంచి బెయిల్ మీద విడుదల కావడానికి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. వీటన్నింటికి పరిష్కారం లభించాలంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ఉచిత న్యాయ సేవల సౌకర్యాలను' విస్తృతపరచాలి. అలాగే పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ ప్రక్రియను సంవత్సరాల తరబడి సాగదీయకుండా కాలయాపన జరగకుండా ఉండాలంటే కిందిస్థాయి న్యాయస్థానాల్లో మౌలిక వసతులు, సాంకేతిక వనరులను పెంచాలి. పెరుగుతున్న నేరాలు,



నేరస్తుల సంఖ్యలకు అనుగుణంగా న్యాయమూర్తుల నియామక సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. జైళ్లలో శిక్షను అనుభవిస్తున్న ఖైదీల్లో చాలా మంది శారీరక సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నవారున్నారు. వీరికి కూడా అందరిలాగే మానవ హక్కులు ఉంటాయి. ఈ విషయాన్నీ పాలకులు, అధికారులు గుర్తుంచుకోవాలి. ఖైదీలకు ఏదైనా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వారికి సరైన వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించాలి. వీరు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంతో మమేకమై ఉత్తమ పౌరులుగా వారిలో మార్పును తీసుకురావాలి. దీనితో పాటు వారుసామాజికంగా పునరావాసం పొందగలిగేలా చేయూతనందించాలి. ఇవే అంతిమ లక్ష్యాలుగా కారాగారాల నిర్వహణఅనేది ఉండాలని 1920లో 'భారతీయ జైళ్లసంఘం' స్పష్టంగా చెప్పిన మాట. కానీ ప్రస్తుతం మనదేశంలో ఉన్న జైళ్లలో ఇటువంటి నియమ నిబంధనలు ఎక్కడా సరిగా అమలుకు నోచుకోవడం లేదు. కారాగారాల్లో ఉంటున్న ఖైదీల హక్కులను కాలరాజేసివిగా ఉన్నాయి. ప్రభుత్వం మనదేశం మొత్తం మీద సుమారు నాలుగు లక్షల మందికిపైగా కొన్నిదశాబ్దాలనుంచి విచారణ ఖైదీలుగానేజైలు జీవితాన్ని అనుభవిస్తున్నారని పలుసర్వేలు చెబుతున్న మాట. ప్రపంచంలో ఉన్నదేశాలతో పోలిస్తే మన భారతదేశంలో ప్రస్తుతం 5,54,034 మంది ఖైదీలు ఉన్నారు. అమెరికాలో 15,80,00, చైనాలో 16,90,000, బ్రెజిల్‌లో 8,35,643 మంది నేరాలు చేసిన ఖైదీలు ఉన్నారు. దీని ప్రకారం మనదేశం 4వస్థానంలో నిలిచింది. అతి తక్కువ ఖైదీలుగా ఉన్న దేశం పోలాండ్ 78,102 మంది ఉన్నారు. కాబట్టి నేరాలు తగ్గే దిశగా మనం దగ్గర కూడా తగిన చర్యలు చేపట్టాలి. అనవసర అరెస్టులు, విచారణ పేరుతో ఖైదీలను జైళ్లల్లో ఏళ్ల తరబడి బంధించకుండా సత్వరమే న్యాయ విచారణ చేసి నేరం చేసిన వారికి తగిన శిక్షపడేలా చర్యలు చేపట్టాలి. నేరం చేసిన వారు వారికున్న ధనబలం రాజకీయ అండదండలతో తప్పించుకోకుండా చూడాలి. జైళ్లలో ఉంటున్న ఖైదీలతో కొన్ని పనులు చేయిస్తారు. అలా చేసిన వారికి కొంత డబ్బులను చెల్లిస్తారు. ఇతర రాష్ట్రాల్లోని జైళ్లశాఖ అధికారులు వంద రూపాయలకుపైగా ఇస్తుంటే మన రాష్ట్రంలో కారాగారాల్లో పనిచేస్తున్న ఖైదీలకు మాత్రం 30నుంచి 50 రూపాయలే ఇస్తున్నారని ఇటీవలే పలు సర్వేలు వెల్లడించాయి. ఇలా వీరు చెల్లించే డబ్బులకు బయట అల్పాహారం చేయడానికే సరిపోతుంది. జైళ్లలోని పరిసరాలను శుభ్రం చేయడం,ఇతర పనులకు 50 నుంచి 70 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంటే ఇవే పనులు చేసే ఖైదీలకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 300 రూపాయలు ఇస్తున్నారు. ఢిల్లీలో 194 రూపాయలు, కర్ణాటకలో 175 రూపాయలు, తమిళనాడు రాష్ట్రంలో 160 రూపాయలు చెల్లిస్తున్నారు. కానీ కేవలం మన రాష్ట్రంలోనే చాలా తక్కువ వేతనం ఇస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం పొందే హక్కు ఖైదీలకు కూడా ఉంటుంది అనే విషయాన్ని జైళ్లశాఖ అధికారులు మరిచిపోతున్నారు. మనదేశంలో ఖైదీలు తయారు చేసిన వస్తువుల నుంచి పొందే ఆదాయంలో మనదేశం రెండవస్థానంలో ఉంది. కానీ ఇలా అధిక ఆదాయాలు వచ్చేలా పనులు చేస్తున్న ఖైదీలా పరిస్థితి మాత్రం చాలా దుర్భరంగా మారింది. 'కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్' కాగ్ వారు పేర్కొన్న నిబంధనల ప్రకారం ఖైదీలు చేసే పనులకి సరైన వేతనాన్ని ఇవ్వాలని, ఇతర రాష్ట్రాలలోని జైళ్లలో పనులు చేస్తున్న వారికి చెల్లించే విధంగానే తెలంగాణలో కూడా ఖైదీలు చేసే పనులకు అంతేమొత్తంలో డబ్బులివ్వాలని చెప్పినా ఆ నియమాలు మాత్రం మన దగ్గర అమలు కావడంలేదు. కాగ్ సూచించిన నియమాలను అన్ని పూర్తిగా కనుమరుగైపోయాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాగ్‌సూచించిన విషయాలను విస్మరించకుండా దేశంలోని అన్ని జైళ్లశాఖ అధికారులు పాటించేలా సరైన చర్యలు చేపట్టాలి. లేకపోతే కారాగారాల్లో ఉంటున్న ఖైదీలు వారికి విధించినశిక్ష కంటే ముందే మానసిక బాధలతోనే చనిపోయే అవకాశం ఉంది. ●

# ధరల దరువు బతుకు బరువు!



మేకిరి దామోదర్

మనదేశంలో మొన్నటివరకు టమాటాల ధరలు కిలో రూ. 200లకుపైగా నింగినెక్కి కూర్చున్నాయి. ఆ ధరల మంటకు సామాన్య, మధ్యతరగతి వారినోట మాటరాలేదు. వంట గదిలో టమాటా లేకుండా వంటకాలు చేసిన రోజులు చాలా ఉన్నాయి. కానీ నేడు ఆ టమాట ధరలు తగ్గిపోయి కిలో రూ.3 పడిపోయింది. రోడ్లపై టమాట పంటను పారబోసే పరిస్థితులు చూస్తున్నాం. మరోవైపు ఉల్లి తన ఘాటుకు తోడు ధరలు పెరుగుదలతో వినియోగదారులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వీటికి తోడు కొన్ని నిత్యావసరాల ధరలు 50 శాతంపైగా పెరిగిపోయాయి. వీటి ధరల నియంత్రణకై ప్రభుత్వాల వద్ద ఉత్పత్తి, సప్లయి డిమాండ్లను నియంత్రణా ప్రణాళికలు, విధానాలు లేకపోవడంతో రైతులు, వినియోగదారులు నష్టపోతున్నది నిజం కాదా! ప్రజలు కూరగాయలు పప్పులు, బియ్యం, జీలకర్ర, పాలు వంటి నిత్యావసరాల ధరలు చూసి హడలెత్తిపోతున్నారు. ఇలాంటివేళ బుక్కెడు బువ్వ నోట్లోకి వెళ్లడం ఎలా? బతుకు బండి సాగేదెలా అని ప్రజలు దిగులు చెందుతున్నారు. వేసవికాలంలో అకాల వర్షాలు, ఆ తర్వాత వర్షాభావం మరికొన్ని రోజులకు భారీ వర్షాలు ఇలా విభిన్న వాతావరణ పరిస్థితులతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. ప్రోటీన్లు అధికంగా లభించే కందిపప్పును తెలుగు ప్రజలు నిత్యంభోజనంలో వినియోగిస్తుంటారు. కందిపప్పు కిలో ధర ఆరు నెలల్లోనే దాదాపు యాభై శాతం పెరిగిపోయింది. ప్రస్తుతం దీని ధర 170కి చేరింది. మన రాష్ట్రానికి కందిపప్పు మహారాష్ట్ర నుంచి ఎక్కువగా వస్తుంది. అక్కడ కూడా వర్షాలు లేక దిగుబడి తగ్గిందని తెలుస్తుంది. దీనితో సామాన్య, మధ్యతరగతి వారు కందిపప్పు ప్రత్యామ్నాయంగా పెసరు(ఎర్ర) పప్పు వాడుతున్నారు. అలాగే బియ్యం ధరలు కూడా భారీగా రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. సన్నబియ్యం ఎగుమతులపై నిషేధం విధించకపోతే మరింత పెరిగేవని వ్యాపారులు అంటున్నారు. జీలకర్ర లేకుండానే పోపుచేసుకునే పరిస్థితులు చూస్తున్నాం. ఐదారు నెలల క్రితం జీలకర్ర ధర కిలోకి రూ.300లోపేఉండేది. నేడు జీలకర్ర ధర రూ.700పైగా పలుకుతుంది. అంతేకాదు రానున్న రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికమంత్రి తన నెలవారి రిపోర్టులో తెలిపారు. దీంతో సామాన్య, మధ్యతరగతి వర్గాల్లో మరింత ఆందోళన పెరిగింది. ద్రవ్యోల్బణ ఒత్తిడి కొనసాగే అవకాశం ఉంది. ఈ పరిస్థితులు తాత్కాలికమేనని ప్రభుత్వం అంటున్నప్పటికీ ధరల నియంత్రణ చర్యల్లో చిత్తశుద్ధి లోపించింది. గత కొన్నేళ్లుగా ధరలు పెరుగుతూనే ఉన్నాయి తప్ప తగ్గింది లేదు. చేరువలో ఎన్నికలున్న దృష్ట్యా ప్రజల్లో ఆందోళనలు తగ్గించేందుకు ధైర్యంకల్పించే మాటలు చెబుతున్నారు. కానీ ఆకాశాన్ని తాకుతున్న నిత్యవసరాల ధరలతో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందేమోనని భయపడుతున్నారు. ధరలు నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలతో అదుపు చేస్తామని ప్రత్యామ్నయ ప్రయత్నాలకు ప్రభుత్వం సిద్ధమవుతుందని తెలుస్తుంది. మనదేశంలో సుమారు 22శాతం మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. వీరిరోజువారి ఆదాయం చాలా తక్కువగా ఉన్నట్లు అధికార గణాంకాలు చెప్తున్నారు. దీన్ని బట్టి 40కోట్ల మంది ప్రజలు నిత్యవసర సరుకులు కొనలేని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రజల ఆదాయానికి అనుగుణంగా ధరలను ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ ద్రవ్యోల్బణాన్నిఅరికట్టాలి. మనదేశంలో గత దశాబ్ద కాలంలో పెరిగినంతగా నిత్యావసరాల ధరలు అంతకుముందు ఎన్నడూ పెరగలేదు. ఉప్పు, పప్పులతో పాటు పెట్రోల్,డీజిల్ ధరలు పెరుగుదల కొనసాగుతూనే ఉంది. పోనీ ప్రభుత్వాలు ప్రజల ఆదాయాన్ని, ఉపాధి,ఉద్యోగ కల్పనలో ఏమైనా పెరిగినాయంటే పెరగడం కాదు కదా ఉన్న ఆదాయం తెగ్గోసుకపోయాయి. నేడు ఒకవైపు ఆదాయం తగ్గడంతోపాటు మరోవైపు ధరల దరువును (భారాన్ని) భరించలేక సామాన్య, మధ్యతరగతి వారు దయనీయంగా జీవనాన్ని గడుపుతున్నారు. ఉద్యోగ వర్గాల వారికి ఐదు శాతం జీతాలు పెంచితే, 20 శాతం ధరలు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆరు నెలలకోసారి మార్కెట్ ధరలను అనుసరించి డిఎలు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ మన పాలకులు అవి కూడా ఇవ్వడం లేదు. కానీ ధనవంతులు, కార్పొరేట్ల సంస్థలకు 25 శాతం మాత్రమే సంపద పన్ను వేస్తున్నారు. అదే అమెరికా,జర్మనీ,జపాన్ లాంటి తదితర దేశాల్లో సంపదపై పన్ను 35శాతం వేస్తున్నారు. పేదలపై పన్నులు, సెస్సుల రూపంలో నిర్దాక్షిణ్యంగా రక్తాన్ని పీల్చే జలగల్లా వసూలుచేస్తూ ప్రభుత్వ ఖజానాను నింపుకుంటున్నారు. మన ప్రభుత్వాలు పేదల కడుపు కాల్చి బడా వ్యాపార కార్పొరేట్ వర్గాలకు రాయితీలిస్తూ దేశ సంపదను దోచిపెడుతున్నది వాస్తవం కాదా! ఇన్నాళ్లు ధరల పెరుగుదల మీద నిర్లక్ష్యంగా ఉండి ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ధరల పెరుగుదల ప్రభావంతో ప్రజలు గతంలో పాలక పార్టీలను అధికార పీఠం నుంచి దించిన దాఖలాలు ఉన్నాయని తాత్కాలిక చర్యలకు పూనుకుంటున్నారు. ఎన్నికలు వస్తుంటాయి. ప్రభుత్వాలు ఏర్పడుతుంటాయి. కానీ నికరంగా ప్రజలకు మేలు జరిగే విధానపరమైన ప్రణాళికబద్ధమైన ధరల నియంత్రణ నిర్ణయాలను తీసుకోవాలి. మనదేశంలోని కేరళ రాష్ట్రంలో మాదిరిగా అన్ని రాష్ట్రాల్లో చౌక డిపోల ద్వారా అన్ని రకాల నిత్యావసర సరుకులు ప్రజలకు అందించేలా స్థిరమైన విధానాలు చేపట్టాలి. పండించే రైతుకు, వినియోగదారులకు నష్టం జరగకుండా చూడాలి. మధ్యదళారీ వ్యవస్థను నియంత్రించాలి. ప్రజల తలసరిఆదాయం పెంచాలి. ఉద్యోగ, ఉపాధికల్పనతోపాటు అసంఘటిత కార్మికుల ఆదాయం పెంచేస్తూ మెరుగైన జీవనాన్ని అందించే విధానాలు రూపొందించాలి. ●

# బిసి విద్యార్థులపై ప్రభుత్వానికి వివక్ష ఎందుకు?

డాక్టర్ తిరునహరి శేషు

ఒక జాతి చీకటి నుండి వెలుగువైపునకు పయనించాలంటే ఆజాతి విద్యాపరంగా ముందడుగు వేయాలి. మనిషిని మహోన్నతుడుగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే. అంతేకాదు అన్ని అనర్థాలకు మూలం అవిద్యే అనిమహాత్మా జ్యోతిబాపూలే చెప్పింది అక్షరసత్యం. దశాబ్దాలుగా భారతదేశంలో వెనుకబడిన తరగతులు ముఖ్యంగా బలహీనవర్గాలు సంచార జాతులు కులవృత్తులను సంప్రదాయక వృత్తులను నమ్ముకుని జీవిస్తున్నారు. ఏ నివేదిక ఏ సర్వే చేసినా వీరి వెనుకబాటుతనానికి ప్రధాన కారణం విద్యలో వెనుకబడి ఉండటమే అని చెప్తున్నాయి. 77 సంవత్సరాల స్వతంత్ర దేశంలో సామాజికంగా ఆర్థికంగా బలహీనవర్గాలు ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వాల సహకారం లేకపోవడం వలన మరింత వెనుకపడుతున్నాయి. సాధారణ అభివృద్ధిలో భాగంగానే బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలి. కానీ బలహీనవర్గాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు నిధులు, పథకాలు అవసరం లేదని ప్రభుత్వాలు భావించడం వలన బలహీనవర్గాల స్థితిగతులలో ఏ మార్పురాలేదు. మెజార్టీ ప్రజల జీవన ప్రమాణాలు మారకుండా దేశ గమనాన్ని మార్చలేమనే సత్యాన్ని పాలకులు గ్రహించి ఉంటే బలహీనవర్గాల నేటి స్థితి మరొక విధంగా ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో విద్యావిధానాలు రూపొందించినా విద్యాహక్కు చట్టాలు వచ్చినా లక్షిత వర్గాలైన ఎస్సీ,ఎస్టీ, బిసి మైనార్టీలకు నాణ్యమైన విద్య అందకపోగా విద్య ఖరీదైన విక్రయ వస్తువుగా మారిపోయిందనేది వాస్తవం. ఈ పరిణామాల క్రమంలోనే ఉత్పత్తి సేవా కులాలైన బలహీనవర్గాల విద్యార్థులు ఇంజినీరింగ్ మెడిసిన్ ఫార్మసీ కంప్యూటర్ బిజినెస్ సైన్స్ లాంటి కోర్సులను అభ్యసించలేక సంప్రదాయక కోర్సులు చదవడం వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందటంలో వెనుకబడిపోతున్నారు. అత్యంత ఖరీదైన ఇంజినీరింగ్ మెడిసిన్ కంప్యూటర్ సైన్స్ లాంటి విద్యను ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులకు కూడా అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2008లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులతోపాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలలోని పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ప్రభుత్వ ఫీజులు చెల్లించేది కానీ తెలంగాణరాష్ట్రంఏర్పాటు అయిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం స్థానంలో ఫాస్ట్ (ఫైనాన్షియల్ అసిస్టెన్సీ స్టూడెంట్స్ ఆఫ్ తెలంగాణ) అనేపథకాన్ని



తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రయత్నాన్ని విరమించుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించడానికి ప్రభుత్వం మొగ్గుచూపింది. కానీ పథకం అమలులో నిబంధనలు ఆంక్షలు పరిమితులను తీసుకొచ్చింది ఎస్సీ,ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లిస్తూ బిసి విద్యార్థులకు చెల్లిస్తున్న ఫీజులపై మాత్రం ఆంక్షలు పెట్టింది. ఈ ఆంక్షలు ఫలితంగా బిసి విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పూర్తిస్థాయిలో ఫీజులు పొందలేకపోతున్నారు. ఎంసెట్‌లో 10వేల కంటే తక్కువ ర్యాంకు వచ్చిన బిసివిద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పూర్తిగా ఫీజులు చెల్లిస్తుంది. కానీ 10వేల కంటే ఎక్కువ ర్యాంకు సాధించిన విద్యార్థులకు మాత్రం కేవలం 35వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించడం ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు కేవలం 27వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించటం వలన బిసి విద్యార్థులకు ఫీజు చెల్లింపు ఆర్థిక భారంగా మారటమే కాదు. ఫీజు చెల్లించలేక మధ్యలోనే చదువులను మానేస్తున్నారు. బిసి విద్యార్థులకు ఇచ్చే ఫీజులపై పరిమితిపెడుతున్న ప్రభుత్వం మరొకవైపు ఇంజినీరింగ్ కాలేజీలకు ఇతర ప్రొఫెషనల్ కాలేజీలకు ఫీజులు పెంచుకోవడానికి అనుమతి ఇవ్వడం వలన ఫీజు చెల్లింపు బిసి విద్యార్థులకు తీవ్ర ఆర్థికభారంగా మారి చదువులు కొనసాగించలేకపోవడం ఒక సమస్య అయితే ఫీజులు చెల్లించలేని బిసి విద్యార్థులు సంప్రదాయ కోర్సులవైపుకి మళ్లటంతో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందలేకపోతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలో వసూలు చేస్తున్న గరిష్ట ఫీజు 1,60,000గా ఉంటే కనిష్ట ఫీజు40వేల రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం బిసి విద్యార్థులకు 35వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని 66ఇంజినీరింగ్ కళాశాలలో 45వేల నుండి 75వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తుంటే 38 కళాశాలలు 75 వేలకుపైగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అలాగే 40 కళాశాలలు లక్షకుపైగానే ఫీజులు వసూలు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే ఫీజులపై ఆంక్షలు పెట్టడం వలన ప్రతి సంవత్సరం ఇంజినీరింగ్‌లో 30వేలకుపైగా బిసి విద్యార్థులు అడ్మిషన్ పొందుతుంటే వారిలో 25వేలకుపైగా బిసి విద్యార్థులు పూర్తి ఫీజులు పొందలేకపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది నుండి 25 ఎకరాలకుపైగా ఉన్న భూమి, రైతులు లక్షా 30వేల మంది ఉన్నారు. వారందరూ ఎలాంటి ఆంక్షలు లేకుండా పంటలు పండించినా పండించకపోయినా ప్రభుత్వం నుంచి రైతుబంధు పొందుతున్నారు. అలాగే ప్రభుత్వం ఉద్యోగాలు చేస్తున్న దళితులు కూడా 10 లక్షల రూపాయల దళిత బంధు ద్వారా ప్రభుత్వం నుండి ఆర్థికసహాయం పొందుతున్నారు. కానీ బిసి విద్యార్థుల చదువులకు ఇచ్చే ఫీజులపై మాత్రం ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం అంటే బిసి విద్యార్థులపట్ల వివక్ష చూపుతున్నట్లుగానే భావించాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నవీన భారతావని రూపశిల్పి నరేంద్ర మోడీ

## 73వ యేట అడుగిడిన ప్రధాని మోడీ

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురి శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రధానిమోడీ 73వ వసంతం లోకి అడుగుపెట్టారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మునుంచి కేంద్ర మంత్రులు, పార్టీ నేతలు అందరూ ఈసందర్భంగా ప్రధానిమోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతాపార్టీ సేవా పఖ్వారా కార్యక్రమాన్ని అక్టోబరు రెండవ తేదీవరకూ అమలుచేస్తోంది. సమాజంలోని విభిన్న వర్గాలను కలుసుకునేందుకు వీలుగా ఈ కార్యక్రమం జరుగుతుంది. అంతేకాకుండా పుట్టినరోజు సందర్భంగా ప్రధానిమోడీ చేతులమీదుగానే విశ్వకర్మయోజన పథకాన్ని 13 వేల కోట్లతోప్రారంభించారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ ప్రధానిమోడీ భారత్‌కు కొత్తతరహా గుర్తింపు తెచ్చారని, ప్రపంచదేశాల్లో భారత ప్రతిష్టను ఇనుమడింప చేసారన్నారు. నవీన భారతావని రూపశిల్పి ప్రధానిమోడీ అని హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. దేశప్రాచీన సంస్కృతిని అనుసరించి ఆత్మనిర్భర్ భారత్‌కు పునాదులు వేసిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. పార్టీపరంగా కానీ, ప్రభుత్వపరంగా అయినా కూడా మోడీని స్ఫూర్తిగా తీసుకునే ముందుకు వెళతామని ఆయనఅన్నారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా కూడా ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. భారత సంస్కృతిని ప్రపంచవేదికపై ఇనుమడింపచేసారన్నారు. అన్నిరంగాల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్న మోడీ భావితరాలకు స్ఫూర్తినిస్తారన్నారు. బిజెపి అంత్యోదయ లక్ష్యం ఇపుడు ప్రతి గ్రామానికిచేరుకుందని, సమాజంలోని ప్రతి వర్గానికి చేరిందని అన్నారు. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ నవీనభారత శిల్పి అని అన్నారు. అంకిత భావం, భవిష్యత్తుపై దూరదృష్టి కలిగిన వ్యక్తివల్లనే అభివృద్ధిచెందిన భారత్‌గా మారుతున్నదన్నారు. వన్ ఇండియా బెస్ట్‌ఇండియా అంటే ప్రధానిమోడీ అని తెలిపారు. భారత అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లారని మరింత ఆరోగ్యప్రదాతగా ఆయన జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

విశ్వకర్మ జయంతి కూడా ఆదివారం రోజురావడంతో ప్రధాన మోడీ జన్మదినం కూడా ఆది వారమే వచ్చింది. చేతివృత్తుల కళాకారులకోసం రూపొం దించిన ఈస్కీం తొలిదశలోనే 13వేల కోట్లతో ప్రారం భించారు. అలాగే ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ప్రపంచంలోనే అతిపెడ్ద ఐఐసిసిని ప్రారంభించారు. ఈ సెంటర్‌కు యశోభూమి అని పేరుపెట్టారు. అలాగే ఢిల్లీ ఎయిర్ పోర్టుమెట్రో ఎక్స్‌ప్రెస్‌లైన్‌ను ద్వారకా సెక్టార్‌నుంచి కొత్తగా నిర్మించిన ద్వారకా సెక్టార్ 25 స్టేషన్ కారిడార్‌ను ఆయన ప్రారంభించారు.



## ఇటలీ టోరినోలో కూలిన యుద్ధవిమానం

**రోమ్, సెప్టెంబరు 17:** ఇటలీలో అనూహ్య ప్రమాదం జరిగింది. టోరినోలో మిలిటరీ శిక్షణ విన్యాసాల్లో పాల్గొన్న ఒక యుద్ధవిమానం ప్రమాదవశాత్తూ కుప్పకూలింది. ఈక్రమంలోనే రోడ్డుపై దూసుకెళ్లిన ఆ జెట్ అక్కడున్న ఒకారుని ఢీకొనడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో కారులో ఉన్న ఐదేళ్ల బాలిక మృతిచెందింది. ప్రమాదానికి క్షణాలముందు యుద్ధవిమానంలోని పైలట్ పారాషూట్ సాయంతో బయటకు వచ్చాడు. ఈ ఘటనకుసంబంధించిన విడియో ఇపుడు నెట్టింట వైరల్‌అవుతోంది. గాల్లో ఓపక్షుల గుంపు యుద్ధవిమానాన్ని ఢీకొట్టి దాని ఇంజిన్‌లోనికి ప్రవేశించడం, ఇంజిన్ వైఫల్యానికి దారితీసి ఉండవచ్చని ప్రాథమిక దర్యాప్తులో తేల్చారు. ఈ ఘటనలో కారులోని ఐదేళ్లబాలిక మృతిచెందగా ఆమె తొమ్మిదేళ్ల సోదరుడకి తీవ్ర గాయాలయ్యాయి. వారి తల్లితండ్రులు పైలట్‌ప్రాణాపాయంనుంచి బయటపడ్డారు. ఇదొక భయంకర విషాద ఘటనఅని ఇటలీఉపప్రధానమంత్రి మాటియోసాల్విని దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మృతురాలికుటుంబానికి రక్షణమంత్రి గైడోక్రో సెట్టో సంతాపం ప్రకటించారు.




## లంచం తీసుకుంటూ పట్టుబడిన బ్రిడ్జిరూఫ్ కంపెనీ అధికారి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ ఏడుగురు వ్యక్తులను అవినీతికి పాల్పడ్డారన్న అభియోగాలపై అరెస్టులుచేసింది. ప్రభుత్వరంగ సంస్థ బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ ఇండియా సంసన తకార్యనిర్వాహక కార్యదర్శి కూడా వీరిలో ఉన్నారు. 20 లక్షలరూపాయల అవినీతికేసులో ఈ అరెస్టులుచేసింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు టెండరు కేటాయింపునకు సంబంధించి గుజరాత్ కేంద్రంగా ఉన్న సంస్థకు అప్పగించేందుకు 20 లక్షలు లంచం తీసుకున్నట్లు సిబిఐ నిర్ధారించింది. కార్యనిర్వాహక కార్యదర్శి అశీష్ రజ్డాన్, ఒకప్రైవేటు కంపెనీ యజమాని హేతల్‌కుమార్; రవిచంద్ర రాజ్యగురులను కూడా అరెస్టులు చేసింది. అంతేకాకుండా వీరి ఇళ్లు ఆఫీసులపై కోల్‌కత్తా, ఢిల్లీ, నోయిడా, ముంబయి, నాగ్‌పూర్, గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లలో ఏకకాలంలో సోదాలునిర్వహించి 19.96 లక్షల అవినీతి సొమ్మును స్వాధీనంచేసుకుంది. అలాగే రో 26.60 లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకుంది. ఈ సొమ్ము బ్రిడ్జిరూఫ్ కంపెనీ సీఎండి కోసం ఆయన కార్యదర్శి తీసుకున్నట్లు తేలింది. లంచం తీసుకుంటున్న సమయంలోనే కార్యదర్శితోపాటు మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులను కూడా స్పాట్‌లోనే పట్టుకున్నారు.

## నేను ఎన్నికైతే.. హెచ్1బివీసా వ్యవస్థ రద్దుచేస్తా: వివేక్ రామస్వామి




**న్యూయార్క్, సెప్టెంబరు 17:** అమెరికాలో పనిచేసే ఐటి ఉద్యోగులకు ఆదేశం ఇచ్చే ప్రత్యేకవీసాలు హెచ్‌వన్‌బీ వీసాలు. ఇప్పటివరకూ ప్రతి ఏటా ఇస్తున్న హెచ్‌వన్‌బి వీసాలు సరిపోవడంలేదని వాటిసంఖ్యను పెంచాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉన్నా వీలు కావడంలేదు. ఇపుడు అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న భారత సంతతి వ్యక్తి వివేక్‌రామస్వామి సంచలన వ్యాఖ్యలుచేసారు. తాను అధికారంలోకి వస్తే హెచ్‌వన్‌బి వీసాలకు స్వస్తిచెపుతానని ప్రకటించారు. దీనితో హెచ్‌వన్‌బీ వీసాలపై ఆధారపడే భారతీయుల్లో కొత్త ఆందోళన మొదలయింది. రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్నవారిలో భారత సంతతికి చెందిన ఇద్దరు వ్యక్తులున్నారు. ఒకరు వివేక్ రామస్వామి కాగా మరొకరు నిక్కీ హేలీ. అయితే వివేక్‌రామస్వామి తన డిబేట్ల, ఇంటర్వ్యూలలో సంచలన కామెంట్లు అధికారంలోకి వచ్చాచక చేసే పనులగురించి సంచలనాలు ప్రకటిస్తున్నారు. ఇప్పటికే మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను పలుపర్యాయాలు పొగిడిన వివేక్‌రామస్వామి తాను అధ్యక్షుడయితే 2020లో అమెరికాక్యపిటల్‌హిల్ భవనంపై దాడులకు పాల్పడిన ట్రంప్ మద్దతుదారులందరికీ క్షమాభిక్ష పెడతానని ప్రకటించారు. దీనితోపాటు తాజాగా 16 లక్షలమందికిపైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తానని, ఎఫ్‌బిఐ సహా వివిధ సంస్థలను రద్దుచేస్తానని ప్రకటించారు. ఇపుడు తాజాగా హెచ్1బి వీసాలను రద్దుచేస్తానని ప్రకటించి సంచలనం సృష్టించారు. భారతీయులకే హెచ్‌వన్‌బీ వీసాలు అత్యధిక ఉపయోగంగా ఉన్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే వీసా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తానన్నారు. హెచ్‌వన్‌బీ వీసాల వ్యవస్థను రద్దుచేయాలనిచ ఊస్తున్నట్లు తెలిపారు. హెచ్‌వన్‌బీ వీసామీద అమెరికాకువెళ్లిన వివేక్‌రామస్వామి ఇలాంటి వ్యాఖ్యలుచేయడం ఆశ్చర్యం కలిగించింది. వివేక్ 29 సార్లు హెచ్‌వన్‌బీ బీసాను ఉపయోగించారు. ఇక వీసా లాటరీ వ్యవస్థస్థానంలో మెరిటోక్రాటిక్ ప్రవేశంగా మారుస్తానన్నారు. ఈ హెచ్‌వన్‌బీ వ్యవస్థ మంచిది కాదన్నారు. హెచ్‌వన్‌బీవీసాలవల్ల కేవలం ఆ ఉద్యోగిని స్పాన్సర్‌చేసిన కంపెనీకి మాత్రమే మేలు జరుగుతుందన్నారు. అలాగే అమెరికా సరిహద్దుల పరిరక్షణకు సైనికబలగాలు ఉపయోగిస్తామన్నారు. అమెరికాలో పుట్టినా పత్రాలులేని వలస దారుల పిల్లలను కూడా దేశం నుంచి బహిష్కరిస్తానని వివేక్ తెలిపారు.




## బార్సిలోన్‌లో కుప్పకూలిన ప్రయాణీకుల విమానం: 14 మంది మృతి

**బ్రాసిలియా, సెప్టెంబరు 17:** ప్రయాణీకులతో వెళుతున్న విమానం కూలిపోయి 14 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన బ్రెజిల్‌లో శనివారం చోటుచేసుకుంది. అమెజాన్ అడవులకు సమీపంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం బార్సిలోన్‌లో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదంలో 12 మందిప్రయాణీకులు ఇద్దరు సిబ్బంది మృతిచెందినట్లు బార్సిలోన్ గవర్నర్ విల్సన్ లిమా ట్వీట్‌చేసారు. వబిమానప్రమాదంనుంచి ఎవ్వరూ ప్రాణాలతో బయటపడలేదని తేలింది. మరోవైపు దుర్ఘటనపై తక్షణమే స్పందించడానికి అధికారులు తిరస్కరించారు. బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయిర్ తయారీ రెండు ఇంజన్ల టర్బోప్రాప్ 110 విమానం అమెజానోస్ రాష్ట్ర రాజధాని మనౌస్‌నుంచి ఉత్తర అమెజాన్‌ప్రావిన్సు బార్సిలోన్‌కు 18 మందితో బయలుదేరింది. రెండునగరాల మధ్య ప్రయాణానికి గంటన్నరపడుతుందని వెల్లడించింది. ఈ విమానం అమెజాన్ ఉపనది రియోనెగ్రో సమీపానికి చేరుకున్న సమయంలోప్రమాదవశాత్తూ కూలిపోయింది. ఈ ప్రదేశానికి సమీపంలో పలు జాతీయ పార్కులు ఇతర రక్షణ ప్రాంతాలు ఉన్నాయని తెలిపింది. మనౌస్ ఏరోటాక్సీ విమానం ప్రమాదంలో మృతులంతా స్పోర్ట్స్ ఫిషింగ్‌కోసం ఈప్రాంతానికి వెళుతున్న బ్రెజిలియన్లు అని రాష్ట్ర భద్రతా కార్యదర్శి వినిసియస్ ఆల్మేడా పేర్కొన్నారు. బాధితుల్లో అమెరికా పౌరులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సాంకేతికలోపం వల్లే ప్రమాదం జరిగినట్లు భావన.

## కొత్తపార్లమెంటు భవనం వద్ద జాతీయపతాకం ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** పార్లమెంటు ప్రత్యేక సమావేశాల సందర్భంగా ఆదివారం ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధన్‌కర్ కొత్త పార్లమెంటుభవనం ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఉపరాష్ట్రపతితోపాటు లోక్‌సభ స్పీకర్‌ఓం బిర్లా కూడా పాల్గొన్నారు. రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. ఈనెల 15వ తేదీ మాత్రమే తనకు ఈ ఆహ్వానం అందిందని, ముందుగా ఏర్పాటయిన కార్యక్రమాల దృష్ట్యా హాజరుకా లేకపోతున్నట్లు రాజ్యసభ ఛైర్మన్‌కులేఖ రాసారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ మాట్లాడుతూ ఈ సందర్భాన్ని ఒక కొత్త ప్రారంభం అని పేర్కొన్నారు. ఒక ప్రస్తుత వైభవం నుంచి భారత్ అమృత్‌కాల్‌లోకి ప్రవేశిస్తున్నామని, 25ఏళ్లపార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయాణం 2047లో స్వాతంత్ర్యం సిద్ధించిన వందసంవత్సరాల చరిత్రకు చేరువవుతున్నదని అన్నారు. గజద్వార్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనితో కొత్త పార్లమెంటుభవనంకార్యకలాపాలుప్రారంభించినట్లయింది. అభివృద్ధిలో ఇదొక మైలురాయిు వంటిదని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. కేంద్రమంత్రులు, పార్లమెంటుసభ్యులు రాజ్యసభ, లోక్‌సభ సెక్రటరీ జనరల్స్ ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## అక్టోబరు 4నుంచి యుకె వీసాల ఫీజులు పెంపు

**లండన్, సెప్టెంబరు 17:** విదేశీయులకు తమ దేశ వీసా ఫీజులనుబ్రిటన్‌ప్రభుత్వం పెంచింది. వచ్చేనెల నాల్గవ తేదీనుంచి అమలుకు వస్తుందని బ్రిటన్ ప్రకటించింది. ఆరునెలలు, అంతకంటే తక్కువ వ్యవధికల పర్యాటక వీసాలపై ఇకనుంచి 15 జిబిపి అంటే బ్రిటిష్ పౌండ్‌స్టెర్లింగ్‌లు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. విద్యార్థి వీసాలఫీజు అదనంగా 127 పౌండ్లు పెంచుతున్నట్లు వివరించింది. అయితే ఈ పెంపునకు పార్లమెంటు ఆమోదం లభించాల్సి ఉంది. అయితే ఈప్రక్రియ లాంఛనమే. భారత్‌స హా ప్రపంచదేశాల పౌరులకు ఇకపై బ్రిటన్‌కు వెళ్లడం భారం అవుతుందనే చెప్పాలి. ఈపెంపు తర్వాత ఆరునెలల పర్యాటక వీసా ఫీజు 115 జిబిపిలు, విద్యార్థి వీసా ఫీజు 490 జిబిపిలకు చేరుతుంది. విదేశీయుల వీసా ఫీజులతోపాటు జాతీయ ఆరోగ్యసేవకు వారు చెల్లించే సర్‌ఛార్జిని పెంచుతున్నట్లు బ్రిటన్‌ప్రధాని రిషి సునక్ జులైలోనే ప్రకటించారు. దేశంలోఎప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు వేతనాల పెంపుకారణంగా పడేభారాన్ని దీనిద్వారా భర్తీచేయాలనినిర్ణయించినట్లు చెప్పారు. ఉపాధ్యాయులు, పోలీసులు జూనియర్ డాక్టర్లు ఇతర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు ఐదుశాతంనుంచి ఏడుశాతం వరకూ వేతనాలను పెంచాలని స్వతంత్ర రివ్యూకమిటీ సిఫారసులకు తలొగ్గిన సునక్ ఆభారాన్ని విదేశీయులపై వేయాలనినిర్ణయించడంపట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలనుంచి పన్నులరూపంలోవచ్చే సొమ్మును వేతనాలకు ఖర్చుచేయడం తనకు ఇష్టంలేదని అందుకే వీసా ఫీజులను ఇమ్మిగ్రేషన్ హెల్త్ సర్‌ఛార్జిని పెంచాలని నిర్ణయించినట్లు సునక్ తెలిపారు ఈ పెంపుతో బ్రిటన్ ఖజానాకు వందకోట్ల జిబిపిల ఆదాయం సమకూరుతుందన్న అంచనాలున్నాయి.



## ప్రపంచంలోనే అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ యశోభూమి

### మోడీ చేతులమీదుగా ప్రారంభోత్సవం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రపంచంలోనే అతిపెద్ద కన్వెన్షన్ కేంద్రాన్ని న్యూఢిల్లీలో ప్రధానిమోడీ ప్రారంభించారు. సుమారు 5,400కోట్ల భారీ బడ్జెట్‌తోనిర్మించిన తొలిదశ ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రధాని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కేంద్రానికి యశోభూమి అని నామకరణంచేసారు. అంతకుముందు యశోభూమివరకూ చేరుకునేందుకు వీలుగా ఢిల్లీ ఎయిర్‌పోర్టు మెట్రోరైలు ఎక్స్‌టెన్షన్‌ను ప్రధాని ప్రారంభించారు. అదే మెట్రోలో ద్వారక స్టేషన్‌కు చేరుకున్నారు. మెట్రోలోనే అందరితో ప్రయాణించి ముచ్చటించారు. 73వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. ప్రధాన ఆడిటోరియం సహా 15 కన్వెన్షన్‌రూమ్‌లు ఇక్కడ ఉన్నాయి. ఒకగ్రాండ్ బాల్‌రూమ్, 13 సమావేశ మందిరాలుకూడా ఉన్నాయి. దీనికంటే ముందురోజు యశోభూమిని ప్రధానిమెచ్చుకున్నారు. వ్యర్థజలాల శుద్ధికి సంబంధించి గొప్ప ఆధునిక విధానం ఉందని వర్షపునీరుపొదుపుకోసం చర్యలు తీసుకున్న ఈక ఆంప్లెక్స్‌కు గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌నుంచి ప్లాటినమ్ సర్టిఫికేషన్ వచ్చిందని అన్నారు. అంతకుముందు విశ్వకర్మ జయంతి సందర్భంగా చేతివృత్తి పనివారి ఆరాధ్యదైవనం విశ్వకర్మ మహర్షికి ప్రధాని నివాళి అర్పించారు. పాదరక్షల కార్మికులతోముచ్చటించారు.

## చేతివృత్తులను ప్రోత్సహించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

### విశ్వకర్మ పథకం ప్రారంభించిన ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** సాంప్రదాయ వృత్తులనుప్రోత్స హించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పిఎం విశ్వకర్మ పథకం ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం లాంఛనంగా ప్రనారంభించారు. కొత్తగాప్రారంభించిన కన్వెన్షన్ సెంటర్ యశోభూమిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకోసమే తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈపథకానికి రూ.13వేల కోట్లను ప్రభుత్వం ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. పిఎం విశ్వకర్మ యోజన కార్యక్రమం కోసం 13 వేల కోట్లను ఖర్చుచేస్తామని, తద్వారా లక్షలమంది చేతివృత్తుల కళాకారులకు లబ్ధిచేకూరనుందని అన్నారు. జి20 అతిథులకు విశ్వకర్మ కళాకారులు తయారు చేసిన ఆకృతులను అందచేసామని, స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఐఐసిసి కీలక పాత్రపోషిస్తుందని మోడీ పేర్కొన్నారు. సమావేశాల పర్యాటక రంగం విలువ రూ.25 లక్షలకోట్లుగా ఉందని భారత్‌కు ఎన్నో అవకాశాలు న్నాయని, అంతర్జాతీయ స్థాయిలో సదస్సులు, బహుళ ప్రదర్శనలు ఇలాంటి కన్వెన్షన్ సెంటర్లలోనే జరుగుతున్నాయని దేశ రాజధాని కేంద్రంగా ఏర్పాటయిన ఈ కేంద్రం వల్ల పర్యాటకరంగం మరింత వృద్ధిలోకి వస్తుందన్నారు. అలాగే మెట్రోరైళ్లు ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్ లైన్‌నుంచి గంటకు 90 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో యశోభూమికి చేరతాయని, న్యూఢిల్లీ నుంచి యశోభూమి నిర్మించిన ద్వారక సెక్టార్25 స్టేషన్‌కు కేవలం 21 నిమిషాల్లోనే చేరతాయని మోడీ అన్నారు. యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌తో జరిగే సదస్సులు సమావేశాలవల్ల లక్షలాది యువతకు ఉపాధి లభిస్తుందని ప్రధానిపేర్కొన్నారు. కళాకారులు చేతివృత్తులవారు జీఎస్టీ నమోదిత దుకాణాలనుంచే టూల్ కిట్లను కొనుగోలు చేయాలన్నారు. వినాయక చవితి దీపావళి ధంతేరస్ వంటి పండుగలవేళ స్థానిక ఉత్పత్తులనే కొనాలని ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు. ముందు స్థానికతకే ప్రాధాన్యతనివ్వాలని, ఆతర్వా తనే గ్లోబల్‌స్థాయికి వెళ్లాలని మోడీ పిలుపు నిచ్చారు. విశ్వకరమ్మ పథకం ద్వారా ఒబిసి సామాజిక వర్గానికి సంబంధించిన 18 వర్గాలప్రజలకు లబ్ధి చేకూరుతుంది. ఐదేళ్లకాలంలో 13వేల కోట్లు అందుతాయని, వడ్డీరాయితీ తోరుణాలు మంజూరుచేస్తున్న ఈపథకం ద్వారా 30 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. తొలిసంవత్సరం లక్ష వరకూ రుణ సదుపాయం ఉంటుంది. 18 నెలల్లో చెల్లించేవిధంగా ఏర్పాటుచేసారు. ఆ తర్వాత రెండు లక్షలరూపాయలు 30 నెలల పాటు చెల్లించేవిధంగా ఐదు శాతం వడ్డీతో అమలు చేస్తారు. విశ్వకర్మ యోజన అమలుతో వృత్తినైపుణ్యాం మెరుగుపరుచుకోవడం, టూల్‌కిట్ ప్రోత్సాహకం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకంతోపాటు మార్కెటింగ్ మద్దతు కూడా లభిస్తుందని అన్నారు. మొత్తం 18 కులవృత్తుల కార్మికులకు ఈపథకం ప్రయోజనాలు వర్తింపచేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈసందర్భంగా కొందరు చేతివృత్తుల కళాకారులతో మోడీ ముచ్చటించారు. పాదరక్షల తయారీ కార్మికులు, పూలదండల తయారీ, కమ్మరి, కుమ్మరి స్వర్ణకారులతోకూడా ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ సంభాషించి వృత్తిలోని మెళుకువలను అడిగి తెలుసుకున్నారు.



## ఒడిశా సిఎం సోదరి గీతామెహతా కన్నుమూత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రముఖ రచయిత్రి ఒడిశాముఖ్యమంత్రి నవీన్‌పట్నా యక్ పెద్దక్క గీతా మెహతా వయసు మళ్లిన ఆరోగ్య సమస్యలతో ఢిల్లీలోని తన నివాసంలో ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 80 సంవ త్సరాలు. ఆమెకు కుమారుడు ఉన్నాడు. గీతామెహతా భర్త అమెకంటే ముందే కాలంచేసారు. గొప్పరచయిత్రిగా డాక్యుమెంటరీ ఫిలింమేకర్‌గా జర్నలిస్ట్‌గా గీతా సుపరిచితం. 1943లో బిజూపట్నాయక్ దంపతులకు ఆమె ఢిల్లీలో జన్మిం చారు. భారత్‌లోనూ అనంతరం ఉన్నత విద్యను యుకెలోని కేంబ్రిడ్జి యూని వర్సిటీలోనూ పూర్తిచేసారు. కర్మకోలా, స్నేక్ అండ్ లాడార్స్, ఏ రివర్‌సూత్ర, రాజ్‌ది ఎటర్నల్ గణేశ తదితరప్రముఖ రచనలు ఆమెకు మంచిపేరు తెచ్చిపె ట్టాయి. నవీన్ పట్నాయక్‌తో ఆమకు ఆత్మీయ అనుబంధమే ఉంది. ముఖ్య మంత్రిగా నవీన్ పట్నాయక్ ఉన్నందుకు ఒడిశా ప్రజలు అదృష్టవంతులని ఆమె లోగడ భువనేశ్వర్ పర్యటనలో వ్యాఖ్యానించారు. గీతామెహతా మృతి పట్ల ప్రధానిమోడీ సంతాపం వ్యక్తం చేసారు. ప్రముఖరచయిత్రి గీతా మెహతాజీ మరణించడం ఎంతోబాధ కలిగించిందని, ఆమె బహుముఖ వ్యక్తిత్వం, ఆమె మేధస్సు రచన చిత్రనిర్మాణం పట్ల ఆమెకు ఉన్న అందరికీ పరి చయం ప్రకృతి నీటిసంరక్షణ అంటే కూడా ఆమెకు ఇష్టం అని ఈదుఃఖ సమయంలో నా ఆలోచనలు అన్నీ నవీన్‌జీ కుటుంబం చుట్టూనే ఉన్నాయని ఓంశాంతి అని ప్రధాని ట్వీట్‌చేసారు.

## స్కిల్‌డెవలప్‌మెంట్‌పై నిరాధార ఆరోపణలు

### సీమెన్స్ కంపెనీ మాజీ ఎండి సుమన్‌బోస్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** స్కిల్‌డెవలప్‌మెంట్‌కేసు నిరాధారమైనదని సీమెన్స్ కంపెనీ మాజీ ఎండి సుమన్‌బోస్ వెల్లడించారు. ఈప్రాజెక్టు నూరుశాతం విజయవంతం అయిందని దీనితో ఎంతమాత్రం అవినీతి జరగలేదని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు కావడం అనంతర పరిణామాల తర్వాత ఢిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. 2021లోనే ప్రాజెక్టుకు సంబంధించిన శిక్షణ కేంద్రాలను రాష్ట్రప్రభుత్వానికి అప్పగించామని తెలిపారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినపుడు ఐటి అభివృద్ధికోసం రాష్ట్రప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్‌కోసం ముందుకొచ్చిందని, 40ప్రాంతాల్లో 200 ల్యాబ్‌లను ఏర్పాటుచేసామన్నారు. 2021 నాటికి 2.32 లక్షలమంది నైపుణ్యతను సాధించారని, వారికి సర్టిఫికేషన్ ఇవ్వడంతో ఉద్యోగాలుచేస్తున్నారన్నారు. 2021 తర్వాత అనూహ్యపరిణామాలు చోటుచేసుకున్నాయి. గతంలో మెచ్చుకున్న ఎపిఎస్ఎస్‌డిసి ఈ ప్రాజెక్టు బోగస్ అని ఆరోపించింది. ఒక్క కేంద్రాన్ని సందర్శించలేదని ఎక్కడా తనిఖీ చేయకుండా అక్రమాలు జరిగాయంటున్నారు. ఇలా ఎందుకు జరిగిందన్నది పెద్ద మిస్టరీ, ప్రాజెక్టులోఏమాత్రం అవినీతి మనీలాండరింగ్ జరగలేదన్నారు. సీమెన్స్ కంపెనీతో ఎపి స్కిల్ డెవలప్‌మెంట్‌కార్పొరేషన్‌కి మధ్య ఒప్పందంఉందని, అన్నీ అధ్యయనం చేసిన తర్వాతనే ఈప్రాజెక్టు ప్రారంభించామన్నారు. అది విజయవంతం అయిందని, ఒక సాఫ్ట్‌వేర్‌పై యువతకి అవగాహన కల్పించినపుడు దానికి డిమాండ్ పెరుగుతుందని, మార్కె టింగ్‌లో భాగంగానే 90:10 నిష్పత్తికింద ఒప్పందంజరిగిందని, ప్రపంచ వ్యాప్తంగా ఐటి కంపెనీలు ఒప్పందాలు చేసుకుంటున్నాయని, సీమెన్స్‌పై చేస్తున్న ఆరోపణలన్నీ బోగస్ ఇప్పటివరకూ ఒక్క ఆధారం కూడా చూపించలేదన్నారు. ఇదే తరహా ప్రాజెక్టును చాలా రాష్ట్రాల్లో అమలు చేసామని, ఈ వ్యవహారం న్యాయ స్థానాల పరిధిలో ఉన్నందున అన్ని విషయాలు అక్కడే చెపుతామని సుమన్ బోస్ అన్నారు.

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు విజయంతంగా సాగాలి

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా కొనసాగుతాయని ఆశిస్తున్నానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు , రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు సంబంధించిన ఎజెండా అంశాలకు చరి ్చంచేందుకు ఆదివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన ఫ్లోర్ లీడర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నూతన భవనం గజ్‌ద్వార్‌పై జాతీయ జెండానే ఎగురవేసే ప్రత్యేక కార్యక్రమం భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ లోకసభస్పీకర్ ఓంబిర్లా సమక్షంలో జరిగిందని, ఇదీ ఎప్పటికీ గుర్తుండిపోయే చారిత్రక ఘట్టమని ఆయన అభివర్ణించారు.

సీఎం జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకోవడంతో అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి దయాకా శాంతికి ఉచితంగా 16 కోట్ల ఇంజక్షన్ ఇచ్చేందుకు ఢిల్లీ ఎయిమ్స్ ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున చిన్నారికి లక్ష రూపా యలు ఆర్థిక సహాయం, తల్లికి ఉద్యోగం, ఇతరత్రా సాయం అందజేస్తున్నారన్నారు. స్కిల్ స్కాం సూత్రధారి , పాత్రధారి చంద్రబాబేనని , ప్రజాధనం దోచేసిన వాళ్లను జైల్లోకాక మరెక్కడ పెట్టాలని ఆయన ప్రశ్నించారు.

371 కోట్ల ప్రజా ధనం ఎక్కడికి పోయిందని సీఎం జగన్ ప్రశ్నించారని ఆయన తెలిపారు. లేని కంపెనీ ఉన్నట్లు ఫేక్ అగ్రిమెంట్లతో దోపిడికి పాల్పడ్డారని సీఎం జగన్ మండిపడ్డారన్నారు.

అడ్డంగా దొరికిపోయినా అడ్డంగా వాదిస్తున్నారని అన్నారు. మరోవైపు ప్రశ్నిస్తా అన్నవడు ములాఖత్‌లో మిలాఖత్ పొత్తు పెట్టుకున్నారని సీఎం జగన్ అన్నారని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఇదీ ఇలా ఉండగా , రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలకు అధిపతి వినాయకుడి చల్లని చూపు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన అన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-55, మరొకరి మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 55 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,162కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,65,583మంది కోలుకోగా 549 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,030కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,276కి చేరగా, 80,22,447మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,263కి చేరింది. అందులో 68,35,197 మంది కోలుకున్నారు. 72,042మంది మరణించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# చవితి ఉత్సవాలకు ముస్తాబైన చలువ పందిళ్లు



అత్తిలి –సెప్టెంబర్ 17( ప్రభాత వార్త ) వినాయక చవితి పర్వదినం సందర్భంగా అత్తిలి మండలంలో గల వినాయకుని ఆలయాలలోను వాడవాడలా చలువపందిళ్లు నిర్మించారు .అత్తిలి లో గణేష్ చౌక్ పెద్ద వంతెన , మార్కెట్ , తెనుకుల వారి కళ్ళం , రామన్నపేట , గోగులమ్మ పేట , పడవల రేవు వద్ద పెద్ద పందిళ్లు నిర్మించి సుందరంగా అలంకరించారు .వీధివీధినా బాలభక్త సంఘాలవారు గణపతి మండపాలను ఏర్పాటుచేశారు. స్వామి వారికీ పూజలు జరపడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. మేళ తాళాలతో గణపతి విగ్రహాలను ఇతర ప్రాతాలవారు వాహనాలలో తరలిస్తున్నారు.

## కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడమే కాకుండా ఆయనకు రిమాండ్ విధించడాన్ని నిరసిస్తూ పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకుడు మండవ లక్ష్మణరావు, నిట్టా రామ్‌కుమార్, కరణం రాంబాబు, కొత్తూరి సత్తిబాబు, గుమ్మడి రాజారావు, ఏలూరు పవన్‌కుమార్, శీలం రాంబాబు, తోట కృపావరం తదితరులు దీక్షల్లో కూర్చొన్నారు. వారికి పరిమి సత్తిపండు, తూటికుంట రాము, ఆకుమర్తి రామారావు, యాగంటి సుబ్రహ్మణ్యం, గుమ్మడి ప్రసాద్, రాజాన సత్యనారాయణ తదితరులు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, దాసరి శ్యామ్‌చంద్రశేఖ, పెనుమర్తి రామ్‌కుమార్, షేక్ ముస్తఫా, చిట్రోజు తాతాజీ, కన్నా శ్రీదేవి సందర్శించారు.

## చంద్రన్నకు తోడుగా మేము సైతం

### బూరుగుపల్లి ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష



నిడదవోలు సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త) : జాతీయ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు, ముఖ్యమంత్రి సైకో వైఖరి కి నిరసనగా నిడదవోలు పట్టణం పంగిడి రోడ్ కరెంటు సబ్ స్టేషన్ ఎదురుగా వున్న స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహం వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టిన నిడదవోలు తెలుగు దేశం పార్టీ ఇన్ ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషా రావు . ఈ సందర్భంగా పలువులు వక్తలు మాట్లాడుతూ లేనిపోని కథలు అల్లి కేసులు సృష్టించి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని దేశవ్యాప్తంగా దీనికి వ్యతిరేకంగా నిరసనలే నిదర్శనమని అన్నారు .మేము సైతం చంద్రబాబుకు అండగా ఉంటామంటూ సంతకాల సేకరణ మహెూద్యమంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు.. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కొమ్మిన వెంకటేశ్వరరావు , మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కారింకి నాగేశ్వరరావు %ణజమీా% మాజీ చైర్మన్ శ్రీ భూపతిరాజు రవివర్మ నిడదవోలు నియోజకవర్గ సీనియర్ నాయకులు శ్రీ జుజ్జవరపు సూర్య భాస్కరరావు పెరవలి మండల తెలుగు రైతు అధ్యక్షులు శ్రీ సలాది కృష్ణమూర్తి ,నిడదవోలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి శ్రీ బుగ్గే శివ రామకృష్ణ శాస్త్రి , నిడదవోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ వెలగన సూర్యారావు ఉండ్రాజవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ సింహాద్రి రామకృష్ణ పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ అతికాల రామకృష్ణమ్మ (శ్రీను) మరియు నిడదవోలు నియోజవర్గం లోని జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు , యువత , అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు.



అత్తిలి –సెప్టెంబర్ 17( ప్రభాత వార్త ): ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జన్మదినోత్సవం సందర్భంగా మండల బీజేపీ ఆధ్వర్యంలో అత్తిలి శివాలయంలో ప్రత్యేక అర్చనలు చేసారు .మార్కెట్ వద్ద గల బీజేపీ స్తూపం వద్ద కేక్ ను కోసి సంబరాలు జరిపారు .మండల బీజేపీ అధ్యక్షుడు బాలం మహేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకట రెడ్డి స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట త్రిమూర్తులు సన్నిధి సాయికుమార్ , పెరికెల అంజిబాబు కొత్తపల్లి రామరాజు , లంకపల్లి వెంకన్నబాబు , తులసే ప్రసాద్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు .

## 51 పవిత్ర నది జలాలతో చేసిన

### మట్టి గణనాధుల ప్రతిమలు పంపిణీ



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం పట్టణానికి చెందిన కంచర్ల కాశీ విశ్వేశ్వరరావు పుష్ప దంపతులు 18 సంవత్సరాల నుండి భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు విలువనిస్తూ ప్రతి ఒక్కరికి హిందూ ధర్మాన్ని గుర్తు చేస్తూ పర్యావరణ పరిరక్షణ దిశగా వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో వారి చేతులమీదుగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ రాజ్యలక్ష్మి సిరిగినీడి రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కాపు వనిత క్లబ్ రీజనల్ పర్సన్ మాట్లాడుతూ ఈ విధంగా సంస్కృతిని కాపాడుతూ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు 50 ఒక్క నది జలాల నుండి తీసుకువచ్చిన జలాలతో అంకుటిత దీక్షతో ప్రతిమలను తయారు చేసి వితరణ చేస్తున్నందుకు ఆ దంపతులకు చిరు సత్కారం చేశారు ఈ కార్యక్రమంలో నరసాపురం వనిత క్లబ్ ప్రెసిడెంట్ పుష్పాల ఉమామహేశ్వరి సెక్రటరీ బండి నాగ వెంకట స్వర్ణలత ట్రెజరర్ రంగినీడి భరణి తోట భారతి సుంకర రాజకుమారి తోట అరుణ మల్లంపల్లి పద్మావతి తదితర మహిళా మణులు పాల్గొన్నారు





# అగజా ఆనన పద్మార్కమ్....

- గణనాధునికి మట్టి ప్రతిమలతో విశేష పూజలు
- వేల సంఖ్యలో పెరిగిన మట్టి ప్రతిమలు
- చవితి మార్కెట్లు సందడి













వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. మార్కెట్లు సందడిగా కనబడ్డాయి. మట్టి విగ్రహాలను స్వచ్ఛంద సంస్థలు విశేషంగా పంపిణీ చేశారు .భక్తులకు వేలాదిగా మట్టి విగ్రహాలు ఇచ్చారు మార్కెట్లో పువ్వులు కొబ్బరికాయలు కలువలు అధిక ధరకు ఫలికాయి. చవితి సందర్భంగా పట్టణంలో గ్రామాల్లో అనేక పందిళ్ళు వెలిసింది. పిల్లలు చవితి పందిళ్లు వద్ద సందడి చేస్తున్నారు వినాయక చవితి ముఖ్యంగా విద్యార్థులకే మూలం దీంతో వారు పాలవెల్లి నిర్మాణంలో చాలా హడావుడిగా ఉన్నారు మట్టి ప్రతిమలు చేయడానికి పోటీపడ్డారు. **నరసాపురం ...ప్రభాతవార్త**

## అరెస్ట్‌కు నిరసనగా దీక్షలు



నరసాపురం ప్రభాతవార్త : నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పిలుపు మేరకు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా మలేషియా దేశంలో నరసాపురం ప్రాంతీయులు మరియు ఇతర ప్రాంత ప్రవాస ఆంధ్రులు నిరసన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ కనపర్తి, రావి రాందాస్, తెన్నేరు శ్రీనివాసు, ప్రదీప్, నెమలిపురి శ్రీకాంత్ ,జొన్న గడ్డ త్రినాథ్ ,పొత్తూరి శ్రీనివాసరావు, దుగ్గినేని శ్రీనివాస్, సుధాకర్ తెల్ల, రావి కృష్ణ ,అంబటి శ్రీనివాస్,



సోంపల్లి శ్రీనివాస్, మంగయ్య, అలపాటి సాయికృష్ణ ,సుధీర్ ,వెంకట్ మొదలగున వారు పాల్గొన్నారు

## మట్టి ప్రతిమల పంపిణీ – భగవాన్ కు ఎమ్మెల్యే అభినందన



ప్రభాతవార్త. నరసాపురం : వినాయక చవితి సందర్భంగా నరసాపురం పట్టణం బస్టాండ్ ఎదురుగా భగవాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు . పర్యావరణహితము కోరుతూ జర్నలిస్టు భగవాన్ చేపట్టిన కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు అభినందించారు మునిసిపల్



చైర్ పర్సన్ వెంకటరమణ నూలి శ్రీనివాస్ జి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోడీ పుట్టినరోజు వేడుకలు



కామవరపుకోట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త. : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలను ఆదివారం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షులు ఒంటెద్దు యేసు వరప్రసాద్ ఆధ్వర్యంలో జీలకర్రగూడెం లోని రామాలయం వద్ద మోడీ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఎల్ సూర్యనారాయణ రాజు, బాహుబలి రాజు, చెలికాని భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణం హితం కాంక్షించండి- ఎం ఎల్ ఏ రామరాజు



ఉండి సెప్టెంబర్17. ప్రభాత వార్త. ప్రతీ ఒక్కరు పర్యావరణం పట్ల అవగాహన కల్గివుండాలని ఉండి శాసన సభ్యులు మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు అన్నారు. ఆదివారం ఉండి మెయిన్ సెంటర్ లో ఉండి లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ రంగు రంగు విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని అన్నారు. లయిన్స్ క్లబ్ ను ప్రశంసించారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్సులు వేగేశ్న అనంత లక్ష్మి, కన్నెగంటి రుత్ కళ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలుతో పూజ చేసుకోవాలి అన్నారు. క్లబ్ ఉపాధ్యక్షులు గాదిరాజు రంగరాజు మాట్లాడుతూ లయిన్ రుద్రరాజు నరసరాజు ఆర్థిక సౌజన్యంతో ఈ కార్యక్రమంఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్దరాజు సుబ్బరాజు, రుద్రరాజు నరసరాజు, గాదిరాజు వెంకటేశ్వర రాజు, బొండాడ సూర్య బ్రహ్మానందం, వేగేశ్న మహేష్, కూనపరాజు రామ సూరి, బొండాడ కేశవ రావు,వి. సురేష్, సూర్య నారాయణ రాజు, చంటి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 300విగ్రహాలు పంపిణీ చేశారు.

## జాతీయ దివ్యంగుల క్రికెట్ పోటీలకు ముగ్గురు ఎంపిక





అత్తిలి –సెప్టెంబర్ 17( ప్రభాత వార్త ):డిఫరంట్లీ ఏబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సనాతన సంస్థాన్ సంయుక్తంగా నిర్వహించే 3 వ జాతీయ స్థాయి దివ్యంగుల టి 20 క్రికెట్ పోటీలకు జిల్లానుండి ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు రాష్ట్ర క్రికెట్ సంఘ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సూర్యనారాయణ తెలిపారు .ఎం .కిషోర్ బాబు , యూ అఖిలేష్ వర్మ , ఎండి .కాలిష్ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ పోటీలు ఈ నెల 28 నుండి అక్టోబర్ 8 వరకు ఉ దయపూర్ లో జరుగుతాయన్నారు .ఎంపికైన క్రీడాకారులను సంఘ గౌరవాధ్యక్షుడు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు , జిల్లా సంఘ కార్యదర్శి దాసం వెంకట దుర్గారావు అభినందించారు.

## విశ్వకర్మ జెండాను ఆవిష్కరించిన మంత్రి కారుమూరి

అత్తిలి –సెప్టెంబర్ 17( ప్రభాత వార్త ):తణుకు పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా విశ్వకర్మ భగవాన్ జెండా ను రాష్ట్ర పౌరసరఫరా శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు ఆవిష్కరించారు. స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు పొడుగు రామాచారి , సెక్రెటరీ గొల్తి హరికృష్ణ ప్రసాద్ , కోశాధికారి కొమ్మోజూరామకృష్ణ , ఆలయ కమిటీ చైర్మన్ ధవలేశ్వరపు సుబ్బారావు రీసుకన్నయ్య . పూడి వెంకట ఆనంద్ అనుపోజు జగన్నాథం తమరి శివకుమార్. టేకు రాజు , అనుపోజు నాగు, ఉప్పరపల్లి బాలు, పేరూరి మోహన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జనసేన చే అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికీ సహాయం.



అత్తిలి –సెప్టెంబర్ 17( ప్రభాత వార్త ): రేలంగి గ్రామంలో అనారోగ్యం తో బాధ పడుతున్న వ్యక్తికీ జనసేన తరపున 2 లక్షలు ఆర్థిక సహాయం చేసారు .గ్రామానికి చెందిన జనసైనికుడు కచ్చేటి ఆంజనేయులు కి గత రెండు మూడు నెలల నుండి పేగు సంబంధించి అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. విజయవాడ కామినేని హాస్పిటల్ లో చికిత్స చేయించుకోగా 15 లక్షలు వరకు ఖర్చు చేశారు. . జబ్బు నయం కాకపోగా మరో ఆపరేషన్ చెయ్యాలని డాక్టర్లు చెప్పారు . ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న అతనికి జనసేన సోషల్ మీడియా ద్వారా జనసైనికులు, వీరమహిళలు లక్ష రూపాయల వరకు సేకరించి అతని అకౌంట్ లో జమచేశారు. అదేవిధంగా యూ ఎస్ ఎన్నార్ ఐ జనసైనికులు సుమారు 1 లక్ష రూపాయలు జనసేన రాష్ట్ర నాయకులు మల్లినీడి బాబీ , తణుకు ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ద్వారా బాధితుడి కి సహాయం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కష్టాల్లో ఉన్న సాటి జనసైనికుడికి సహాయం చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యుల చూసుకునే పార్టీ దేశంలో ఒక్క జనసేన పార్టీ యే అని అన్నారు. జనసేన పార్టీ కి కార్యకర్తలే బలం అని అన్నారు. జనసైనికుడు ని ఆదుకోవడానికి తమవంతు సహాయం చేసిన యూఎస్ ఎన్నార్ ఐ టీం ని అభినందించారు. ఈ సందర్భంగా ధన సహాయానికి సహకరించిన ఎంపిటిసి లు ఆరేటి వాసు , తాతపూడి రాంబాబు లను అభినందించారు. ఇరగవరం మండల అధ్యక్షులు ఆకేటి కాశి ,రేలంగి గ్రామ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. .

# తణుకు లో 5 వ రోజు రిలే దీక్షలు

అత్తిలి –సెప్టెంబర్ 17( ప్రభాత వార్త ):స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా కనీసం నంద్యాల బస వద్ద చంద్రబాబు అక్రంగా అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్ కు రిమాండ్ తరలించడాన్ని నిరసిస్తూ దీక్షలో పాల్గొన్న నియోజకవర్గ తెలుగు యువత, టిఎన్ ఎస్సెఫ్ నాయకులు 5వ రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దొమ్మేటి సుధాకర్, తణుకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ వారికి నల్ల కండువా కప్పి దీక్షలు ప్రారంభించారు. అనతరం కలగర వెంకటకృష్ణ గారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని అక్రమ కేసులో రిమాండ్ కు పంపి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వం చేస్తున్నటువంటి చర్యలకు నిరసనగా తణుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు కి అండగా బాబు తోనే మేము అనే నినాదంతో రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. సాయంత్రం దీక్షను తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, మంత్రి రావు బాబు నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకట సుధాకర్, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగడం వెంకటకృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు తోట నాగేంద్ర, తణుకు మండల తెలుగు యువత అధ్యక్షులు దేవుళ్ళ మోహన్, అత్తిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోలిశెట్టి చందు, ఇరగవరం మండల తెలుగు యువత అధ్యక్షులు గూడూరు నాగరాజు మరియు తణుకు నియోజకవర్గం అధ్యక్షులు చంద్రు దానేష్ ,పులిగోరు రాజేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతి తీసుకోండి

చాట్రాయి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : గణేష్ మండపాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులందరూ పోలీసు వారు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని నూజివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ అంకబాబు చెప్పారు. చాట్రాయి పోలీస్ స్టేషన్లో మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామాల్లో ఎన్ని విగ్రహాలు పెట్టుకున్న అభ్యంతరం లేదని అయితే ముందుగా పోలీసు అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. అనుమతి తీసుకునే దరఖాస్తులో ఎన్ని రోజులు పూజలు నిర్వహించేది, ఎక్కడ నిమజ్జనం చేసేది, జరపదలచిన సాంస్కృతిక కార్యక్రమాలు అన్ని వివరాలు స్పష్టంగా తెలియజేయాలని ఆయన చెప్పారు. నిమజ్జనం సమయంలో కూడా కమిటీ పూర్తి జాగ్రత్తలు పాటించాలని మద్యం సేవించి అనవసరమైన గొడవలకు పాల్పడవద్దని పూర్తిస్థాయిలో కమిటీ బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. గణేష్ పూజ అనేది భక్తి మార్గంలో చేయాల్సిన అవసరం ఉందని అసభ్యకరమైన కార్యక్రమాలు నిర్వహించరాదని చెప్పారు. పోలీసు వారు అనుమతి వెంటనే ఇస్తారని నిత్యం పోలీసు పహరా ఉంటుందని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని కొలుచుకోవాలని అని తెలిపారు. భక్తిశ్రద్ధలతో చేయాల్సిన కార్యక్రమాన్ని రూటు మార్చి అబాసపాలు కాకూడదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి ఎస్ఐ సిహెచ్ స్వామి, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం



పెనుమంట్ర, సెప్టెంబర్–17, ప్రభాతవార్త: మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం పర్యావరణన్ని కాపాడుదాం అంటూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. మండలంలో మార్టేరు లో మట్టి వినాయక విగ్రహాలు తయారీ ప్రదర్శన సుమారు వందమంది విద్యార్థిని విద్యార్థులచే ఘనంగా జరిగింది ముఖ్యఅతిథిగా ఏ మనోహర్ రావు ప్రొఫెసర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ ఇంజనీర్ వారు మాట్లాడుతూ సంప్రదాయ పద్ధతిలో మన ప్రాచీన పండుగలు ప్రజల్లో అవగాహన చైతన్యాన్ని కలిగించి రసాయనాలు సింథటిక్ రంగులు వాడని మట్టి వినాయక విగ్రహాలు మాత్రమే వాడాలని అన్నారు మరో ముఖ్య అతిథి పెనుమంట్ర మండల జడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిని వేణుబాబు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు పర్యావరణాన్ని ,నీటి కాలుష్యం గాలి కాలుష్యం జీవవైవిధ్య నిర్వహణ, సహజ వనరుల రక్షణ కు స్వచ్ఛంద సేవా సంస్థలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిపుణులుగా యోగా మాస్టర్ పడాల రామచంద్రా రెడ్డి , డ్రాయింగ్ మాస్టర్ హర్షద్ లు వ్యవహరించారు. మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీల్లో ప్రథమ బహుమతి కాయల హర్షిని, రెండో బహుమతి మండా సాత్విక, మూడో బహుమతి బొక్క బాల భార్గవి గెలుపొందారు. విద్యార్థిని విద్యార్థులును అందరూ అభినందించారు. అందరు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, సెక్రెటరీ బండి ప్రసాద్ ట్రెజరర్ మురళీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, చైర్మన్ చిర్ల సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు రేవంత్ సాయి, చదువుల నరేంద్ర, చిర్ల వంశి, మాజీ అధ్యక్షులు కడలి సుబ్రహ్మణ్యం, శిరం విశ్వనాదం, కర్రి వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి 100 కోట్లు



నిడదవోలు సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త) : 16వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసిన అధికారులు ప్రజాప్రతినిధులకు నాయకులు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి 100 కోట్లు ప్రకటించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాలలో వివిధ వర్గాలకు ప్రభుత్వం అందించే పథకాల ద్వారా 1300 కోట్ల రూపాయలు అందించామని 650 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలిపారు. దీంట్లో 125 కోట్లతో రహదారుల నిర్మాణం మరో 16 కోట్లతో రహదారుల నిర్మాణం టెండర్ల దశలో ఉన్నదని ఆయన తెలిపారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, పీహెచ్సీ, నాడు నేడు లో పాఠశాలల ఆధునికరణ పెద్దయత్తును నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు అడగగానే స్పందించి నిడదవోలులో చినకాసి రేవులో వంతెన నిర్మాణానికి 4.65 కోట్లు విజ్జేశ్వరం నుండి సిద్ధాంతం ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి 66 కోట్లు, నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా ఆధునికరించేందుకు 19 కోట్లు, ఆర్టిసి బస్సు డిపో నిర్మాణానికి 6 కోట్లు, నిడదవోలులోని బీసీ కమ్యూనిటీ హాల్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ షాదీ ఖానాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి బహిరంగ సభలోనే ప్రకటించి ప్రజల మన్ననలు పొందారని ఆయన అన్నారు. పార్టీలకతీతంగా ఇంటింటికి సర్వే నిర్వహించి అందరికీ నివాస స్థలాలు అందించిన ఘనత తమదేనని అన్నారు . ఇంతటి అభివృద్ధి ఫలాలు అందించిన జగనన్నకు ప్రతి ఒక్కరు తోడుగా ఉండాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్ ఎలగాటి బాలరాజు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ వజీరుద్దీన్,, నాయకులు గాజుల రంగారావు, ఐనీడి పల్లారావు, గంగుల గోపి యాదవ్, పోలయ్య పలువురు కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 17....లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో ఉన్న శ్రీ అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో మన భారత ప్రధాన మంత్రి గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా గోత్రనామ పూజ జరిపించడం జరిగినది ఈ పూజ కార్యక్రమంలో లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్రా వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# జంగారెడ్డిగూడెంలో విశ్వకర్మ జయంతి




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. లోకం సుభీక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ హెూమం జరిపారు. మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి గురునాథరావు, మాజీ ఎంపీపీ కొండపల్లి కేశుబాబు, మాజీ సర్పంచ్ మండవల్లి సోంబాబు, పట్టణ కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల గంగాధర్, నాయకులు మేడవరపు విద్యాసాగర్, సీఐ రాజేష్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాస్, మంగిన చందు, మాజీ ఎమ్పీటీసీ చిట్రోజు తాతాజీ, అనన్య చిత్రం డైరెక్టర్ బి.ప్రసాద్‌రాజు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి జుత్తాడ గణేష్, కోశాధికారి కొండపర్తి గణేష్, సలహాదారుడు వాడపల్లి శ్రీనివాస్, మేడిది సత్తిబాబు, పట్నాల రాంబాబు, షేక్ ముస్తాక్, స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ మండల అధ్యక్షునిగా కొఠారి మోహన్....



లింగపాలెం ప్రభాత వార్తా సెప్టెంబర్ 17....లింగపాలెం మండల వైసీపీ అధ్యక్షునిగా కొఠారి మోహన్ ను ఆ పార్టీ కేంద్ర కమిటీ ఎంపిక చేసింది టి సి హెచ్ ఆర్ పాలెం గ్రామానికి చెందిన మోహన్ ను జిల్లా కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి అధ్యక్షునిగా గతంలో నియమించి దీనిపై కొంత సందిగ్ధత ఉన్నప్పటికీ ఇప్పుడు కేంద్ర కమిటీ అధ్యక్షునిగా నియమించటంతో సందిగ్ధం వీడింది ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా నియమించిన మోహన్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తలపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని అందరినీ కలుపుకొని పార్టీని బలోపే చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు

### షాదీ ఖానా అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం



నిడదవోలు సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త) : నిడదవోలు లో జరిగిన బహిరంగ సభకు విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిడదవోలు ముస్లిం షాదీ ఖానా అభివృద్ధి కి నిధులు మంజూరు చేయడం పట్ల జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ వజీరుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి,షాదీ ఖానా కు నిధులు మంజూరుకు కృషి చేసిన శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు గారికి మైనార్టీ సెల్ తరుపున,ముస్లిం మైనారిటీల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొత్తపల్లి సుప్రియ, షాకిరా బేగం,అహ్మదున్నీసా బేగం,వైస్సార్సీపీ నాయకులు ఫయాజ్, అప్సర్ జానీ బేగ్,అబ్దుల్ రెహ్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు..

## కుందుల నాయకత్వంలో సామూహిక రిలే నిరాహార దీక్ష



నిడదవోలు సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త) : జాతీయ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ కు నిరసనగా నియోజకవర్గంలో సామూహిక నిరాహార దీక్షలు చెయ్యాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు మద్దుకూరి శ్రీనివాస్ గారి ఇంటి దగ్గర నిడదవోలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ మరియు టీడీపీ జనసేన నాయకులు,కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభిమానులు శిబిరానికి తరలివచ్చి చంద్రబాబుకు తమ సంఘీభావం తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రియా సౌజన్య దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సమిశ్ర గూడెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు మద్దుకూరి శ్రీనివాస్ , వాకలపూడి వెంకట రత్నం, గజ్జరపు శ్రీనివాస్,నిడదవోలు పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పేరూరి సాయిబాబా, పట్టణ మాజీ తెలుగు యువత అధ్యక్షులు .లాల్ బహదూర్ బాబు, నిడదవోలు నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంబటి వెంకట రమణ, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తులా చిన బాబు, జనసేన నాయకులు ఆకుల నాగేశ్వరరావు , కాకర్ల నాని,మాజీ కౌన్సిలర్ కైకరపు సత్యనారాయణ , టీడీపీ నాయకులు బూరుగుపల్లి సత్యనారాయణ,గుడ్ల బుజ్జి, సునీల్ ఇంకా నియోజక వర్గం లో పలు గ్రామాల టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు.

# మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



వీరవాసరం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17: వినాయక చవితి సందర్భంగా వీరవాసరం యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ కాపు క్లబ్ గవర్నర్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్ పంపిణీ ప్రారంభించారు. సంజయ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు రసాయనాలు లేని ప్రకృతిలోని మట్టితో తయారు చేసిన విగ్రహాలు వాడాలన్నారు. సుమారు 1500 విగ్రహాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాపు క్లబ్ ప్రెసిడెంట్ గుండా రామకృష్ణ , వనిత క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ బృందావన లక్ష్మీ కళ్యాణి, పోకల రాము, బృందావనం నాగేంద్ర, యర్రం శెట్టి సీనయ్య, మొఖమట్ల దుర్గాప్రసాద్, కుంచె వేణు నాగమణి, గుండావెంకటరమణ, మరియు పాలకొల్లు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



పాలకొల్లు పట్టణంలో తెలుగుదేశం జనసేన నిరాహార దీక్షలు ప్రభాతవార్త పాలకొల్లు

# టీడీపీ, జనసేన సంతకాల సేకరణ



అత్తిలి –సెప్టెంబర్ 17( ప్రభాత వార్త ):అత్తిలి పెద్ద వంతెనవద్ద తెలుగుదేశం , జనసేన పార్టీలు సంయుక్తంగా బాబుతో మేము కార్యక్రమాన్ని నిర్వహించారు .మాజీ శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధా కృష్ణ ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు .మండల టీడీపీ అధ్యక్షుడు అనాల ఆదినారాయణ ఇతర తెలుగుదేశం నాయకులు , జనసేన నాయకుడు దిరిశాల వెంకట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## నాగేశ్వరరావును పరామర్శించిన ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు దల్లి నాగేశ్వరరావు (మెంబర్ నాగేశ్వరరావు)ను ఆదివారం చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పరామర్శించారు. ఆయనను గత రెండ్రోజుల నుంచి అనారోగ్యానికి గురి కావడంతో ఆయను ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్ళి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# లక్కవరంలో పెన్షన్లు పంపిణీ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మండలంలోని లక్కవరంలో ఆదివారం ఆయన నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొడమ జ్యోతి, సర్పంచ్ గెల్లా వెంకటరమణ, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, గురజాల పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## అవ్వతాతలకు అండగా నిలుస్తున్న సీఎం జగన్

నిడమర్రు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : కుల, మత, రాజకీయ పార్టీలకతీతంగా అర్హులందరికీ సీఎం జగన్మోహన్‌రెడ్డి పింఛన్ కల్పించి అవ్వతాతలకు అండగా నిలుస్తున్నారని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. ఆదివారం మండలంలోని బువ్వనపల్లి క్యాంపు కార్యాలయంలో నూతనంగా మంజూరైన 417 పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే పింఛన్ మంజూరయ్యేదని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో ఆ పరిస్థితికి స్వస్తి పలికి అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నిలబెట్టుకుని అనతికాలంలోనే



మంచి ముఖ్యమంత్రిగా జగన్ పేరు తెచ్చుకున్నారన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.


## మందలపర్రు వాసులకు ట్యాంకర్‌తో మంచినీటి సరఫరా

నిడమర్రు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : మండలంలోని మందలపర్రు గ్రామ ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు లక్ష్మీనారాయణ ఫౌండేషన్ మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందలపర్రు గ్రామ జనసేన అధ్యక్షుడు బుడితి శ్రీను, మదునూరి ఏసు, ఇందుకూరి కరుణ, ముదునూరి కృష్ణ, దుర్గాప్రసాద్, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.



## జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదగా సత్యహరికి
## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

పెనుమంట్ర, సెప్టెంబర్-17, ప్రభాతవార్త: ఈయుకలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రయివేట్ పాఠశాలల అసోసియేషన్ (అపుస్మా) వారు గురు పూజోత్సవాన్ని పురస్కరించుకుని ఆచంట జోన్ పెనుమంట్ర మండలంలోని మార్టేరు వివేకానంద స్కూల్ ఉ పాధ్యాయుడిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ వెంకట రమణ చేతుల మీదుగా విస్సాప్రగడ సత్యహరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రదానం చేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట జోన్ ప్రయివేట్ స్కూళ్ళ యాజమాన్యాలతో పాటు వివేకానంద స్కూల్ సెక్రటరీ ఈదర కరస్పాండెంట్ గుడిమెట్ల రామారెడ్డి, డైరెక్టర్ కోనాల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని సన్మాన



గ్రహీత విస్సాప్రగడ సత్యహరిని అభినందించారు.

## టిడిపి యువ నాయకులుమన్నా చర్చిలో ప్రార్థనలు

లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 17..... మండలం లింగపాలెం ప్రధాన సెంటర్ లో ఉన్న మన్నా చర్చిలో చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సొంగ.రోషన్ కుమార్ , తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు విడుదల కావాలని,అలాగే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆధారాలు లేకపోయినా, అక్రమంగా అరెస్ట్ చేసారని, ఆయన త్వరలోనే మచ్చలేని చంద్రుడులా తిరిగి వస్తారని అందుకోసం మీరందరూ ఆ దేవుడి దీవెన వేడుకోవాలని కోరుతున్నాని అన్నారు. అనంతరం లిరోషన్ కుమార్ గారికి ,మన్నా చర్చ్ పాస్టర్



ఎమ్. విజయ్ కుమార్ గారు ప్రార్థన చేసి దీవెన ఆశీర్వాదాలు అందించారు

## మానవత ఆధ్వర్యాన మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఆదివారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. మానవత జిల్లా కన్వీనర్ త్రిపుర రమేష్ ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు మేఘన, దిలీప్ సూర్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవత రీజనల్ చైర్మన్ దల్లి అంజనేయరెడ్డి, సెక్రటరీ, గద్దె సత్యనారాయణ, ఈసీ సభ్యులు, రఘురామ్, పోలీసు ఉద్యోగి ప్రసాద్, తిరుపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు విడుదల కోరుతూ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

కామవరపు కోట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల కోరుతూ ఆదేవిధంగా సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కామవరపుకోట శివారు పాతూరు చర్చిలో మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీ రామకృష్ణ మాట్లాడుతూ కక్షపూరిత రాజకీయాలతోనే చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేశారన్నారు. ఆడమిల్లిలో సర్పంచ్ గూడపాటి కేశవరావు, తాడిచర్లలో సర్పంచ్ పసుమర్తి పార్థసారథి, గుంటుపల్లి లో సర్పంచ్ గోళ్ల దాసు ల ఆధ్వర్యంలో, అదేవిధంగా మండలంలోని పలు చర్చిలలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ గంట సుధీర్ బాబు, మద్ది పోటి నాగ గోగేశ్వరరావు, జాలపర్తి రాంబాబు, దాస్ దివాకర్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ అధ్యక్షులుగా గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి నియామకం

పెనుమంట్ర, సెప్టెంబర్-17, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు రోటరీ క్లబ్ అధ్యక్షులుగా గుడిమెట్లలక్ష్మణ్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగించడానికి క్లబ్ కి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కమిటీ అధ్యక్షులుగా గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, కార్యదర్శిగా చింతా ధర్మ వీరనారాయణ రెడ్డి, ట్రెజరర్ గా బుట్ట రత్తయ్య మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. నేటి నుండి సంవత్సరం పాటు ఈ కమిటీ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి ముందుకు వెళ్ళ తుందని తెలిపారు. రోటరీ క్లబ్ కి పూర్వవైభవాన్ని తీసుకొచ్చేలా



ప్రత్యేక కృషి చేస్తామని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో గతంలో పని చేసిన రోటరీ అధ్యక్షులు సెక్రటరీలు, ట్రెజరీలు, రోటరీ సభ్యులు నూతనంగా పలు సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపు నిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని జంగారెడ్డిగూడెం మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కేదారేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని తాడువాయి జిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలో ఆదివారం సర్పంచ్ యర్రమల సత్యవతి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. పలువురు గ్రామప్రముఖులు మొక్కలు నాటిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మానవత మండల కార్యదర్శి గద్దె సత్యనారాయణ, ఇమ్మంది మాధవరావు, ఆర్.రాంబాబు, రీజనల్ చైర్మన్ దల్లి అంజనేయరెడ్డి, జిల్లా కన్వీనర్ త్రిపుర సుందర, ఆకుల ధర్మరాజు, గంధం గోపాలకృష్ణ, ఎలికె తాతారావు, ఉప సర్పంచ్ కోడవటి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణ, కనకళ్ళ



ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణానికి మట్టి వినాయక ప్రతిమలు మొక్కలు పంపిణీ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా పర్యావరణ హిత మట్టి వినాయక ప్రతిమతో పాటు పచ్చదనం వ్యాప్తికి మొక్కను జ్ఞప్తిగా తమ వంతు సమాజానికి సూర్య ఎంటర్ ప్రైజెస్ అధినేత చావర్తి శ్రీరాములు చేస్తున్న కృషిని పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్‌సెల్ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు కొనియాడారు. ఆదివారం స్థానిక ఏలూరు రోడ్డులోనిసూర్య ఎంటర్ ప్రైజెస్ షాపింగ్ మహల్ వద్ద చావర్తి శ్రీరాములు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. మరో ముఖ్య అతిథి మల్లాది సీతారామారావు (ఎంఎస్ఆర్) నేరేడు మొక్కలను పంపిణీ చేశారు. ఎంఎస్ఆర్ మాట్లాడుతూ వినాయక చవితి శాస్త్రోక్తంగా జరుపుకునే ప్రక్రియలో



పార్థివ గణపతి ప్రధానమైందని, ఈ దిశగా శ్రీరాములు చూపుతున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని గత పదేళ్ళుగా సూర్య ఎంటర్ ప్రైజెస్ నుంచి సమాజానికి తమ వంతుగా పర్యావరణ హిత మట్టి గణపతి ప్రతిమలు, పచ్చదనం కోసం మొక్కను పంపిణీ చేస్తూ ఈ ఏడాది నేరేడు మొక్కను అందిస్తున్నట్లు చావర్తి శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పూర్వాధ్యక్షుడు దాకారపు కృష్ణ, పీవీ.కృష్ణారావు, కేవీఎస్.ధనకుమార్, వెలివెల పెద్దిరాజు, చల్లారి మాణిక్యాలరావు, చావర్తి శ్రీరాములు కుమారుడు మనోజ్, వారి కుటుంబ సభ్యులు, సూర్య ఎంటర్ ప్రైజెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పలువురు చావర్తి శ్రీరాములు స్ఫూర్తిని, సేవా తత్పరతను ప్రశంసించారు.

## ప్రధాని నరేంద్రమోడీ జన్మదినోత్సవ వేడుక

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక అశ్వారావుపేట రోడ్డులోని శ్రీవినాయక స్వామివారి ఆలయంలో మోడీ పేరున బీజేపీ నాయకులు అర్చన చేయించారు. మోడీకి ఆయురారోగ్యాలు ప్రసాదించి మరో సారి ప్రధానమంత్రిగా బీజేపీకి అవకాశం ఇవ్వాలని భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లాది సీతారామారావు (ఎంఎస్ఆర్) జిల్లా ఉపాధ్యక్షుడు వేమూరి శ్రీనివాసరావు, మీసాపాటి రామలక్ష్మి, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ కొప్పాక శ్రీనివాసరావు, దాసు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## చంద్రబాబుపై అక్రమ కేసులు రద్దు చేయాలని చర్చిలో ప్రార్థనలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని జంగారెడ్డిగూడెంలోని సీఎస్ఐ చర్చిలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు, జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్‌కుమార్, టీడీపీ సీనియర్ నాయకుడు పరిమి సత్తిపండు, నారా లోకేష్ సేవా సమితి అధ్యక్షుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ఆకుమర్తి రామారావు, మండల రైతు అధ్యక్షుడు ఎలికె ప్రసాద్, నారా లోకేష్ ఫౌండేషన్ జిల్లా అధికార ప్రతినిధి అన్నపురెడ్డి గంగాధరరావు, మాజీ జెడ్పీటీసీ శీలం రామచంద్రరావు, ఘంటా రామారావు, మద్దిపాటి ఉదయ్, కన్నా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర కళాశాలలో మట్టి వినాయక విగ్రహ పంపిణీ

ప్రభాతవార్త నర్సాపురం : నరసాపురం మండలం సీతారామపురం గ్రామంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బొమ్ము రామకృష్ణ మాట్లాడుతూ బీటెక్ చదువుతున్న విద్యార్థులు సామాజిక స్పృహతో పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాలు స్వయంగా తయారు చేసి తోటి విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయం అన్నారు కళాశాల చైర్మన్ కొండవీటి సత్యనారాయణ, ట్రెజరర్ కెవి స్వామి, డైరెక్టర్ వి శ్రీహరి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి గోపీచంద్ విద్యార్థులను అభినందించారు విద్యార్థిని, విద్యార్థుల యొక్క కళాత్మకతను, సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను అందరికీ పంపిణీ చేశారు

## ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



జీలుగుమిల్లి, సెప్టెంబర్-17, ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 73వ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రం జీలుగుమిల్లిలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జీలుగుమిల్లి జగదాంబ ఆలయంలో మోడీ పేరుమీద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పాలు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బాట్లాల ప్రసాద్ మాట్లాడుతూ మన భారతదేశానికి మంచి పరిపాలన అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం అభినందనీయం అన్నారు. మండల బిజెపి అధ్యక్షుడు కొండపల్లి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామి దేశంగా ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. దేశానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన వ్యక్తి నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఆయన ఎప్పుడు ఆయురారోగ్యాలతో వుండాలని మళ్లీ వచ్చే ఎన్నికల్లో కూడా ఆయనను గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కక్కిరాల గోపాలరావు, ఈద శ్రీనివాసరావు, పులగం వెంకట సుబ్బారెడ్డి, రాము, కోలా లక్ష్మణ్, గంధం గోతియ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ఆదరణ సంస్థ సేవలు ఆదర్శనీయం - ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు



పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలను పూజలో వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఆదివారం నరసాపురం బస్టాండ్ సెంటర్లో ఆదరణ ఫౌండేషన్ చైర్మన్ బొడ్డు కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసాదరాజు పాల్గొని మాట్లాడారు. మన కుటుంబాన్ని ఎలా కాపాడుకుంటున్నామో అదే విధంగా సమాజంలో పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల పర్యావరణం పరిరక్షింపబడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. నేటి సమాజంలో చాలామంది సౌకర్యవంతమైన జీవనానికి అలవాటుపడి ప్లాస్టిక్ సంచులను, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ను ఎక్కువ వినియోగిస్తున్నారని, దాని వల్ల వాతావరణ కాలుష్యం, జల కాలుష్యం ఎక్కువగా ఏర్పడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన వినాయకుని ప్రతిమలనే పూజించాలని అన్నారు. ఆదరణ స్వచ్ఛంద సంస్థ సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. మరో ముఖ్య అతిథులు మున్సిపల్ వైస్ చైర్మన్ బర్రె శ్రీ వెంకట రమణ జయరాజు, ఏఎంసి చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, బిజెబీఎస్ మహిళా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, కాలుష్యం అధికంగా ఉండి అనారోగ్య వాతావరణం పెరిగిపోతుందన్నారు. పర్యావరణ సమతౌల్యానికి ప్రజలు కృషి చేయాలన్నారు. వినాయక చవితి పురస్కరించుకుని మట్టితో చేసిన వినాయకుని విగ్రహాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. ఆదరణ ఫౌండేషన్ చైర్మన్ బొడ్డు కృష్ణ భగవాన్, ప్రధాన కార్యదర్శి గంధం శ్రీ రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముద్ర గళ్ళ బాబులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుంచి ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజానికి ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించామని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు, వైస్ పర్సన్ శ్రీ వెంకటరమణ, గుబ్బల రాధాకృష్ణ, నూలి శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉంగుటూరులో వినాయకుని మట్టి ప్రతిమలు పంపిణీ



నిడమర్రు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉంగుటూరులో వెలుగు స్వచ్ఛంద సంస్థ డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో వినాయకుని మట్టి ప్రతిమలను ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు కాకుండా మట్టి వినాయక విగ్రహాలనే వాడాలని పిలుపు పలికారు. వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వఖర్మ భగవాన్ జయంతి వేడుకలు



కామవరపు కోట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను ఆదివారం కామవరపుకోటలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కామవరపు కోటలోని విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయం వద్ద విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, స్థానిక పెద్దలను ఘనంగా సత్కరించారు. విశ్వకర్మ భగవాన్ చిత్రపటంతో కామవరపుకోటలో భారీ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీపాద త్రినాథ్ చారి, ముగడ బ్రహ్మాజీ, కుందవరపు రామబ్రహ్మం, చింతపల్లి సత్యనారాయణ, కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబు మృతి మీడియాకు తీరని లోటు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : సీనియర్ జర్నలిస్ట్ కకాని సాయిబాబు మృతి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగానికి తీరని లోటని, ఆయన ఎన్నో కథనాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరించారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెంలో ఆదివారం స్వర్గీయ కకాని సాయిబాబు మృతి సంస్మరణ సభ నిర్వహించారు. తొలుత సాయిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సాయిబాబు కుమారులైన మల్లికార్జున్, కౌన్సిలర్ కకాని వాసు, వారి



కుటుంబ సభ్యులను పరామర్శించారు. కకాని వాసుకు వైసీపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి - చిన్న, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జోగి, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, గురజాల పార్థసారథి, కొఠాలా ప్రసాద్, వీరంకి సత్యనారాయణ, పండు జగదీష్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, పలు పార్టీల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు మీడియా ప్రతినిధులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు, రోటరీ పూర్వాధ్యక్షుడు దాకారపు కృష్ణ, గూడపాటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మడత పెట్టే పాలవెల్లులు







**రానున్నవన్నీ పండగలే!** మండపాలను సిద్ధం చేసుకోవడానికే ఎక్కువ సమయం పడుతుంది కదూ! వినాయక చవితి వస్తోంది పాలవెల్లి తప్పనిసరి. దాన్ని అమర్చడానికి ఇబ్బందులు పడుతుంటాం. ఈ సమస్యల్లేకుండా రెడీమేడ్ మండపాలు వస్తున్నాయి. కొన్నింటిని పూజయ్యాక ఇలా మడత పెట్టేయొచ్చు. మరొకిన్నంటిని చక్కగా విడదీసి, దాచేసుకోవచు . అవసరమైన ప్పుడు బిగించుకుంటే సరిపోతుంది. పండగల వేళ పని సులువు చేస్తూ భలేగున్నాయి కదూ. కావాలనుకుంటే ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. ❑

**అమ్మయిలకి నెలసరి మొదలైనప్పటి నుంచీ బోలెడు సందేహాలు. తల్లిని అడగడానికేమో మెహమాటం. దాంతో  నెట్‌లో సమాచారం వెదుకుతోంది. ఇలాంటి సందర్భం ప్రతి టీనేజ్ అమ్మాయికి ఎదురవుతుంది. ఆడపిల్లల సందేహాలను అమ్మే తీర్చాలి. ఆ స్వేచ్ఛను వారికి ఇవ్వాలంటున్నారు మానసిక నిపుణులు.**

# అమ్మే తీర్చాలి..

**ప్రేమగా...** ఎదిగే క్రమంలో ఆగపిల్లకు శరీరంలో కలిగే మార్పులను తల్లి ఎప్పటికప్పుడు చెప్పాలి. టీనేజ్‌లోకి అడుగుపెట్టడం నుంచి హార్మోన్ల మార్పుల వరకు వివరించాలి. చదువుకునే వయసులో ఇలాంటి విషయాలెందుకని భావించొద్దు. అలా చేస్తే వారి భవిష్యత్తుకు ఆటంకంగా మారే ప్రమాదం ఉంది. ఆడపిల్లగా నాకే శరీరంలో ఇన్ని మార్పులెందుకు అని భావించే ఆడపిల్లలకు ఇది ప్రకృతి సిద్ధమైందని అర్థమయ్యేలా చెప్పే బాధ్యత తల్లిదే. ప్రేమగా, మృదువుగా వివరిస్తే పిల్లలకు తమ శరీరం గురించి తెలుసుకునే అవకాశం ఉంటుంది. నెలసరిలో వచ్చే నొప్పివంటి అసౌకర్యాలను ఎదుర్కోవడానికి వారు సిద్ధపడతారు.



**తప్పించుకోవద్దు. ..** పిల్లలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి కొందరు తల్లులు తప్పించు కోవడా నికి ప్రయత్నిస్తారు. ఇది చాలా తప్పు. ఏ అంశమైనా వారు అడిగినప్పుడు పూర్తిగా వివరించాలి. అలాకాకుండా 'అలాంటి సందేహాలు అడగొద్దు తప్పు. ఇంకెప్పుడూ ఇలా మాట్లాడకు' అని ఆదిలోనే ఆపేస్తే, వారు అయోమయంలోకి జారిపోతారు. మనసునిండా ఎన్నో ప్రశ్నలున్నా.. పైకి అడగలేక లోలోపల సతమతమవుతారు. అది వారి కెరీర్‌పైనా ప్రభావం చూపుతుంది. అందుకే అప్పుడే వారి సందేహాలకు సమాధానా లను చెబితే చిన్నారి మనసు తేలికవుతుంది.

**వాస్తవం ...**

నెలసరి ప్రారంభమవడం, ఆ సమయంలో శరీరంలో జరిగే మార్పులు, వ్యక్తిగత శుభ్రత.. ఇలా అన్నింటి గరించివిడమరచి చెప్పాలి. యుక్తవయసులోకి అడుగుపెడుతున్న అమ్మాయికి లైంగిక విజ్ఞానం గురించి మెల్లిమెల్లిగా చెప్పాలి. శరీరంలో జరిగే జీవక్రియలతోపాటు ఎదుర్కొవాల్సి న సవాళ్లనూ అనుభవాలతో కలిపి వివరించగలిగితే చాలు. నిర్భయంగా ముందుకు అడుగేస్తారు. ❑

# 'గణనాయక మా పూజలందుకో'



**'వక్రతుండ మహాకాయా కోటిసూర్య సమప్రభా. నిర్విఘ్నం కురమే దేవా.. సర్వ కార్యేషు సర్వదా..' అన్న శ్లోకంలో లాగా కోటి సూర్యులతో సమానమైన వినాయకుడు విఘ్నాలను తొలగిస్తూ సర్వదా శుభములను కలుగజేసే గణనాధుని పండుగంటే ప్రతి భారతీయుని గృహం మామిడి తోరణాలతో గడపలకి పసుపు, బొట్టుతో, వాకిళ్ల రంగురంగుల రంగవల్లులతో దగదగా మెరిసిపోతుంటాయి. అందునా వినాయక చవితి పండుగ అంటే ప్రతి ఇంట సందడే సందడి.**

ఈ పండుగని పిల్లలు, పెద్దలు అందరూ కూడా ఎంతో ఆనందోత్సాహాలతో కోలాహలంగా జరుపుకుంటారు. అలాగే ఊరు వాడ రోడ్లన్ని వినాయకుడికి గొడుగు, పందిళ్ళతో కలకలాడుతూ ఓ పెళ్లి వాతావరణాన్ని తలపింపజేస్తాయి. పురవీధుల్లో భక్తులంతా భారీ నుంచి అతి భారీ విగ్రహాలతో వినాయకుడిని అంగరంగ వైభవంగా ఆలంకారం చేసే పూజలకు సిద్ధం చేస్తారు. ఇక ఇళ్లల్లో అయితే పిల్లలు, పెద్దలు కొత్త అల్లుళ్లతో సందడే సందడి.

ఈ వినాయక చవితి పండుగ ప్రతి సంవత్సరం భద్రపద మాసంలో శుక్లపక్షంలో చవితి రోజున వస్తుంది. పార్వతీపరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజు ఈ రోజు. ఇలా మొదలై నవరాత్రులుగా కొనసాగుతూ చతుర్థినాడు ముగుస్తుంది. భారతీయ సంప్రదాయంలో వినాయకుడు సకల దేవతలకు అధిపతి. అన్ని కార్యక్రమాలకు అన్ని పూజలకు ముందుగా పూజలు అందుకునే దైవం వినాయకుడే. ఇంకా చదువులకు, జ్ఞానానికి, విజయానికి అన్నింట అండగా నిలబడేది గణేశుడే. హిందూమతంలో మొదటి మంత్రమైన 'ఓంకార' స్వరూపమే వినాయకుడు అంటారు. అందుకే వినాయకుని స్వరూపం కూడా ఓంకారంలా ఉంటుంది. వినాయకుడు కొలువై ఉన్నచోట సకల కార్యములు సిద్ధిస్తాయి. జ్ఞానము, బుద్ధి వికసిస్తుంది.

అందువల్లనే మనం ఏ పూజ చేసినా మొట్టమొదట వినాయకుని పూజతోనే మొదలుపెడతాము. అంటే ప్రధమంగా గణనాథుడు భక్తుల పూజలు అందుకుంటాడు.

మనుషులకే కాదు దేవతలకి, దేవుళ్లకి కూడా కష్టాలు, బాధలు ఉంటాయి. ఒకసారి పరమశివుడు కైలాసాన్ని వదిలివెళ్లవలసి వచ్చింది. అటువంటి సమయంలో తనకు ఏదైనా ఆపద వస్తే తనికి అండగా రక్షణగా ఎవరైనా ఉండాలి అనుకుంది పార్వతీదేవి. అతను ఎంతో తెలివైనవాడుగా, శక్తివంతమైన వాడుగా ఉండి తనకి రక్షణ కల్పించాలి అని అమె అనుకుంది. ఒకరోజు పార్వతీదేవి స్నానానికి వెళుతూ పసుపు ముద్దతో, గంధంతో ఒక బాలుడి బొమ్మను తయారు చేసి ప్రాణం పోసింది. అతనికి గణపతి అని పేరు పెట్టింది. గణపతిని తనకు రక్షకుడిగా ఏర్పాటు చేసుకొని ఎవరిని లోపలికి పంపవద్దని ఆదేశించింది. గణపతి రక్షణగా ఉన్న మందిరంలోకి ఎవరు ప్రవేశించలేకపోయారు. పార్వతిదేవి స్నానానికి వెళ్ళగానే పరమశివుడు కైలాసం నుంచి వచ్చి తన గణాలతో వెళ్లడానికి ప్రయత్నించినప్పుడు గణపతి వారందరిని అడ్డుకొని లోపలికి వెళ్లకుండా వారించాడు. శివుని గణాలన్నీ గణపతి బలం ముందు ఓడిపోయాయి. పరమశివుడు మాత్రం ၊తాను పార్వతి దేవి భర్తని లోనికి వెళతానని' చెప్పినా కూడా గణపతి అడ్డుకోవడంతో పరమశివునికి కోపం వచ్చింది. ఇహ శివుడు కోపంతో గణపతిని అక్కడ నుంచి తొలగించాలని గణాలను ఆదేశించాడు. కాని గణాలు పోరాటం చేయలేక పారిపోయాయి. ఇహ ఏమి చేయలేక శివుడు తానే నేరుగా రంగంలోకి దూకి గణపతి తలను ఖండించాడు. అప్పుడే అక్కడికీ వచ్చిన పార్వతీదేవి గణపతి తల తెగిపడి ఉండటానికి చూసి దిగ్భ్రాంతి చెందింది. గణపతిని తానే స్వయంగా సృష్టించి ప్రాణప్రతిష్ట చేసానని లోనికి ఎవరిని పంపవద్దని ఆదేశించాని అందువల్ల తన ధర్మాన్ని తాను నిర్వర్తించాడని పరమశివునికి వివరించింది. గణేషుడు చేష్టలకి ముందు కోపగించుకున్నా ఆ తర్వాత శాంతించిన శివుడు గణనాథునికి తిరిగి ప్రాణం పోయాలనుకున్నాడు. దానికి పరిష్కార మార్గం సృష్టికర్తబ్రహ్మని అడగగా అందుకు బ్రహ్మ ఉత్తరం వైపు తలపెట్టి పడుకొని ఉన్న జీవి యొక్క తలను తీసుకొచ్చి గణపతికి అతికించమని సలహా ఇచ్చాడు. అప్పుడు శివుని గణాలు ఉత్తరం వైపు తలపెట్టుకొని పడుకొని ఉన్న జీవి గురించి అంతటా వెతక సాగారు. ఇలా వెతకగా వారికి ఉత్తరం వైపు తలపెట్టిపడుకొని ఉన్న ఏనుగు ఒకటి కనిపించింది. వారు దానిని పట్టి తీసుకొచ్చి శివునికి ఇచ్చారు. పరమశివుడు ఆ తలను బాలునికి పెట్టి పునర్జన్మని ఇచ్చాడు. ఈ విధంగాగణపతికి గజ ముఖం సంప్రాప్తించింది. ఆ దంపతులు ఈ బాలుడిని కుమారునిగా స్వీకరించారు. అతనికి ఎలుకని వాహనంగా ఇచ్చారు. వినాయకుడు, విఘ్నేశ్వరుడు, గణేశుడు గణాధిపతి, గణనాథుడు ఇలా ఎన్నో పేర్లతో గణపతి మహారాజ్‌ని ఆరాధిస్తారు భక్తులు. ఆ తర్వాత ఆది దంపతులకు కుమారస్వామి పుట్టాడు. ఇతని వాహనం నెమలి. ఒకరోజు మునులు దేవతలు శివుని వద్దకు వెళ్లి మేమంతా ఏ పని చేసినా విఘ్నాలు రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుణ్ణి కనికరించమని కోరారు. ఆ పదవికి కుమారస్వామి, విఘ్నేశ్వరుడు ఇద్దరూ పోటీపడ్డారు. ఈ సమస్యని పరిష్కరించడానికి శివుడు ఇలా చెప్పాడు. మీలో ఎవరైతే ముల్లోకాల్లోని అన్ని పుణ్యానదులు స్నానమాచరించి ముందుగా వస్తారో వాళ్లని గణాధిపతిగా నియమిస్తానని చెప్తాడు శివుడు. దానికి అంగీకరించిన కుమారస్వామి తన వాహనమైన నెమలిపై ఎక్కి భూప్రదక్షిణకు బయలుదేరాడు. విఘ్నేశ్వరుడు మాత్రం ఒకింత బాధపడుతూ తండ్రి శివునితో ఇలా అంటాడు. 'నాయనా నా బలాబలాలు తెలిసి కూడా ఇంత క్లిష్టమైన షరతు విధించడం న్యాయమైనా, నేను మీ పాద సేవకుణ్ణి. నా మీద కాస్త దయ ఉంచి తరుణోపాయం చెప్పండి అని వేడుకుంటాడు. అందుకు శివుడు కుమారుని మీద దయాతో నారాయణ మంత్రం జపించమని చెప్తాడు. ఈ మంత్రం ఒకసారి జపిస్తే మూల్లోకల్లో పుణ్య నదుల్లో స్నానం చేసిన ఫలితం దక్కుతుంది అని చెప్తాడు. తరుణోపాయం చెప్పింది తండ్రి కాబట్టి ధైర్యం కూడగట్టుకుని ఆ మంత్రం భక్తిశ్రద్ధలతో జపిస్తూ విశ్వానికీ అధిపతులైన తల్లిదండ్రులకు ప్రదక్షిణం చేసి కైలాసంలోనే ఉంటాడు. ముల్లోకాలు చుట్టి రావడానికి వెళ్ళిన కుమారస్వామి మూడు కోట్ల నదుల్లో ఏ నదికి వెళ్లినా గజాననుడు ఆ నదుల్లో స్నానమాచరించి తనకి ఎదురు వస్తున్నట్లుగా కనిపించేవాడు. అన్ని నదులు తిరిగి కైలాసానికి వచ్చే సరికి అన్నయ్య గణేషుడు అక్కడ ఎంటాడె, గణేషుడు తల్లిదండ్రుల చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేయడం వల్ల కుమార స్వామి కన్నా గణేషుడే ముందు వచ్చినట్లయింది. అప్పుడు శివుడు సంతోషించి గణేశుని సర్వగణాలకు అధిపతిని చేస్తాడు. ఆ విధంగా భాద్రపద చవితి రోజున గజాననుడు విఘ్నేశ్వరుడైనాడు. ఈ రోజు భక్తులందరూ అనేక రకాలైన పిండివంటలు పెడతారు. విఘ్నేశ్వరుడు తిన్నంత తిని తన ఎలుక వాహనానికి కొంచెం పెట్టే మిగిలినవి ఇంటికి తీసుకెవెళతాడు. భుక్తాయాసంతో కైలాసం చేరుకొని తల్లిదండ్రులకు నమస్కారం చేయబోతే శరీరం సహకరించలేదు. శివుని తలపైనే ఉన్న చంద్రుడు గణేశుడి అవస్థలను చూసి పకపక నవ్వాడు. చంద్రుని చూపుకి వినాయకుని పొట్ట పగిలి కుడుములు దొర్లుకుంటూ బయటకు వచ్చేశాయి. ఇందుకు పార్వతీదేవి బాధపడుతూ కుడుములు దొర్లుకుంట బయటకు వచ్చేశాయి. ఇందుకు పార్వతిదేవి బాధపడూ ఈ రోజు నిన్ను చూపిన వాళ్ళు నీలాపనిందలకు గురవుతారని శపించింది చంద్రుణ్ణి. ఈ శాపాన్ని ఉపసంహరించుకోమని బ్రహ్మ చెపుతాడు. ఏ రోజున వినాయకుని చూసి చంద్రుడు నవ్వాడో ఆరోజు చంద్రున్ని చూడరాదని శాప విమోచనం కలగజేసింది. ఒకవేళ చూస్తే నీలాపనిందలకు గురికావాల్సి వస్తుందని చెప్పింది. ఇలా గురైన వాళ్లలో శ్రీకృష్ణుడు కూడా ఉన్నాడు. అనుకున్నట్లుగానే కృష్ణుడి పైన నింద పడుతుంది. అప్పుడు శ్రీకృష్ణుడు ఇలా చెప్తాడు. ఎవరైతే వినాయక చవితి రోజున భక్తితో పూజలు చేసి గణేషుని ఆశీర్వచనాలు అందుకుంటారో వారికి చంద్రుడిని చూసిన ఏమీ అవదంటాడు. అందుకే వినాయక చవితి రోజు ఉదయాన్నే లేచి తలస్నానంచేసి ఇంటిని శోభాయమానంగా అలంకరించి మామిడి తోరణాలు కడతారు. పీటకు పసుపు రాసి కుంకుమతో బోట్లు పెట్టి వినాయకుని పెడతారు. దానిపై వెదురు పుల్లతో ఏర్పాటు చేసిన పాలవెల్లిని కడతారు. పాలవెల్లికి రకరకాల పూలు, పళ్ళు, పత్రాలని అమరుస్తారు. పూజలకు 21 రకాల పత్రిని సిద్ధం చేస్తారు. అవి మాచిపత్రి, ఆకుడాకు, మారేడు, రెండు గరికలు, ఉమ్మెత ఆకు, రేగు ఆకు ఉత్తరేణి, తులసి, మామిడాకు, గన్నేరు విష్ణుకాంతపు ఆకు, దానిమ్మ, దేవదారు, మరువం, వావిలాకు, జాజిపువ్వుఆకు, ఏనుగు చెవి ఆకారం ఆకు, జమ్మిరావి, మద్ది జిల్లేడు ఆకులు.. ఇలా 21 పత్రాలతో పూజ చేస్తారు వీటన్నింటిలో ఆయుర్వేద వైద్య విధానంలో మంచి ఔషధ గుణాలు ఉన్నాయి. అలాగే పిండి వంటలైన కుడుములు, టెంకాయ, పాలు, తేనె, అరటి పళ్ళ, ఉండ్రాళ్ళు, పానకం, వడపప్పు నివేదన సమర్పిస్తారు. పిల్లలు వాళ్ళు చదువుకునే పుస్తకాలు వినాయకుడు  ముందు పెట్టి తమకు బాగా చదువు రావాలని ప్రార్థిస్తారు. ఈ రోజు ఉదయం, సాయంత్రం కూడా పూజ చేస్తారు. వినాయకుని జన్మవృతాంతానికి సంబంధించిన కథ చెప్పుకొని భక్తులు అక్షింతలు తలపై వేసుకుంటారు. ఇలా మూడు రోజులు కానీ తొమ్మిదిరోజులు కానీ పూజలు చేసి తర్వాత  జై బోలో! గణేష్ మహరాజ్‌కి అంటూ పత్రిని నదుల్లోకానీ చెరువుల్లోకానీ నిమర్జనం చేస్తారు. అలాగే పురవీధుల్లో కూడా వినాయక పందిళ్ళలో ఘనంగా వినాయకుడు పపూజలు అందుకుంటాడు. అందరూ కూడా నీలాపనిందలు పాలు కాకుండా భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజిస్తారని ఆశిస్తూ.. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు.



**- పింగళి భాగ్యలక్ష్మి**

# నిమిషంలో మండపం అలంకరణ !





చిన్నా, పెద్దా మెచ్చే వినాయకచవితి పండగలో గణేశుడి ఆసనం..అలంకరణది ప్రత్యేక స్థానం. ఇతరుల కంటే వైవిధ్యంగా మండపాన్ని తీర్చిదిద్దడానికి పోటీలు పడుతుంటారు. అయితే ఈసారి మీకంత శ్రమ అక్కర్లేకుండా రెడీమేడ్‌గా దొరుకుతున్నాయివి. కోరుకున్నట్లు కస్టమైజ్డ్ చేసే ఈ డెకార్ స్టాండులనీ, అలంకరుణ సామగ్రిని అందిస్తున్నారు వెండార్లు. వీటితో క్షణాల్లో విఘ్నేశ్వరుడి కోసం వేదికను తీర్చిదిద్దొచ్చు. అంతేకాదు, తర్వాత వాటిని జాగ్రత్తగా విడదీసి, మడతబెట్టి భద్రపరుచుకుని తర్వాత వాడుకోవచ్చు. వాటినోసారి మీరూ చూసేయండి.













# తేనెతో జుట్టు ఒత్తుగా..

**తేనె వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయన్న విషయం తెలిసిందే. ఆరోగ్యానికే కాదు. సౌందర్య పరిరక్షణలోనూ తేనె ఎంతగానో ఉపయోగపడుతుంది. మరి అదెలాగో తెలుసుకోఆలనుకుంటున్నారా?**

- కాలిక గాయాల పైన తేనెను పూయడం వల్ల మచ్చలు పడవు
- మొటిమల మీద తేనెను రాయడం వల్ల అవి త్వరగా తగ్గుతాయి.
- తేనె రాయడం వల్ల మొటిమల మచ్చలు చర్మపు రంగులో కలిసిపోతాయి.

తేనె పూయడం వల్ల పెదాలు పొడిబార కుండా ఉంటాయి.



- తేనె చర్మకాంతిని పెంచడమే కాకుండా చర్మంలో తేమ ఉండేలా చేసి మృదువుగా మారుస్తుంది. అంటే చక్కటి యాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుందన్నమాట.
- మోచేతులు,  మోకాళ్ల దగ్గర చర్మం నల్లగా మారిందా? తేనెను పూయడం వల్ల ఈ నలుపు తగ్గి మృదువుగా మారుతుంది.
- . పరగడుపున తేనె, నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల త్వరగా సన్నబడే అవకాశాలు ఎక్కువ.
- రోజూ తేనెను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరిగి చర్మం కాంతులీనుతుంది.

**ఇవి కూడా..**

- తేనె జుట్టుకు సహజ కండిషనర్‌గా ఉపయోగపడుతుంది.
- తేనె, ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించి అరగంట తర్వాత తల స్నానం చేయడం వల్ల జుట్టు పట్టులా మెరుస్తుంది. తలస్నానం చేసేముందు తేనె, పాలు కలిపి తలకు పట్టిస్తే జుట్టు, ఒత్తుగా, ఆరోగ్యంగా తయారవుతుంది.
- . టీ, కాఫీ, జ్యూస్, స్వీట్స్, సలాడ్స్‌లో చక్కెరకు బదులుగా తేనెను వాడొచ్చు. దీనివల్ల త్వరగా సన్నబడే అవకాశా లుంటాయి.

❑

# చర్మానికి సరిపడేలా..

జిడ్డు చర్మానికి సున్నిపిండి వాడితే చర్మం బాగుంటుంది చర్మానికి సరిపడేలా ఈ పిండి ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం. ముల్తానీ మట్టి - కప్పు, బార్లీ పొడి- కప్పు, పెసర పిండి - కప్పు, ఎండబెట్టిన గులాబీ రేకులు - కప్పు, శనగపప్పు-కప్పు, పసుపు - 3 టేబుల్ స్పూన్లు, పైన చెప్పినవాటన్నింటినీ మిక్సీలో వేసి మిశ్రమంగా చేసుకుంటే మీ చర్మానికి నప్పే నలుగుపిండి తయార వుతుంది. దీన్ని రోజూ ఉపయోగిం చడం వల్ల చర్మ కాంతి వంతంగా తయార వుతుంది. జిడ్డు చర్మానికి సున్ని పిండి ..

జిడ్డు చర్మానికి సున్నిపిండి వాడితే చర్మం బాగుంటుంది ఎ చర్మానికి సరిపడేలా ఈ పిండి ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం. ముల్తానీ మట్టి - కప్పు, బార్లీ పొడి- కప్పు, పెసర పిండి - కప్పు, ఎండబెట్టిన గులాబీ రేకులు - కప్పు, శనగపప్పు-కప్పు, పసుపు - 3 టేబుల్ స్పూన్లు, పైన చెప్పినవాటన్నింటినీ మిక్సీలో వేసి మిశ్రమంగా చేసుకుంటే మీ చర్మానికి నప్పే నలుగుపిండి తయారవుతుంది. దీన్ని రోజూ ఉపయోగించడం వల్ల చర్మ కాంతివంతంగా తయారవుతుంది. ❑



## తీపి ఉండ్రాళ్లు

**కావలసిన పదార్థాలు**

బియ్యప్పిండి : 1 కప్పు నెయ్యి: కొద్దిగా
ఉప్పు: చిటికెడునీళ్లు : 1 కప్పు

**ఉండ్రాళ్లలో నింపడానికి..**

పచ్చికొబ్బరి కోరు: 1 కప్పుకొబ్బరి పొడి: 1/2 కప్పు
వేయించిన గసాలు: 1 కొద్దిగాయాలకుడి పొడి : 1/2 స్పూను



**తయారు చేసే విధానం:** కొబ్బరి, బెల్లం, యాలకుల పొడి, గసాలు కలిపి ఒక పాన్‌లో వేడి చెయ్యాలి. ఈ మిశ్రమం కాస్త ఉండకట్టే మాదిరి అయ్యేవరకు ఉంచి దించాలి.

ఒక గిన్నెల్లో నీళ్ల తీసుకుని వేడి చెయ్యాలి. ఉప్పు, నెయ్యి వేసి మరిగిన తరువాత బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. తక్కువ మంట పైన పిండిని ఉడికించి గట్టిపడిన తరువాత దీన్ని ఒక వెడల్పాటి పళ్లెంలోకి తీసుకుని చల్లార్చాలి. పిండిని నెయ్యి రాసుకున్న చేత్తో కలిపి చిన్న ఉండను తీసుకుని బౌల్‌లాగా తయారు చేసి అందులో కొబ్బరి పాకాన్ని కొద్దిగా ఉంచి మూసి వేసి గుండ్రంగా ఉండ్రాళ్లలా చుట్టాలి.

వీటిని వేడిగా/చల్లారాక నేతితో కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

## కుడుములు

**కావలసిన పదార్థాలు:** నానబెట్టిన మినప్పప్పు : 1 కప్పుఇడ్లీరవ్వ: 2 కప్పులుఉప్పు: తగినంతపనస ఆకులు : కొన్ని

**తయారు చేసే విధానం :** మినప్పప్పును ఇడ్లీ పిండిలా తయారు చేసుకోవాలి. పనస ఆకులను చీపురు పుల్లలతో దొన్నెల్లా చేసి, వీటిలో ఇడ్లీ పిండిని కొద్ది వేసి దొన్నెలతో సహా ఆవిరి మీద ఉడికించాలి. ఈ కుడుములను కొబ్బరిచట్నీ లేదా నువ్వుల చట్నీతో తినవచ్చు. పనస దొన్నెలతో ఉడికించిన ఈ కుడుములు ఆరోగ్యానికి చాలా మంచిది.



# శ్రీలంకపై భారత్ ఘన విజయం

**ఆసియాకప్ విజేతగా టీమిండియా**

**ఆరువికెట్లు తీసి మహ్మద్ సిరాజ్ దూకుడు**



**కొలంబో:** ఆసియాకప్ ట్రోఫీని భారత్ అత్యంత సులువుగాచేజిక్కించుకుంది. పది వికెట్ల తేడాతో 51 పరుగుల లక్ష్యాన్ని కేవలం 6.1 ఓవర్లలోనే ఛేదించి విజయం సొంతంచేసకుంది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఆనిర్ణయం ఎంత తప్పో మ్యాచ్‌ప్రారంభం అయిన కొద్దిసేపటికే టీమ్‌కనఉ అర్థం అయింది. భారత బౌలర్లను ఎదుర్కొనడంలో శ్రీలంక బ్యాటర్లు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. పరుగులుచేయడం సంగతి పక్కనపెడితే వికెట్లు కాపాడుకోడానికే తాపత్రయపడ్డారు. తొలి ఓవర్‌లో బుమ్రా, కుశాల్‌పెరీరాను పెవిలియన్‌చేర్చాడు. కుశాల్ పెరీరా, సదీరా సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ, దసున్‌శనక, పతిరన పరుగులేమీ లేకుండానే ఔట్ అయ్యారు. మిగిలిన వారిలో పాథుమ్ నిస్సంక రెండు, ధనంజయ డిసిల్వా నాలుగు, దునిత్ వెల్లలాగే ఎనిమిది పరుగులతో సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. చివరిలో దుషాన్ హేమంత 13 పరుగులుతో కొంత స్కోరును మెరుగు పరిచాడు. ఇక అప్పటినుంచి హైదరాబాద్‌ఎక్స్‌ప్రెస్ మహ్మద్ సిరాజహ మియా హవా ప్రారంభం అయింది. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో నాలుగు వికెట్లు తీసాడు. బంతి పడటమే ఆలశ్యం వికెట్ వస్తుందా అనేంతగా సిరాజ్ బౌలింగ్‌కొనసాగింది. దీనితో మియా బౌలింగ్‌కు శ్రీలంక బ్యాటర్లు వణికిపోయారు. 12 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయిన శ్రీలంక ఏమాత్రం కోలుకోలేకపోయింది. హార్ధిక్ పాండ్యా కూడా మూడు వికెట్లు తీయడంలో 15.2 ఓవర్లలోనే 50 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత ఓపెనర్లు శుభ్‌మన్‌గిల్ 19 బంతుల్లో ఆరుఫోర్లతో 26 పరుగులుచేస్తే ఇషాన్‌కిషన్ 18 బంతుల్లో మూడు ఫోర్లతో 18 పరుగులుచేసి వికెట్ కోల్పోకుండా భారత్‌కు విజయం తెచ్చారు. రోహిత్‌శర్మ కెప్టెన్సీలో భారత్‌కు రెండో టైటిల్. 2018 లోనూ హిట్‌మాన్ కెప్టెన్సీలో టీమిండియా బంగ్లాదేశ్‌పై ఆసియాకప్ సాధించింది. భారత్ నుంచి అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదుచేసిననాలుగో బౌలర్ సిరాజ్. ఆతడికంటే ముందు స్టువర్ట్‌బిన్నీ 6/4, అనిల్‌కుంబ్లే 6/12, బుమ్రా 6/19 ఉన్నారు. వన్డే ఫైనల్‌మ్యాచ్‌లో అత్యంత తక్కువస్కోరు నమోదుచేసిన జట్టుగా శ్రీలంక చెత్తరికార్డుసాధించింది. గతంలో షార్జావేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లోనే భారత్ 54 పరుగులకే ఆలౌఇట్‌కాగా ఇపుడా రికార్డును శ్రీలంక తన ఖాతాలో వేసుకుంది. వన్డేల్లో శ్రీలంకకు ఇది రెండో అత్యల్ప స్కోరు. ఇపుడు భారత్‌పై 59 పరుగులకు ఆలౌట్ అయిన లంక 2012లో దక్షిణాఫ్రికాపై 43 పరుగులకే కుప్పకూలింది. ఇక భారత్‌మీద త్రివేంద్రంలో జరిగిన మ్యాచ్‌లో 73 పరుగులేచేసింది. ఇక వన్డే కెరీర్‌లోనే మంచి రికార్డుసాధించిన సిరాజ్ ఆసియా కప్‌లో కూడా రెండో బెస్ట్‌ప్రదర్శన ఇచ్చాడు. శ్రీలంక మాజీ బౌలర్ అజంత మెండిస్ 13 పరుగులిచ్చి ఆరువికెట్లు తీస్తే తర్వాత సిరాజ్ 21 పరుగులిచ్చి ఆరువికెట్లు తీసి రెండోస్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం పది వికెట్లు భారత్ టీమ్ పేసర్లే కూలగొట్టడం విశేషం.




## శ్రీలంకపై చెలరేగిన హైదరాబాదీ పేసర్

### ఆరు వికెట్లు కూల్చి భారత్ విజయంలో కీలకం

**కొలంబో:** ఆసియాకప్ టోర్నీలో హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ పేసర్ మహ్మద్‌సిరాజ్ సంచలన రికార్డుసాధించాడు. క్రికెట్ లెజెండ్ రికార్డును సమంచేసాడు. ఆసియా భారత్ జట్లమధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో నాలుగు వికెట్లతో శ్రీలంక జట్టు పతనం శాసించాడు. ఆతర్వాత ఓవర్‌లో కూడా మరో రెండు వికెట్లుతీసినసిరాజ్ శ్రీలంక బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరిచేసాడు. ఒకవిధంగా చెప్పాలంటే శ్రీలంక బ్యాటర్లు సిరాజ్ ఫాస్ట్ బౌలింగ్‌కు వణికిపోయారనే చెప్పాలి. ఆ తర్వాత హార్ధిక్ పాండ్యా మూడు వికెట్లతెఓ చెలరేగాడు. బుమ్రాకు ఒక వికెట్ లభించింది. ఫలితంగా శ్రీలంక 15.2 ఓవర్లలోనే 50 పరుగులకు కుప్పకూలింది. ఈమ్యాచ్‌లో ఏడు ఓవర్లు వేసిన సిరాజ్ 21 పరుగులు ఇచ్చి ఆరువికెట్లు సాధించాడు. ఐదు వికెట్లను సాధించేందుకు కేవలం 16 బంతులు మాత్రమే అవసరం అయ్యాయి. ఈక్రమంలో శ్రీలంక లెజెండ్ చమిందా వాస్ రికార్డును సమంచేసాడు. చమింద వాస్ 2003లో కేవలం 16 బంతుల్లోనేఐదు వికెట్లను సాధించాడు. ఇప్పటివరకూ వన్డేల్లో అత్యంత వేగంగా ఐదు వికెట్లుతీసిన బౌలర్‌గా వాస్ నిలిచాడు. ఇపుడు ఆరికార్డును సిరాజ్‌సమంచేసాడు. తొలి ఓవర్‌లో వికెట్ తీయలేకపోయిన సిరాజ్ రెండో ఓవర్‌లో నాలుగు వికెట్లుతీసాడు. మూడో ఓవర్‌లో మరో వికెట్‌సాధించాడు. ఆ విధంగా పది బంతుల వ్యవధిలోనే ఐదు వికెట్లు సాధించి కొత్తరికార్డు సృష్టించాడు.






## వన్డే వరల్డ్‌కప్ ఫేవరేట్ టీమిండియానే!



**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌టోర్నీలో శ్రీలంకపై భారత్ అలవోకగా విజయం సాధించడంతో ఇపుడు వన్డే వరల్డ్‌కప్‌కు ఏకైక ఫేవరేట్ జట్టుగా భారత్ మారిపోయింది. ఫ్యాన్స్ అంచనాలు కూడా భారీగానే పెరిగిపోయాయి. బౌలింగ్, ఫీల్డింగ్, బ్యాటింగ్ ఇలా అన్ని విభాగాల్లోను సూపర్‌స్ట్రాంగ్‌గా మారిన భారత్ జట్టుపై క్రికెట్‌ఫ్యాన్స్‌తోపాటు బిసిసిఐ కూడా ఎంతో ధీమాతో ఉంది. అక్టోబరు ఐదునుంచి నవంబరు 19 వరకూ ప్రారంభం అయ్యే ఈ మెగా ఈవెంట్‌లో హేమా హామీలు బరిలో ఉన్నారు. అయితే ఈసారి ఫేవరేట్ మాత్రం టీమిండియాయయే అన్న ధీమా వచ్చేసింది. ఆసియాకప్ టోర్నీ విజయం తర్వాత టీమిండియా వన్డే వరల్డ్‌కప్‌లో ఓన్లీ ఫేవరేట్‌గా మారిపోయింది. ముందెన్నడూ లేనివిధంగా టీమిండియా బౌలింగ్‌లో అత్యంత శక్తివంతంగా కనిపిస్తోంది. బుమ్రా రాకపతో మన పేస్‌దళం బలంగా మారింది. సిరాజ్ బుమ్రాలు ప్రధాన పేసర్లుగా మారారు. హార్ధిక్ పాండ్య రూపంలో మరో పేసర్ జట్టుకు ఉండనే ఉన్నాడు. ఇక షమీ, శార్దూల్‌ఠాకూర్‌లు ఛాన్స్‌ఇస్తే చెలరేగిపోతారు. మొన్నటివరకూ పాకిస్థాన్, ఇందగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా బౌలింగ్ బలంగా ఉద్ధనుకుంటే ఆసియాకప్‌తో మన పేసర్లప్రదర్శనతో ఇపుడు వీరికి టీమిండియా గట్టిపోటీ ఇస్తుందనిపిస్తోంది. ఈజట్లకంటే మనటీమ్ మరింత ముందంజలో ఉన్నట్లు పేస్ దళం తీరు కనిపించింది. స్పిన్ పరంగాచూస్తే కుల్దీప్ యాదవ్, జడేజా, అక్షర్‌పటేల్‌లరూపంలో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. అయితే ఈవిభాగంలో బంగ్లాదేశ్, శ్రీలంక, ఆప్ఘనిస్తాన్‌నుంచి కూడా మంచి స్పిన్నర్లు ఉన్నారు. ఇక బ్యాటింగ్‌పరంగా టీమిండియాకు తిరుగులేదు. టాప్ మూడు అయిన రోహిత్, గిల్, కోహ్లీలు సూపర్‌ఫామ్‌లో ఉన్నారు. బలహీనం అనుకనఉన్న మిడిలార్డర్‌కూడా ఇపుడు బలంగా మారింది. కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్‌ల రాకతో మిడిలార్డర్ బలం అయింది. హార్ధిక్ పాండ్యా ఎలాగూ ఉన్నాడు. లోయర్ ఆర్డర్ ఇంకాస్త మెరుగ్గా ఆడాలి. జడేజా బ్యాట్‌తోకూడా ఫామ్‌లోకి వస్తే టీమిండియాకు తిరుగే ఉండదు. ప్రపంచకప్‌లో ఆడే జట్లపరంగాచూస్తే భారత్‌తోపాటు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికాలు సెమీస్‌రేసులో కనిపిస్తున్నాయి. అయితే ఆస్ట్రేలియాను గాయాల సమస్య వేధిస్తోంది. ఇంగ్లండ్ స్పిన్ ఎలా ఉంటుందన్నదానిపైనే ప్రపంచ కప్‌లో ఆజట్టు ఆశలుంటాయి. న్యూజిలాండ్‌ను కూడా తక్కువ అంచనావేయడానికి వీల్లేదు. ఐసిసిట్రోఫీల్లో సింహాల్లా చెలరేగిపోయారు. పాకిస్తాన్ ఫేవరేట్‌గా కనిపించినా ఆసియాకప్ తర్వాత సెమీస్ చేరే అవకాశం ఉందా అనిపిస్తుంది. దక్షిణాఫ్రికాపరంగాచూస్తే అంచనాలు పెద్దగా లేవు. ఇకశ్రీలంక, బంగ్లాదేశ్, ఆప్ఘనిస్తాన్, నెదర్లాండ్స్‌లు ఒకటో రెండో సంచలనాలుచేసేలా ఉన్నా సెమీస్ ఛాన్స్ తక్కువే.

## ఎల్ఐసి నుంచి 'న్యూ జీవన్ శాంతి'



**ముంబై, సెప్టెంబరు 17:** దేశీయ దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త కొత్త పాలసీలను తీసుకొస్తూ ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది. పదవీ విరమణ తర్వాత కూడా ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండడానికి ఈ మధ్య కొత్తగా 'ఎల్ఐసి న్యూ జీవన్ శాంతి' అనే పాలసీని తీసుకొచ్చింది. ఇది పెన్షన్ అందించే స్కీమ్. దీనిలో చేరిన వారు ప్రతి నెలా పెన్షన్ పొందవచ్చు. ఒక్కసారి పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టి పెన్షన్ రూపంలో తిరిగి ఆ డబ్బులు తీసు కోవచ్చు. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేయిడ్ ప్లాన్. పాలసీ కొనుగోలు చేసే సమయంలోనే మీకు ఎంత పెన్షన్ లభిస్తుందో తెలిసిపోతుంది. పాలసీ తీసుకునే అమౌంట్‌ను బట్టి పెన్షన్ డిసైడ్ అవుతుంది. ఈపాలసీలో రెండు యాన్యుటీ ఆప్షన్లు ఉంటాయి. అవి డిఫర్డ్ యాన్యుటీ ఫర్ సింగ్ లైఫ్, డిఫర్డ్ యాన్యుటీ ఫర్ జాయింట్ లైఫ్. వీటిలో ఏదో ఒకదాన్ని సెలెక్ట్ చేసుకోవాలి. ఒక్క సారి ఆప్షన్ ఎంచు కుంటే తర్వాత దీన్ని మార్చుకోవ డం కుదరదు. పాలసీ కొనుగోలు చేసిన వెంటనే పెన్షన్ రావాలనుకుంటే ఇమ్మీడియేట్ యాన్యుటీ ప్లాన్ తీసుకోవాలి. ఒకవేళ కొంతకాలం తర్వాత పెన్షన్ రావాల నుకుంటే డిలేయిడ్ యాన్యుటీ ప్లాన్ ఎంచుకోవ చ్చు. 30యేళ్లకు పైన వయసు కలిగిన వారు ఈ ప్లాన్ కొను గోలు చేయవచ్చు. గరి ష్టంగా 79యేళ్ల వయసు కలిగిన వారు కూడా చేర వచ్చు. పాలసీ కనీస కొనుగోలు ధర రూ.1.5లక్షలు. గరిష్ట పరిమితిలేదు. పెన్షన్ చెల్లింపును 12యేళ్ల వయసు వాయిదా వేసుకోవచ్చు. ఆ తర్వాత పెన్షన్ చెల్లిస్తారు. ఉదాహరణకు మీ వయసు 30 యేళ్లు అను కుంటే రూ.10 లక్షల మొత్తానికి జీవన్ శాంతి పాలపసీ కొనుగోలు చేస్తే 5 సంవత్సరాల తర్వా త పెన్షన్ రావాలనుకుంటే మీకు 35యేళ్లు వచ్చి న తర్వాత ప్రతి యేడాది రూ.86 వేలకుపైగా పెన్షన్ పొందవచ్చు. అదే 12యేళ్ల తర్వాత పెన్షన్ కావాలనుకుంటే మీకు 42యేళ్లు వచ్చాక ప్రతి యేటా రూ.1.32 లక్షలకుపైగా పెన్షన్ లభిస్తుంది. అదే 45యేళ్లు ఉన్నప్పుడు 10లక్షల రూపాయలతో ప్లాన్ కొనుగోలు చేసిన 12 యేళ్ల తర్వాత పెన్షన్ రావాలనుకుంటే అప్పు డు మీకు 1.42 లక్షల రూపాయలకు పైగా వస్తాయి.

## టెస్లాకు భారత్ ఆటో స్పేర్స్

**వాషింగ్టన్, సెప్టెంబరు 17:** చాలా కాలంగా అమెరికా ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజ తయారీదారు ఇండియా లోకి అడుగు పెట్టాలని చూస్తోం ది. అయితే 100 శాతం దిగుమతి సుంకం పెద్ద అవరోధంగా ఉందని మస్క్ వెల్లడించారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ ఎలక్ట్రిక్ వెహికల్ కంపెనీ టెస్లా ఈ యేడాది భారతీయ ఆటో విడిభాగాల తయారీ కంపెనీల నుంచి 1.7-1.9 బిలియన్ డాలర్ల విలువైన భాగాలను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతోం దని వాణిజ్య, ఆహార సరఫరా శాఖ మంత్రి పీయూష్‌గోయల్ తెలిపారు. గత యేడాది టెస్లా ఇండియా నుం చి సుమారు ఒక బిలియన్ డాలర్ల విలువైన ఆటో విడిభాగాలను దిగు మతి చేసుకుంది. ఆటోమోటివ్ కాంపోనెంట్



మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఎసిఎంఎ) వార్షిక సమావేశంలో పీయూష్ గోయల్ ప్రసంగిస్తూ టెస్లా దిగుమతులు గతయేడాది తో పోలిస్తే రెట్టింపు కానున్నాయని వెల్లడిం చారు. ఎలక్ట్రిక్ వాహనాలే భవిష్యత్తు అని నమ్ముతున్నానని పీయూష్ గోయల్ అన్నా రు. దేశ జిడిపిలో స్థానిక ఆటో విడిభాగాల పరిశ్రమ 2.3శాతం వాటాను కలిగి ఉందని వెల్లడించారు. 2025 నాటికి ఆటో కాంపో నెంట్స్‌లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. టెస్లా దేశంలో పెట్టుబడులు పెట్టాలనుకుం టోంది. కానీ ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహ నాల దిగుమతులపై 100శాతం పన్నును భార త ప్రభుత్వంవిధిస్తోంది. టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టే ముందు దీనిని తగ్గించాలని డిమాం డ్ చేస్తోంది. అయితే ఎలక్ట్రిక్ వాహనా లపై దిగు మతి సుంకాన్ని తగ్గించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అయితే ఇటీవల జూన్‌లో ప్రధాని మోడీ అమెరికా పర్య టన సందర్భంగా టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ కలిశారు. టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారని సమావేశం అనంతరం ఎలాన్ మస్క్ ఇచ్చిన ప్రకటనలో తెలిపారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.